ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 13.05.2025 | సంపుటి : 11 | సంచిక : 294 | పేజీలు : 12 | వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## కలలో కూడా ఊహించని
# దెబ్బతీశాం
## వాళ్లే దిగివచ్చారు



### సైన్యం సాహసం, పరాక్రమానికి సెల్యూట్

- పాక్ రక్షణ వ్యవస్థలన్నీ ఛిన్నాభిన్నం చేశాం
- బెంబేలెత్తిన దాయాది చర్చల కోసం దిగొచ్చింది
- పాక్ బతకాలంటే ఉగ్రవాద శిబిరాలను తనంతట తానుగా తుడిచిపెట్టాలి
- టెర్రరిజం, చర్చలు రెండూ ఏకాకలంలో ఉండవు
- 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో జాతినుద్దేశించి ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ
- శత్రుదేశం 'న్యూక్లియర్ బ్లాక్‌మెయిలింగ్'కు పాల్పడితే సహించేది లేదు
- భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలుంటాయిన స్పష్టం చేసిన ప్రధాని

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చె ప్పారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఆయన తొలిసారి జాతి నుద్దేశించి ప్రసంగించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుద ముట్టిస్తామని స్పష్టం చేశారు. 'న్యూక్లియర్ బ్లాక్‌మెయిలింగ్'కు పాల్పడితే సహించేది లేదని పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు. "గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థ్యం,

మిగతా 2లో..

"రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచి పెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేత నావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను మన క్షిపణి రక్షణ వ్యవస్థ కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ వైమానిక స్థావరా లు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళ్లు విధ్వంసం సృష్టిం చాయి. భారత్ చర్యలకు బెంబేలేత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణ కోసం ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుం టూ వచ్చారు ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా మన దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి" - మోదీ

## ఏడాదిన్నరలో తెలంగాణలో పెట్టుబడులు..
# రూ.3లక్షల కోట్లు

- సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో జీసీసీ హబ్‌గా హైదరాబాద్
- లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన
- 'సొనాటా'ఐటి కంపెనీ ప్రారంభోత్సవంతో సీఎం రేవంత్



హైరాబాద్(జనంసాక్షి): తాము అధికారం చేపట్టిన తరవాత తెలంగాణకు 3లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఐటి తదితరరంగాల్లో లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశాలు కల్పించామన్నారు. సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్ గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముఖ్యమంత్రి రేవంత్ ప్రారంభించి మాట్లాడారు. ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు

మిగతా 2లో..

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సిఎం రేవంత్ భేటీ

ఆర్టీ కమిషన్ల నియామకం.. అందాల పోటీలపై వివరణ

హైదరాబాద్(జనంసాక్షి):గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సోమవారం రాజ్ భవన్‌లో గవర్నర్ ను కలిసిన ఆయన రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల


మిగతా 2లో..

# ఆపరేషన్ సిందూర్ విజయవంతం

- పాక్ నష్టానికి బాధ్యత వారిదే: రక్షణశాఖ
- అణుస్థావరంపై దాడి మా లక్ష్యంలో లేదు
- ఎయిర్ మార్షల్ ఏకే భారతి ప్రకటన
- పటిష్ఠ నిఘాతో దాడులను తిప్పికొట్టాం..
- వైస్ అడ్మిరల్ ప్రమోద్ వెల్లడి
- ఆధునిక వ్యవస్థతో పాక్‌ను నిర్వీర్యం చేశాం
- ముగిసిన భారత్- పాకిస్థాన్ డీజీఎంవోల చర్చలు

న్యూఢిల్లీ(జనంసాక్షి): పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైందని ఎయిర్ మార్షల్ ఎ.కె. భార్తీ వెల్లడించారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరులకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి దాడులను

మిగతా 2లో..





చర్చల అనంతరం సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న త్రివిధ దళాల ఉన్నతాధికారులు

# అంతా ప్రశాంతం

కాల్పుల విరమణతో జమ్మూకశ్మీర్‌లో నిశ్శబ్దం

వెనక్కి తగ్గిన పాక్..

సరిహద్దుల్లో ఆగిన కాల్పుల మోత



2లో

## మా ఫైటర్ జెట్ స్వల్పంగా దెబ్బతింది

భారత్ తమ యుద్ధవిమానాన్ని కూల్చివేసిన ఘటనపై పాక్ స్పందన

గగనతలంలో శత్రువును భారీ దెబ్బకొట్టాం

వీడియో షేర్ చేసిన ఆర్మీ

వార్త 9లో

# మిగులు విద్యుత్ రాష్ట్రంగా తెలంగాణను అభివృద్ధి చేస్తాం

- అందుకోసం ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తున్నాం
- సమైక్య కృషి వల్లే నిరంతరంగా విద్యుత్ సరఫరా
- విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి



హైదరాబాద్(జనంసాక్షి):విద్యుత్తు డిమాండ్ ఎంత పెరిగినప్పటికీ క్షణం కూడా అంతరాయం లేకుండా నిరంతరంగా విద్యుత్తును సరఫరా చేసే స్థాయికి ఈ రాష్ట్రం ఎదగడానికి అకుంఠిత దీక్ష, నిబద్ధతతో సిబ్బంది కుటుంబం వలె పనిచేయడం వల్లనే సాధ్యమైందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాత్రి హైదరాబాద్ ప్రజాభవన్ లో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ మెయింటెనెన్స్ సిబ్బందితో గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఇంట్రాక్షన్ అయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ,చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ భాస్కర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కరెంటు ఉండదని దుష్ప్రచారం చేసిన వారికి చెంపపెట్టు లాగా ఈ ఏడాది మార్చి లో 17,162 మెగావాట్లకు పైగా పిక్ డిమాండ్ వచ్చినప్పటికీ ఒక్క నిమిషం కూడా కరెంటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసి వారి విమర్శలను తిప్పి కొట్టిన విద్యుత్తు సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఉన్నత స్థాయిలో నేను, యజమాన్యాలు తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో అమలు చేస్తున్న మీ సేవలను గుర్తించి అభినందించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాష్ట్రంలో ఉన్న విద్యుత్తు సంస్థలను బలోపేతం చేసుకుని క్షణం కూడా అంతరాయం లేకుండా నిరంతరంగా విద్యుత్తు ను సరఫరా చేసే స్థాయికి ఎదగడానికి అధికారులతో సహా క్షేత్రస్థాయి

మిగతా 2లో..



## భారీగా దిగొచ్చిన పసిడి ధర

న్యూఢిల్లీ(జనంసాక్షి): భౌగోళిక ఉద్రిక్తలతో ఆకాశమే హద్దుగా దూసుకెళ్లిన బంగారం ధరకు కళ్లెం పడింది. అమెరికా- చైనా మధ్య టారిఫ్‌లకు 90 రోజుల పాటు బ్రేక్ పడిన నేపథ్యంలో పసిడి ధర భారీగా తగ్గింది.మొన్నటి వరకు అంతర్జాతీయ మార్కెట్‌లో 3400 డాలర్ల ఎగువన ట్రేడయిన ఔన్సు బంగారం ధర.. 3218 డాలర్లకు దిగొచ్చింది. అంతర్జాతీయ ధరకు అనుగుణంగా దేశ రాజధాని దిల్లీలోనూ 10 గ్రాముల పసిడి ధర రూ.96,550కు చేరింది. సాయంత్రం ఆరు గంటల సమయంలో హైదరాబాద్‌లో బులియన్ మార్కెట్లో 10 గ్రాముల పసిడి ధర రూ. 96,125 వద్ద

మిగతా 2లో..

## బిఆర్ఎస్,బిజెపిలకు ప్రజల పట్ల
# చిత్తశుద్ధి లేదు

- ఆ రెండు పార్టీల తీరు ఒక్కటే
- ఒకరి స్క్రిప్టు మరొకరు చదువుతారు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు



ఖమ్మం(జనంసాక్షి):బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, లోపాయకారిగా వారి వ్యవహారాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒకరి స్క్రిప్టును మరొకరు చదువుతారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ, బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడతారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమర్శలు చేస్తే వాటికి నిజాయితీ ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు- బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పిందని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూపంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు- చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16-17 కిలో మీటర్ల రి-టైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల


మిగతా 2లో..

## నలుగురు సమాచార కమిషనర్ల
# నియామకం

### సిపిఆర్వో అయోధ్యరెడ్డికి అవకాశం

హైదరాబాద్(జనంసాక్షి):ఆర్టీఐ కమిషనర్లుగా కొత్తగా నలుగురిని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పీవీ శ్రీనివాస రావు , మోసిన పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డిలను నియమించింది. ఏడుగురిని ఇన్ఫర్మేషన్ కమిషనర్లుగా నియమిస్తారనే వార్తలు వచ్చాయి. అయితే ప్రభుత్వం నలుగురిని నియమించింది. వీరిలో ఖమ్మం జిల్లాకు చెందిన పీవీ శ్రీనివాస్ రావు సీనియర్ జర్నలిస్టు కాగా.. యదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన అయోధ్యరెడ్డి సీఎం సీపీఆర్వోగా ఉన్నారు. మైనార్టీ కోటాలో పర్వీన్ మొహిసిని ప్రభుత్వం ఎంపిక చేసింది. మే 5న ఆర్టీఐ చీఫ్ కమిషనర్‌గా చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతలు

మిగతా 2లో..




## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### పెళ్లి వాహనాన్ని ఢీకొన్న ట్రక్కు
### ఘటనలో 13 మంది దుర్మరణం

రాయ్‌పూర్(జనంసాక్షి):ఛత్తీస్‌గఢ్‌లో సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదంజరిగింది. ఈ ఘటనలో 13 మంది మృతి చెందగా.. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. రాయ్‌పూర్ బలోద బజార్ దగ్గర ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులతో వస్తున్న ప్యాసింజర్ వాహనాన్ని అతి వేగంగా వస్తున్న ట్రక్కు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 9 మంది మహిళలు, నలుగురు చిన్నారులు మృతి చెందారు. ప్రమాదంలో 30 మంది గాయపడ్డారని, వారిని ఆస్పత్రికి తరలించినట్లు- రాయ్‌పూర్ ఎస్పీ లాల్ ఉమ్మెద్ సింగ్

మిగతా 2లో..

## మరో నాలుగు రోజులపాటు
# వానలు

2లో

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



## టారిఫ్ వార్‌కు
# 90 రోజుల బ్రేక్..



### ఇరు దేశాల మధ్య చర్చలో అవగాహనకు వచ్చి అమెరికా, చైనా పరస్పరం సుంకాలను తాత్కాలికంగా తగ్గించేందుకు నిర్ణయం

వాషింగ్టన్(జనంసాక్షి):పరస్పర ప్రతీకార సుంకాల ప్రకటనలతో ప్రపంచ దేశాలకు, స్టాక్ మార్కెట్లకు కంటిమీద కునుకులేకుండా చేసిన అమెరికా, చైనా ఓ అవగాహనకు వచ్చాయి.పోటాపోటీగా విధించుకున్న టారిఫ్‌లను తాత్కాలికంగా తగ్గించేందుకు నిర్ణయించాయి. ఇరుదేశాలు 90 రోజుల పాటు తమ టారిఫ్‌లను 115 శాతం మేర తగ్గించుకుంటాయని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ ప్రకటించారు. ఇరుదేశాల మధ్య స్విట్జర్లాండ్ వేదికగా జరిగిన వాణిజ్య చర్చల్లో భాగంగా ఈ నిర్ణయం వెలువడింది.వివిధ భాగస్వామ్య దేశాలపై ప్రతీకార సుంకాల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై భారీగా టారిఫ్‌లు విధించారు. ప్రతిగా ఆ దేశం కూడా టారిఫ్ వార్‌కు దిగింది. దీంతో ట్రంప్ చైనా ఉత్పత్తులపై



అమెరికా తన టారిఫ్‌లను 145 శాతానికి పెంచగా.. చైనా కూడా అమెరికా దిగుమతులపై 125 శాతం సుంకాలు విధించింది. దీంతో ప్రపంచ దేశాల స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. ఆర్థిక మాంద్యం భయాలు తలెత్తాయి.ఈ క్రమంలో అమెరికా, చైనా ప్రతినిధులు స్విట్జర్లాండ్ వేదికగా జరిపిన వాణిజ్య చర్చల్లో టారిఫ్‌లను తాత్కాలికంగా వాయిదా వేసేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా అమెరికా దిగుమతులపై చైనా తన సుంకాలను 115 శాతం అంటే 125 శాతం నుంచి 10 శాతానికి తగ్గించనుంది. మరోవైపు చైనా దిగుమతులపై అమెరికా తన సుంకాలను 145 శాతం నుంచి 30 శాతానికి తగ్గిస్తుంది. 90 రోజుల పాటు ఈ టారిఫ్‌లు అమల్లో ఉండేలా ఇరుదేశాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెలలో చైనాపై సుంకాలను 145 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా చైనా కూడా అమెరికా దిగుమతులపై 125 శాతం సుంకాలు విధించింది. ఇలా అధిక టారిఫ్‌లు విధించుకోవడం అంటే ఈ దేశాలు ఒకదానికొకటి ఉత్పత్తులను బహిష్కరించుకోవడం కిందే లెక్క.

మిగతా 2లో..

### 'కశ్మీర్'పై మూడో దేశం మధ్యవర్తిత్వంపై
# వాస్తవాలు వెల్లడించండి

### కేంద్రం స్పష్టంచేయాలని కాంగ్రెస్ డిమాండ్

న్యూఢిల్లీ(జనంసాక్షి):భారత్- పాక్‌ల మధ్య కొనసాగిన ఉద్రిక్తతలకు కాల్పుల విరమణ ఒప్పందంతో తెరపడిన సంగతి తెలిసిందే. తమ మధ్యవర్తిత్వంతోనే ఇది జరిగిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.ఈనేపథ్యంలో కశ్మీర్ అంశంపై అగ్రరాజ్య ప్రమేయం నిజమేనా అనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ స్పష్టంచేయాలని కాంగ్రెస్ ప్రధాన

మిగతా 2లో..





## నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

### నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష కోసం రాష్ట్ర వ్యాప్తంగా 276 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ తెలిపారు. పాలిసెట్ -2025కు రాష్ట్రవ్యాప్తంగా 1,06,716 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు- పేర్కొన్నారు. మంగళవారం

మిగతా 2లో..

# కలలో కూడా ఊహించని దెబ్బతీశాం



శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమానికి నా సెల్యూట్. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరు అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందే కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెరపోయింది. ఉగ్ర దాడులపై ప్రతి హృదయమూ జ్వలించింది" "పౌరులు, పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలిచాయి. భారతీయ మహిళల నుదుటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే 'ఆపరేషన్ సిందూర్'. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పూర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణ కోసం ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారు" "రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళ్లు విధ్వంసం సృష్టించాయి." "ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా మన దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుంది. భారత రక్షణ దళాల సామర్థ్యం ఏంటో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ చవిచూసింది. సాంకేతిక యుద్ధంలో భారత్ పరిణతి, ఆయుధ సంపత్తిని ప్రదర్శించింది. మేడిన్ ఇండియా రక్షణ వ్యవస్థలు ఎంత బలమైనవో.. ఎంత శక్తిమంతమైనవో చాటింది" పాకిస్థాన్ బతికి బట్టకట్టాలనుకుంటే.. మోదీ సీరియస్ వార్నింగ్ "ఈ యుగం యుద్ధాలది కాదు.. ఉగ్రవాదానిది అంతకన్నా కాదు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు, దాడులకూ భారత్ వెనుకాడదు. ఉగ్రవాదానికి అన్నపానీయాలు అందించే ఎవరినీ ఉపేక్షించదు. పాక్ బతకాలంటే ఉగ్రవాద శిబిరాలను తనంతట తానుగా తుడిచిపెట్టాలి. టెర్రరిజం, చర్చలు రెండూ ఏకాకలంలో ఉండవు. ఉగ్రవాదం, వాణిజ్యం రెండూ ఏకాకలంలో ఉండవు. ఉగ్రవాదం, నీటి పంపిణీ రెండూ ఏకాకలంలో ఉండవు" అని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ గట్టిగా హెచ్చరికలు పంపారు.

# ఆపరేషన్ సిందూర్ విజయవంతం

సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ మాట్లాడుతూ.. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్థంగా వినియోగించామని ఎ.కె.భార్తీ వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. పాకిస్థాన్‌లోని అణుస్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ అసత్య ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ తన అణ్వాయుధాలను కిరానా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని చెప్పినందుకు థ్యాంక్స్. అక్కడ ఏమైనా ఉండనీ.. మేం మాత్రం ఆ హిల్స్‌ను టార్గెట్ చేయలేదు. మేం లక్ష్యంగా చేసుకున్నామని చెప్పిన జాబితాలో అది లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని చెప్తున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావరాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు- మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. పాక్‌లో ఇటీవల సంభవించిన భూకంపాలకు.. అణు నిల్వలు ఉంచిన ప్రదేశాన్ని ఢీకొట్టడానికి ముడిపెట్టిన సిద్ధాంతాలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికి తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఏకే భారతి చెక్ పెట్టారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు. జైష్, లష్కరే నేతల పేర్లతో గందరగోళం సృష్టించేందుకు పాక్ ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. తమ పోరాటం ఉగ్రవాదులతోనే కానీ.. పాకిస్థాన్‌తో కాదని ఆయన తేల్చి చెప్పారు. అయితే ఉగ్రవాదులు కొన్నాళ్లుగా తమ వ్యూహాలను మార్చుకుంటున్నారన్నారు. ఈ యుద్ధంలో ఏయే ఆయుధాలు ఉయోగించామో వెల్లడించలేమని ఆయన పేర్కొన్నారు. ఇదోక వినూత్నమైన యుద్ధమన్నారు. గతంలోలాగా ఉండదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిపోయిందని చెప్పారు.తమ పోరాటం తీవ్రవాదుల మౌలిక సదుపాయాలపై దాడులు చేయడంపై మాత్రమేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆర్మీ మద్దతుగా నిలబడుతోందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద భారత వాయిసేన.. తన ఆయుధ సంపత్తితో ఎదుర్కొందని వివరించారు. ఉగ్రవాదులకు అండగా నిలిచినందుకు.. భారత వాయుసేన ఆగ్రహాన్ని పాకిస్థాన్ చవి చూడాల్సి వచ్చిందన్నారు. దేశీయంగా తయారైన గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్ పంపిన డ్రోన్లను కూల్చి వేసిందని చెప్పారు. శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయిసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ ప్రయోగించిన దీర్ఘ శ్రేణి క్షిపణులకు సంబంధించిన కూల్చివేసిన శకలాలను తాము దేశ ప్రజలకు చూపిస్తున్నాన్నారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ మాట్లాడుతూ.. అమాయక ప్రజలపై పాక్ దాడులకు తెగబడిందని మండిప డ్డారు. పహల్గామ్‌లో అమాయక పర్యాటకులను చంపారని ఆయన గుర్తు చేశారు. అయితే తాము ముందే ఎయిర్ డిఫెన్స్ సిస్టం సిద్ధం చేశామన్నారు. మన ఎయిర్ డిఫెన్స్ బలమైన గోడలా నిలిచిందని చెప్పారు. బహుళ ఆయుధ వ్యవస్థను అధిగమించే శక్తి పాక్‌కు లేదన్నారు. పహల్గామ్ పాపానికి మూల్యం చెల్లించారంటూ పాకిస్థాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం అసాధ్యమని లెఫ్టినెంట్ గవర్నర్ రాజీవ్ వెల్లడించారు. అలాగే వైస్ అడ్మిరల్ ప్రమోద్ మాట్లాడుతూ.. నౌకాదళం పటిష్ట నిఘాతో దాడులను తిప్పికొట్టిందని చెప్పారు. గగనతల దాడులను తక్షణమే పసిగట్టి వాటిని నిలువరించామని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడర్లు సైతం వినియోగించా మని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని పేర్కొన్నారు. డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైల్స్, హెలికాప్టర్లను సైతం వినియోగించామని గుర్తు చేశారు. నౌకదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగామన్నారు. మిగ్‌లు, హెలికాప్టర్ల ద్వారా పాక్ దాడులను గుర్తించగలిమని వైస్ అడ్మిరల్ ప్రమోద్ వివరించారు.కాగా భారత్- పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరుదేశాల 'సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్' (డీజీఎంవో)ల చర్చలు ముగిశాయి.హాట్‌లైన్ ద్వారా జరిగిన ఈ చర్చల్లో భారత డీజీఎంవో లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘయ్, పాకిస్థాన్ డీజీఎంవో మేజర్ జనరల్ కాశిఫ్ చౌదరి పాల్గొన్నారు. వాస్తవానికి మధ్యాహ్నం 12 గంటలకే చర్చలు జరగాల్సి ఉండగా.. సాయంత్రానికి వాయిదా పడ్డాయి. అయితే, వాయిదాకు గల కారణాలు తెలియరాలేదు.మరోవైపు, ప్రధాని మోదీ నివాసంలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, త్రివిధ దళాల అధిపతులు, పలువురు ఉన్నతస్థాయి సైనికాధికారులు సమావేశమయ్యారు.

మోదీ-డోభాల్ ప్రత్యేక సమావేశం

తన నివాసంలో జరిగిన కీలక సమావేశం అనంతరం మోదీతో అజిత్ డోభాల్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. భారత్, పాక్ చర్చల నేపథ్యంలో వివిధ అంశాలపై వీరు దృష్టిసారించినట్లు తెలుస్తోంది.

## అంతా ప్రశాంతం

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఆపరేషన్ సిందూర్ తర్వాత పెరిగిన ఉద్రిక్తతలు ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్నాయి. భారత్-పాకిస్తాన్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో.. సోమవారం ఇరుదేశాల డీజీఎంవో స్థాయిలో మధ్య చర్చలు జరుగనున్న క్రమంలో పాక్ దారికి వచ్చినట్లే కనిపిస్తోంది. శనివారం రాత్ర మరోమారుకాల్పులకు తెగబడడంతో భారత్ ఆపరేషన్ సింధూర్ ముగియలేదని, గట్టిగా బదులిచ్చింది. ఈక్రమంలో ప్రస్తుతంలో సరిహద్దు పరిస్థితిపై సైన్యం ప్రకటన చేసింది. జమ్మూ కశ్మీర్‌లో రాత్రి కాల్పులు జరుగలేదని పేర్కొంది. అంతర్జాతీయ సరిహద్దు, ఇతర ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో ప్రశాంతంగా ఉన్నట్లు వెల్లడించింది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకోలేదని సైన్యం పేర్కొంది. ఇటీవల రోజుల్లో తొలిసారిగా రాత్రి వేళ ప్రశాంతమైన వాతావరణం కనిపించిందని చెప్పింది. ఇదిలా ఉండగా.. సోమవారం ఇరుదేశాల జీడీఎంవోలు హాట్‌లైన్‌లో కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపుపై చర్చించే అవకాశం ఉండడంతో పాక్ కాల్పులకు తెగబడకుండా సంయమనం పాటించింది. ఈ నెల 10న ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ అవగాహన జరిగిన విషయం తెలిసిందే. అవగాహన ఉల్లంఘనలపై పాక్ డీజీఎంవోకు హాట్‌లైన్‌లో భారత్ సందేశం పంపింది. కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘిస్తే తగిన రీతిలో జవాబిస్తామని హెచ్చరించింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఉగ్రదాడికి పాకిస్తాన్‌లో ఉగ్రమూకలే కారణమని భారత్ గుర్తించింది. ఈ క్రమంలో మే 7న భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. పాక్, పీవోకేఈలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఆ తర్వాత భారత్‌ను లక్ష్యంగా చేసుకొని పాకిస్తాన్ డ్రోన్లు, మిస్సైల్స్‌తో విరుచుకుపడింది. దాంతో భారత సైన్యం దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎలాంటి షరతులు లేకుండా చర్చలు జరగాలని ఒప్పందంలో భారతదేశం స్పష్టంగా చెప్పింది.

## బిఆర్ఎస్,బిజెపిలకు ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు

డ్రెయిన్, బీటీ- రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటు-ంబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించా మన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో నిబద్ధత చూపుతోంది అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదలకు స్థలాలు, ఇళ్లు అందిస్తాం. ఇరిగేషన్ భూములు ఉన్నవారు వాటిని ఇవ్వాలి. ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మా కుటుంబ సభ్యులేనని అన్నారు. సమస్యలను ఒప్పుకోకుండా ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదన్నారు

## నలుగురు సమాచార కమిషనర్ల నియామకం

స్వీకరించారు. 1991 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి అయిన చంద్రశేఖర్‌రెడ్డి ఏప్రిల్ 30 వరకు పీసీసీఎఫ్‌గా, అంతకుముందు సీఎంవో సెక్రటరీగా పనిచేశారు. చంద్రశేఖర్ రెడ్డి స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బోరెగాన్ గ్రామం. గత రెండేండ్లుగా సమాచార కమిషన్‌లో కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో దాదాపు 10,688 ఆర్టీఐ అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఆలస్యంపై సుప్రీంకోర్టు 2025 జనవరిలో ఆందోళన వ్యక్తం చేసి, నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే గత కొన్నేళ్లుగా ఖాళీగా ఉన్న ఈ పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చే సేందుకు ఎంపిక చేసిన వారి జాబితాను రాష్ట్ర సర్కారు రాజ్‌భవన్‌కు పంపింది. రాజ్ భవన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కమిషనర్లను ప్రభుత్వం నియమించింది.

## 'కశ్మీర్'పై మూడో దేశం మధ్యవర్తిత్వంపై వాస్తవాలు వెల్లడించండి

కార్యదర్శి కేసీ వేణు గోపాల్ డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.'మన దేశ విదేశీ విధానంలో ఏమైనా మార్పులు చోటుచేసుకున్నాయా?. భారత్- పాక్‌ల మధ్య ఉన్న కశ్మీర్ అంశంపై మధ్యవర్తిత్వానికి మూడో పక్షాన్ని అనుమతించి శిమ్లా ఒప్పందాన్ని ఉల్లంఘించారా?. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ విషయంలో తన జోక్యం ఉందని పేర్కొంటూ ప్రతిరోజూ ప్రకటనలు చేస్తున్నారు. వీటిపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ అంశాలపై చర్చించడానికి పార్లమెంటును అత్యవసరంగా సమావేశపరచాలని ప్రధాని మోదీని ఇప్పటికే కోరాం. ఇది పరిస్థితిని అంచనా వేయడానికే తప్ప.. ఒకరిని నిందించడానికి కాదు. ఏమైనా తప్పులు జరిగిఉంటే అవి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకోవాలి' అని ఆయన పేర్కొన్నారు.భారత్- పాక్‌ల మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించారు. దీనికి ముందే తమ మధ్యవర్తిత్వంతోనే ఇది జరిగిందంటూ ట్రంప్ ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు. దీంతో కాల్పుల విరమణలో అమెరికా పాత్రపై కేంద్రం సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఆ పార్టీ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ ఈ విషయంపై ప్రధానికి వేర్వేరుగా లేఖలు కూడా రాశారు. ఈ అంశాలపై తక్షణం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, పార్లమెంటును ప్రత్యేకంగా సమావేశపరచాలని వారు అందులో కోరారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

వెల్లడించారు. ఓ వివాహ వేడుకకు వెళ్లి చౌతియా ఛత్తీ నుంచి రాయ్‌పూర్‌కు వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- రాయ్‌పూర్ ఎస్పీ లాల్ ఉమ్మెద్ సింగ్ తెలిపారు. కాగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు- సమాచారం.

## ఏడాదిన్నరలో తెలంగాణలో పెట్టుబడులు..
# రూ. 3 లక్షల కోట్లు

అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణమన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ- దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే.... పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టు-బడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

### టారిఫ్ వార్‌కు 90 రోజుల బ్రేక్..

గత ఏడాది ఈ రెండు దేశాల మధ్య వాణిజ్యం 660 బిలియన్ డాలర్లకు చేరుకుంది. తాజా చర్చల ప్రారంభానికి ముందే, చైనాపై అమెరికా సుంకాలు తగ్గించవచ్చని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో పేర్కొన్నారు. 80 శాతం సుంకాల విధింపు సరైన దిగా భావిస్తున్నామని తెలిపారు. ఇదిలాఉండగా.. భారత్ సహా ఇతర దేశాలతోనూ త్వరలో వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని శ్వేతసౌధం ఆర్థిక సలహాదారు కెవిన్ హాసెట్ వెల్లడించారు.



## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సిఎం రేవంత్ భేటీ

గురించి వివరించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అయినట్లు- తెలుస్తోంది.దీంతో పాటు- ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్ పై గవర్నర్ తో చర్చించిన సీఎం.. మిస్ వరల్డ్ 2025 వేడుకలకు ఆహ్వానించినట్లు- సమాచారం. దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య హైదరాబాద్ లో మిస్ వరల్డ్ వేడుకలు జరుగుతున్న క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో సీఎం రేవంత్ తో పాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. ఇదిలా ఉండగా .. శనివారం సాయంత్రం గచ్చిబౌలీ స్టేడియంలో మిస్ వరల్డ్ 2025 72వ ఎడిషన్ అందాల పోటీల కోలాహలం మొదలయ్యింది. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం ఆతిథ్యం వహిస్తుండగా.. మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ వేడుకను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీల్లో 120 పైగా దేశాల అందగత్తెలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## మిగులు విద్యుత్ రాష్ట్రంగా తెలంగాణను అభివృద్ధి చేస్తాం

సిబ్బంది అకుంఠిత దీక్ష, నిబద్ధతతో పనిచేయడం వల్లనే సాధ్యమైందన్నారు. ప్రజల కోసం ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సిబ్బందిని ప్రజా ప్రభుత్వం ఎప్పటికీ ప్రోత్సహిస్తుందని అందులో భాగంగానే దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పదోన్నతుల సమస్యను అధికారులంలోకి రాగానే పరిష్కరించి వేల మందికి పదోన్నతులు కల్పించామన్నారు. మనందరం ఒకటే అన్న భావన కల్పించేందుకు డిస్కం కంపెనీలో పనిచేస్తున్న లైన్మెన్ నుంచి సీఎండి వరకు ఒకే తరహా యూనిఫాం తీసుకురావాలని ఆలోచన చేస్తున్నట్టు చెప్పారు అదే విధంగా నిఫ్ట తో డిజైన్ చేయించి విద్యుత్ సిబ్బందికి డ్రెస్సులు ఇస్తామని ప్రకటించారు. నాలుగు గోడల మధ్య నిర్ణయాలు తీసుకునే ప్రభుత్వం మాది కాదని, ప్రతి ఆలోచన అందరితో పంచుకుంటామని, అందరి ఆలోచనలు తీసుకుని నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వం మనదన్నారు విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది సమస్యలు ఏవి ఉన్న ప్రజా ప్రభుత్వం స్పందిస్తుంది, పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. యజమాన్యం తో పరిష్కారం కానటువంటి సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ నేను అందుబాటులో ఉంటానని విద్యుత్ సిబ్బందికి భరోసా ఇచ్చారు. సంపద సృష్టించే ప్రధాన రంగాలైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ కి పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. రీజినల్ రింగ్ రోడ్, మూసి పునర్జీవం ఫ్యూచర్ సిటీ అభివృద్ధితో త్వరితగతిన అభివృద్ధి చెందే రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం నమోదు కానుంది అన్నారు. రాష్ట్రంలో సాఫ్ట్వేర్ ఇండస్ట్రీ విస్తరణతో పాటు డేటా సెంటర్స్ ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలకు కావలసిన విద్యుత్తు గురించి ప్రణాళికలు తయారు చేసుకుని ముందుకు వెళ్తున్నామని వివరించారు. న్యూ ఎనర్జీ పాలసీ తీసుకురావడం వల్ల రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తితో మిగులు విద్యుత్తు రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడంతో పాటు ఇతర రాష్ట్రాలకు విద్యుత్ అమ్మే స్థాయికి అభివృద్ధి చేస్తామన్నారు. విద్యుత్ ఉత్పత్తి విషయంలో రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో వచ్చే అవకాశాలు అందిపుచ్చుకొని ముందుకు వెళు తున్నామని వివరించారు. థర్మల్, సోలార్ విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి రాజస్థాన్ ప్రభుత్వంతోనూ, హైడల్ పవర్ ఉత్పత్తి చేయడానికి హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలతో ఎం ఓ యు చేసుకున్నామని వివరించారు. విద్యుత్ సంస్థలు పనిచేస్తున్న మీరందరూ గర్వపడే విధంగా విద్యుత్ రంగ సంస్థలను ప్రజాప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని అన్నారు

## భారీగా దిగొచ్చిన పసిడి ధర

ట్రేడవుతోంది. శనివారం రూ.99,950 వద్ద ట్రేడయిన పసిడి రూ.3,400 మేర తగ్గింది. వెండి సైతం కిలో రూ.200 మేర తగ్గి రూ.99,700 వద్ద ట్రేడవుతోంది.పోటాపోటీగా టారిఫ్‌లు విధించుకున్న అమెరికా-చైనా సుంకాలను 90 రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించాయి. అమెరికా తన సుంకాలను 145 శాతం నుంచి 30 శాతానికి తగ్గించేందుకు అంగీకరించగా.. చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై 10 శాతం మాత్రమే సుంకం విధించేందుకు ఓకే చెప్పింది. మరోవైపు రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చల్లో పురోగతి వల్ల కూడా బంగారం ధర దిగొచ్చిందని అనలిస్టులు పేర్కొంటున్నారు..

## మరో నాలుగు రోజులపాటు వానలు

**హైదరాబాద్(జనంసాక్షి):**ద్రోణి ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజులు వానలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగులు వీసాయని తెలిపారు

## నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పాలిసెట్ పరీక్ష జరుగుతుందని, విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి ఒక గంట ముందుగానే అంటే ఉదయం 10 గంటలకే అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.పరీక్ష ప్రారంభం అయిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రంల్లోకి అనుమతించమని స్పష్టం చేశారు. పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులలో హాల్ టికెట్‌పై ఫోటో ప్రింట్ కానివారు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటో, ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు తమ వెంట పెన్సిల్, ఏరైజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని, వ్యవసాయం, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటు-ందని తెలిపారు. ఆన్సర్ షీట్ లోని రెండు వైపుల వివరాలను పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుంది.

తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
**ఫారం-6**
**(ప్రాథమిక ప్రకటన)**
(తెలంగాణ సవరణ చట్టం 2016లోని ఛాప్టర్ IIIఎ లోని 10ఎ అనుసరించి)
(చట్టంలోని సెక్షన్-11 క్రింద దీనిలో 10ఎ మినహాయింపు కలదు)
(నిబంధన 6/12 చూడుము)

గెజిట్ నెం. 11/2025 తేది:07-05-2025
జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి తేది:03-05-2025
ఫైల్ నెం.జి/1111/2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్ఎ) తేది:02-05-2025
యాదాద్రి భువనగిరి ఫైల్ నెం.సి/29/2025

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం దాచారం గ్రామములో విస్తీర్ణం ఎ.3.37 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీ చేయనైనది.

ప్రభుత్వము ఉత్తర్వుల నెం. 108 I&CAD (LA.R&R/A2) శాఖ, 31.10.2017 ద్వారా బునాది గాని కాలువ కొరకు భూసేకరణ నష్టపరిహారం మరియు పునరుపాధి కల్పన (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం-2013 లోని చాప్టర్-II (సామాజిక ప్రభావ లెక్కింపు అధ్యయనం) మరియు చాప్టర్-III (ఆహార భద్రత పరిరక్షణ) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

కావున, పైన తెలిపిన బునాదిగాని కాలువ నిర్మాణ నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా, మోత్కూర్ మండలం దాచారం గ్రామములో విస్తీర్ణం ఎ.3.37 గుంటల భూమి యొక్క వివరములు ఈ దిగువ చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

జిల్లా:యాదాద్రి భువనగిరి మండలం: మోత్కూర్
గ్రామం: దాచారం

| సర్వే నెం./ భూమి విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారు పేరు మరియు తండ్రి/ భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి/ భర్త పేరు | విస్తీర్ణం | చెట్లు/ కట్టడములు |
|---|---|---|---|---|
| 117 ఖుష్కి/పట్టా 0.20 | చల్లగొల్ల సురేశ్ తండ్రి బయ్యన్న | చల్లగొల్ల సురేశ్ తండ్రి బయ్యన్న | 0.07 1/4 | - |
| | చల్లగొల్ల మధు తండ్రి లింగయ్య | చల్లగొల్ల మధు తండ్రి లింగయ్య | 0.07 1/4 | - |
| | చల్లగొల్ల నరేశ్ తండ్రి బిక్షమయ్య | చల్లగొల్ల నరేశ్ తండ్రి బిక్షమయ్య | 0.05 1/2 | - |
| 116 ఖుష్కి/పట్టా 0.19 1/2 | చల్లగొల్ల బిక్షమయ్య తండ్రి మల్లయ్య | చల్లగొల్ల బిక్షమయ్య తండ్రి మల్లయ్య | 0.05 | - |
| | చల్లగొల్ల బయ్యాలు తండ్రి మల్లయ్య | చల్లగొల్ల బయ్యాలు తండ్రి మల్లయ్య | 0.14 1/2 | - |
| 120 ఖుష్కి/పట్టా 0.36 | తొగరు మహేశ్ తండ్రి లింగయ్య | తొగరు మహేశ్ తండ్రి లింగయ్య | 0.11 | - |
| | చల్లగొల్ల బయ్యాలు తండ్రి మల్లయ్య | చల్లగొల్ల బయ్యాలు తండ్రి మల్లయ్య | 0.09 1/2 | - |
| | చల్లగొల్ల యెల్లమ్మ తండ్రి బిక్షమయ్య | చల్లగొల్ల యెల్లమ్మ తండ్రి బిక్షమయ్య | 0.15 1/2 | - |
| 119 ఖుష్కి/పట్టా 2.01 1/2 | కురిమెట్టి యాదయ్య తండ్రి ఇస్తారి | కురిమెట్టి యాదయ్య తండ్రి ఇస్తారి | 0.27 1/2 | - |
| | కురిమెట్టి లచ్చయ్య తండ్రి ఇస్తారి | కురిమెట్టి లచ్చయ్య తండ్రి ఇస్తారి | 0.06 | - |
| | దొండ లింగయ్య తండ్రి మల్లయ్య | దొండ లింగయ్య తండ్రి మల్లయ్య | 1.08 | - |
| | | మొత్తం | 3.37 | |

భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్దమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనలను అను సరించి సంబంధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకు గాను ఈ ప్రకటన జారీ చేయడమైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పనివేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీ చేసిన తేదీ నుండి నోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు / తాకట్టు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సదరు చట్టంలోని సెక్షన్ (15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏవైనా అభ్యంతరాలు గానీ, ఆక్షేపణలు గానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 60 (అరవై) దినములలోపు జిల్లా కలెక్టరు / అధీకృత అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- సం/- సం/-
ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా
జాయింట్ కలెక్టర్, యాదాద్రి భువనగిరి
జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి

DIPR RO.No.85/LA/PP/Advt/Pub/2025-26



## వందబెడ్స్ ఆస్పత్రిగా పరిగి కమ్యూనిటీ సెంటర్

- హాస్పిటల్ భవనం నిర్మాణానికి మంత్రి దామోదర శంకుస్థాపన

**వికారాబాద్, మే12 (జనంసాక్షి) :** పరిగి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వంద బెడ్ల ఏరియా హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్‌కు సుమారు రూ.26 కోట్ల వ్యయం వెచ్చించి, రెండు సంవత్సరాల్లో కొత్త హాస్పిటల్‌ను ప్రజల సేవకోసం అందుబాటు లోకి తెచ్చే దిశగా వారు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. హాస్పిటల్‌లో అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. వికారాబాద్ జిల్లా పరిగిలో హాస్పిటల్ భవనం నిర్మాణానికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రత్యేకంగా, కిడ్నీ పేషెంట్ల కోసం డయాలసిస్ సెంటర్‌లో బెడ్లు, మిషన్ల సంఖ్య పెంచే పక్రియను ప్రారంభించామన్నారు. హాస్పిటల్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు- చేయడం ద్వారా, రోడ్డు ప్రమాదాలు, ఇతర ఎమర్జెన్సీల్లో ప్రజల ప్రాణాలు కాపాడే సదుపాయాలు అందజేస్తామని చెప్పారు. అంబులెన్స్ సేవలను మరింత మెరుగుపరచేందుకు, కొత్త అంబులెన్స్‌లు తీసుకురావడంపై దృష్టి పెట్టిన మంత్రి, ముఖ్యంగా ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైమ్‌ను పది నిమిషాలకు తగ్గించే లక్ష్యంతో పని చేస్తున్నట్లు చెప్పారు. ఇటీ-వలే 213 కొత్త అంబులెన్స్‌లను గౌరవ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, భవిష్యత్తులో మరిన్ని అంబులెన్స్లు అందుబాటు-లోకి తీసుకొచ్చే వాగ్దానం చేశారు. పరిగిలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేసే దిశగా పరిశీలన చేపడుతున్నట్లు- మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గతేడాది 16 కొత్త నర్సింగ్ కాలేజీలను ప్రారంభించడం, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో నర్సింగ్ విద్యను అందించడం, యువతకు దేశ, విదేశాలలో ఉద్యోగ అవకాశాలు అందించేందుకు ప్రోత్సహించడం జరుగుతోందని చెప్పారు. 6956 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసినట్లు, మరో 2300 పోస్టుల భర్తీ పక్రియ త్వరలో పూర్తి కానున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ హాస్పిటళ్ల రూపురేఖలను మార్చి, వాటిని ఆకర్షణీయంగా , పేషెంట్లకు సౌకర్యవంతమైన వాటిగా మారుస్తామని, ఈ కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించబడతాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందరె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- మంత్రి సీతక్క



**బెల్లంపల్లి, మే 12 (జనంసాక్షి) :** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ఆమె బెల్లంపల్లి మండలం చాకేపల్లిలో బుద్ధ పౌర్ణమి సందర్భంగా అంబేద్కర్ విగ్రహన్ని ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, అమెరికా, చైనా దేశాలు సైతం అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయడమే ఇందుకు నిదర్శనం అన్నారు. దేశంలోని అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రచించి బడుగు, బలహీన వర్గాలకు అవకాశాలు వచ్చేలా చేసిన ఘనత అయనదే అన్నారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అనే ఆయుధం ఇచ్చి నచ్చిన పాలకుల్ని ఎన్నుకునే గొప్ప వ్యక్తి అన్నారు. అనంతరం ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ బుద్ధ పౌర్ణమి రోజున మహనీయుని విగ్రహం ఆవిష్కరించడం చాలా గర్వకారణం అన్నారు. అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లే సమయంలో, కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ కోరుతూ పోరాటం చేశామన్నారు. సింగరేణి కార్మికుల కోసం పార్లమెంటులో టన్నుకు రూ.20 పెంచాలని డిమాండ్ చేశామన్నారు. నేతకాని భవన నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో మొత్తం రూ.17.77 కోట్లతో రోడ్లను నిర్మించామని, బెల్లంపల్లి నుండి చాకేపల్లి వరకు రూ.2.45 కోట్ల బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. ప్రజల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అయిన భారతదేశం నేటికీ ఐక్యంగా ఉందంటే, భిన్నత్వంలో ఏకత్వం కొనసాగుతుందంటే దానికి కారణం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మాత్రమే అన్నారు. అంబేద్కర్ తో కాకా వెంకటస్వామి మంచి సంబంధం ఉండేదని, 1954 అక్టోబర్ 5న కాక వెంకట స్వామి అంబేద్కర్ ను సికింద్రాబాద్ లో కలిశారని అన్నారు. అంబేద్కర్ కళాశాలను 1973 అక్టోబర్ 5న ప్రారంభించామని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందాను అంటే అంబేద్కర్ పుణ్యమే అన్నారు. దేశంలో అన్ని మతాలకు, కులాలకు, వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించారని అన్నారు. సమాజంలో అంటరానితనాన్ని, కుల వివక్షకు, గురవుతున్న వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడని కొనియాడారు. రిజర్వేషన్ల ద్వారానే విద్య, ఉద్యోగ ఆర్థిక రాజకీయాలలో ఎదుగుతున్నామని తెలిపారు. కేవలం చదువుతోనే మన జీవితాలలో మార్పు వస్తుందని ఉన్నత చదువులు చదివి పోటి ప్రపంచంలోనే నిలబడే విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన ముడిమడుగుల శంకర్ దంపతులను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్సీ దండే విట్టల్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ విశ్వప్రసాద్ రావు, ఆర్డీఓ హరికృష్ణ గారు, ఏసీపీ రవికుమార్, అంబేద్కర్ విగ్రహ దాత ముడిమడుగుల శంకర్, ముడిమడుగుల మహేందర్, అంబేద్కర్ విగ్రహ కమిటీ నాయకులు, అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కరాచీ బేకరీపై అరాచకశక్తుల దాడిని ఖండిస్తున్నాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా శంషాబాదులోని కరాచీ బేకరిపై మతోన్మాద అరాచక శక్తులు దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శ జాన్‌వెస్లీ తెలిపారు. దేశంమీద జరిగిన ఉగ్రవాద దాడికి వ్యతిరేకంగా కుల, మతాలకు అతీతంగా దేశం ఐక్యంగా నిలబడి, సైన్యానికి మద్ధతుగా నిలబడుతున్న ఈ సందర్భంలో ఇలాంటి చర్యలు అనైక్యతకు దారితీస్తాయని, దేశ విభజన సందర్భంగా పాకిస్థాన్ కరాచి నుంచి వచ్చినటువంటి హిందువుల కుటుంబం కరాచి పేరుతో సంవత్సరాల తరబడి దేశవ్యాపితంగా బేకరీలను నడిపిస్తోందని, మతోన్మాదులు పాకిస్థాన్ నగరం పేరు ఉండకూడదని ఈ అరాచకానికి పాల్పడడం శోచణీయమని, ఇలాంటి చర్యలకు అవకాశం ఇవ్వకుండా నిందితులపై ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన గొప్ప వ్యక్తి గౌతమ బుద్ధుడు

- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ రూరల్, మే12 (జనం సాక్షి) :** ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన గొప్ప మహానీయుడు గౌతమ బుద్ధుడు అని బిజేఎల్పీ నేత, నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. బుద్ధ పౌర్ణమి సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని బుద్ధ విహార్ లో గౌతమ బుద్ధుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేలాది పనికిరాని మాటలు కంటే, మిమ్మల్ని శాంతియుతంగా మార్చే ఒక మాట చాలని గౌతమ బుద్ధుడు చెప్పాడని ఆయన తెలిపారు.అనేక మంది వ్యక్తులను సత్యాన్వేషణ కొరకు తయారుచేసిన గొప్ప వ్యక్తి గౌతమ బుద్ధుడని ఆయన కొనియాడారు.మంచి ఆలోచనలతో ధర్మ మార్గంలోనే ప్రపంచంలో అన్ని సాధ్యమవుతాయని ఆయన తెలిపారు.వైశాఖ పౌర్ణమి రోజున బుద్ధిని జయంతి వేడుకలను నిర్వహించుకోవడం అభినందనీయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితేష్ రాథోడ్,బిజెపి నాయకులు రావుల రామనాథ్, మెడిసమ్మరాజు,ఆడెపు సుధాకర్, కమల్ నైన్,అలివేలు మంగ,కొండా జి శ్రావణ్,ఆకుల కార్తీక్, బుద్ధ విహార్ సభ్యులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

## యువకుడిని హత్య చేసిన గంజాయి ముఠా

**హైదరాబాద్, మే 12 (జనంసాక్షి) :** సనగరంలో గంజాయి ఓ ముఠా రెచ్చిపోయింది. నగరంలోని కెపిహెచ్‌బి పరిధి సర్దార్‌పటేల్ నగర్‌లో ఓ యువకుడిపై దాడి చేసి దారుణంగా హత్య చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సర్దార్ పటేల్ నగర్‌లోని ఒక పార్కులో అర్ధరాత్రి గంజాయి సేవిస్తూ అల్లరి చేస్తున్న గంజాయి గ్యాంగ్‌ను పక్కనే ఓ అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ వెంకటరమణ ఇబ్బందులకు గురిచేయొద్దని సూచించాడు. అయితే గంజాయి మత్తులో ఉన్న ముఠా ఆగ్రహంతో వెంకటరమణపై దాడి చేశారు. ఇనుప రాడ్డుతో గుండెల్లో పొడిచి దారుణంగా హత్య చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కుటు-ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## హరీష్ రావు, కవితలను సాగనంపే యత్నం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే12 (జనంసాక్షి) :** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పదేళ్ల బీఆర్ఎస్ పాపాలపైన మాట్లాడినందుకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ధన్యవాదాలు తెలిపారు. భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చిందని.. సామాజిక తెలంగాణ రాలేదని ఎమ్మెల్సీ కవిత మాట్లాడారని చెప్పారు. బీఆర్ఎస్ మూడు ముక్కలు, నాలుగు చెక్కలుగా మారబోతుందని ఎద్దేవా చేశారు. పదేళ్లలో కవిత పదవులు అనుభవించి వేల కోట్లు- దండుకుని.. ఆ రోజు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాపాలపై కవిత ఇప్పుడు మాట్లాడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య విమర్శించారు. మాజీ మంత్రి హరీష్‌రావు, కవితలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించాలని కేటీఆర్ చూస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆరోపణలు చేశారు. పార్టీ నుంచి బయటకు పంపించే ప్రయత్నాలు జరుగుతున్నందు వల్లనే రైతుబంధు, సామాజిక తెలంగాణ విషయాలను కవిత మాట్లాడుతోందని చెప్పారు. గతంలో విజయశాంతి, ఆలే నరేంద్రలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించినట్లే కవితను కూడా బయటకు పంపుతారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల కోసం కవిత జైలుకు పోలేదని... లిక్కర్ స్కాం చేసి జైలుకు వెళ్లిందని విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులు, కేటీఆర్ చేసిన తప్పులను కవిత బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అవకతవకలు

- కాంగ్రెస్ కార్యకర్తల్లో నెలకొన్న ఉద్రిక్తత



**కడెం, మే 12 (జనంసాక్షి) :** కడెం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రోజున అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ లిస్టు వచ్చింది. అయితే కడెం మండలంలోని మాసాయిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీల లిస్టులో కొన్ని అర్హులైన పేర్లు వచ్చినప్పటికీ, మిగతావి అర్హులైన వారి పేర్లు రాలేవని, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని గ్రామపంచాయతీ వద్ద కాంగ్రెస్ కార్యకర్తల్లో,గ్రామస్తుల్లో ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ... గ్రామంలో గుంట భూమి, ఇల్లు లేని వారు చాలామంది నీరుపేదలు ఉన్నారని అలాంటి అర్హులైన వారికి రావాల్సిన ఇందిరమ్మ ఇండ్లు, ఇంతకుముందు గతంలో ఇందిరమ్మ ఇళ్లలో ఇల్లు ఉన్న వారికి, అలాగే భూమి జాగాలు ఉన్నవారికి ఇల్లు రావడం, మొదటిలిస్టులో పేరు రావడం ఏంటని కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వచ్చిన ఇందిరమ్మ ఇళ్లు వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు ఆ ఇళ్లలో ఎవరు ఉండడం లేదని, ఇళ్లలోకి వెళ్ళిన జాడలే లేవని అలాంటి వారికి మళ్లీ ఇల్లు రావడం ఏంటని, భూమిజాగలు ఉండి ఇల్లు కట్టుకునే స్తోమత ఉన్న వారి పేరు లిస్టులో రావడం ఏంటని,ఎవరి ఇష్ట రాజ్యం వారు చేస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పలువురు మండిపడ్డారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో మరోసారి వచ్చినలిస్టులోని పేర్లను సవరణ చేయాలని అర్హులైన వారికి గుంట భూమి, ఇల్లు లేని నిరుపేదలకే ఇండ్లను కేటాయించాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తప్పకుండా నీరుపేదలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పలువురు కోరారు.

# కరాచీ బేకరీ షాపుపై దాడి

- పేరు మార్చాలని డిమాండ్

**హైదరాబాద్, మే 12 (జనంసాక్షి) :** కేవలం హైదరాబాదులో మాత్రమే కాకుండా దేశంలోని అనేక నగరాల్లో కరాచీ బేకరీ తన వ్యాపార కార్యకలాపాలను కొనసాగిస్తున్నది. అయితే స్వాతంత్యం వచ్చిన తర్వాత విభజన సమయంలో పాకిస్థాన్ నుంచి భారత్ వచ్చిన ఒక ఫ్యామిలీ దీనిని స్థాపించిన సంగతి తెలిసిందే. అయితే పక్కన పాకిస్థానుతో భారత్ యుద్ధం చేస్తున్న సమయంలో దాయాది దేశంలోని ఒక నగరం పేరును కలిగి ఉండటంపై దుమారం కొనసాగుతోంది. ఇక అసలు విషయానికి వస్తే కరాచీ బేకరీని 1953లో సింధీ వ్యాపారవేత్త ఖాన్ చంద్ రమ్నాని స్థాపించిన సంగతి తెలిసిందే. తాము 100 శాతం ఇండియాలో పుట్టి సంస్థగా కరాచీ బేకరీ యాజమాన్యం చెబుతున్నప్పటికీ కొందరు మాత్రం సదరు వ్యాపార సంస్థపై దాడులను మాత్రం ఆపటం లేదు. దాదాపు 70 ఏళ్ల నుంచి కరాచీ పేరుతో కొనసాగిస్తున్న వ్యాపార పేరును మార్చుకోవాలంటూ శనివారం దాదాపు 10 మంది బీజేపీ కార్యకర్తలు దాడికి దిగారు. ఈ క్రమంలో నగరంలోని వారికి చెందిన ఒక బేకరీ నేమ్ బోర్డును ధ్వంసం చేస్తూ దాడికి తెగబడ్డారు. దీనికి తోడు హైదరాబాదుతో పాటు- విశాఖలోని కరాచీ బేకరీ షాపుల ఎదుట నిరసనకారులు బిజినెస్ పేరు మార్చుకోవాలంటూ డిమాండ్ చేశారు. శత్రుదేశంలోని ఒక నగరం పేరును కొనసాగించటాన్ని వారు తప్పుపడుతున్నారు. ఈ క్రమంలోనే బీజేపీ కార్యకర్తలు శంషాబాద్ ప్రాంతంలోని ఒక కరాచీ బేకరీపై దాడి చేస్తూ పాకిస్థాన్ మర్ధాబాద్, భారత్ మాతా జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ దాడికి యత్నించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ క్రమంలో నిరసన కారులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ వారు బేకరీ పేరు ఉన్న బోర్డును ధ్వంసం చేస్తున్న విజువల్స్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. అయితే ఈ దాడిలో అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు సేఫ్ గా ఉన్నారని, పెద్దగా ఆస్తినష్టం కూడా జరగలేదని పోలీసులు చెప్పారు. సకాలంలో అక్కడికి చేరుకుని పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చినట్లు- వారు వెల్లడించారు. మరోపక్క బేకరీ యజమానులు ఇది తమ తాతాల కాలం నుంచి వస్తున్న వ్యాపారమని, తమకు అండగా నిలబడాలని కోరుతున్నారు. ప్రభుత్వం కూడా పేరు మార్పు విషయంలో తమకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఈటలను కేసీఆర్ అందుకే వెళ్లగొట్టాడు

- రాజేందర్ ఓ పెద్ద నసగాడు
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




**హైదరాబాద్ (జనం సాక్షి) :** బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఓ పెద్ద నసగాడని, అందుకే కేసీఆర్ బీఆర్ ఎస్ పార్టీ నుంచి పంపించి వేశాడని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గురించి ఈటల రాజేందర్ ఇష్టానుసారంగా మాట్లాడితే.. నడిరోడ్డుపై బట్టలిప్పి గుంజీలు తీయిస్తానని జగ్గారెడ్డి అనగా.. ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తే కాంగ్రెస్‌లో ఉన్న కొంతమంది చిల్లరగాళ్లు చిల్లర మాటలు మాట్లాడుతున్నారని, తాను కొట్లాడితే.. ధీరుడితో కొట్లాడుతానే తప్ప రండలతో ఏం కొట్లాడనంటూ ఈటల సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈటల రాజేందర్ ఇక్కడితో ఆపాలని, లేకుంటే నీ పరువు నువ్వే తీసుకున్నవాడివి అవుతావని జగ్గారెడ్డి మండిపడ్డారు. నీ నస తట్టుకోలేకే కేసీఆర్ పార్టీ నుంచి వెళ్లగొట్టాడని మరో బాంబ్ పేల్చారు జగ్గారెడ్డి. కాంగ్రెస్‌ని ఈటల రాజేందర్ తట్టుకోలేరని.. తాను మంచివాళ్లకు మంచోడిని..చెడ్డవాళ్లకు చెడ్డోడిని వెల్లడించారు. ఇక ఆపరేషన్ సిందూర్‌పై జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ఈ ఆపరేషన్ ఇందిరాని గుర్తుచేస్తోందన్నారు. నాడు ఇందిరా గాంధీని ప్రపంచం మెచ్చుకుందని గుర్తు చేసుకున్నారు. ఇందిరా కూడా ప్రతిపక్షంతో విమర్శలు లేకుండా యుద్ధం చేశారని తెలిపారు. అమెరికా అప్పట్లో కూడా యుద్ధం ఆపాలని చూసిందని, యుద్ధంలో తలదూర్చొద్దని అప్పట్లో అమెరికాను ఇందిరమ్మ హెచ్చరించారన్నారు. తప్పని పరిస్థితిలో అప్పటి పాక్ ప్రధాని ఇందిరకు తలవంచారని, ఇందిరాగాంధీని వాజ్‌పేయి అపరకాళీ అని ప్రశంసించారని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## జూన్ నెలాఖరుకు ఎంసెట్ కౌన్సిలింగ్

**హైదరాబాద్, మే12 (జనంసాక్షి) :** రాష్ట్రంలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ జూన్ నెలాఖరు లేదా జులై మొదటి వారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. జూన్ 2న జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు వెల్లడవుతాయి. ఆ వెంటనే ఐఐటీ-లతోపాటు- ఎన్‌ఐటీ-లు, ట్రిపుల్‌ఐటీల్లో సీట్ల భర్తీకి జోసా కౌన్సెలింగ్ మొదలవుతుంది. కనీసం నాలుగు విడతల జోసా కౌన్సెలింగ్ ముగిసిన తర్వాతే ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించాల్సి ఉంటుంది. లేనిపక్షంలో ఇక్కడ చేరిన వారందరూ మళ్లీ జోసా కౌన్సెలింగ్‌లోకి వెళ్లిపోతారు. ఈక్రమంలో జూన్ నెలాఖరులో లేదా జులై మొదటి వారంలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించి... ఆగస్టు మొదటి వారంలో ఇంజినీరింగ్ తరగతులను ప్రారంభించనున్నారు. ప్రముఖ కళాశాలల్లో యాజమాన్య కోటా సీట్లపై గత నెల రోజుల నుంచే విద్యార్థుల తల్లిదండ్రులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం ఎప్‌సెట్ ఫలితాలు వెల్లడి కావడంతో... తమ ర్యాంకుకు తాము కోరుకున్న కళాశాలల్లో కన్వీనర్ కోటా సీటు రాదని భావించేవారు... యాజమాన్య కోటా సీట్ల కోసం పోటీ- పడే అవకాశం ఉందని తెలుస్తోంది.

# 14న వరంగల్‌కు విదేశీ సుందరీమణుల రాక



- వేయి స్తంబాల దేవాలయం, వరంగల్ ఫోర్ట్ ను సందర్శించనున్న అందగత్తెలు
- వరంగల్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు

**వరంగల్ ప్రతినిధి, మే12 (జనంసాక్షి):** హైదరాబాద్ లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14వ తేదీన(బుధవారం) వరంగల్ పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. 14వ తేదీన హనుమకొండలోని హరిత కాకతీయ చేరుకుని అక్కడి నుండి వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ లోని ఖిలా వరంగల్ కోటను వివిధ దేశాలకు చెందిన సుందరిమణులు సందర్శించనున్న నేపథ్యంలో సోమవారం హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వరంగల్ పోలీస్ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హరిత కాకతీయ, వేయి స్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ వద్ద చేస్తున్న ఏర్పాట్లను ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్, పర్యాటక శాఖ, సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుందరిమణులు సందర్శించే మూడు చోట్ల ఎంట్రీ,ఎగ్జిట్ పాయింట్లు, దర్శనీయ ప్రదేశాలు, పోలీస్ బందోబస్తు, వేయి స్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ వద్ద ఏర్పాటు చేయనున్న సౌండ్ అండ్ లైట్, ఫ్లియా మార్కెట్, సాంస్కృతిక ప్రదర్శనలు, మీడియా పాయింట్ల గురించి కలెక్టర్లు, కమిషనర్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సంస్థ ప్రతినిధులు అధికారులతో చర్చించారు. మూడు చోట్ల పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, కమిషనర్ అధికారులకు సూచించారు. హైదరాబాదు నుండి ఈనెల 14వ తేదీన సాయంత్రం 4:35 గంటల హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ కు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు చేరుకుంటారు. హోటల్ హరిత నుండి బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు చారిత్రక వేయి స్తంభాల దేవాలయానికి చేరుకుని అక్కడి కార్యక్రమాల అనంతరం సాయంత్రం 6:25 గంటలకు బయలుదేరి 6:40 వరంగల్ ఫోర్ట్ కు చేరుకొని అక్కడి విశిష్టతలను సందర్శించి తెలుసుకుంటారని పేర్కొన్నారు. అక్కడి కార్యక్రమాల అనంతరం 7:35 గంటలకు బయలుదేరి 7:55 గంటలకు హరిత కాకతీయ హోటల్ కు చేరుకుంటారని పేర్కొన్నారు. హరిత కాకతీయ లో డిన్నర్ అనంతరం రాత్రి 9 గంటలకు హైదరాబాద్ కు బయలుదేరుతారని తెలిపారు. వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, పోలీస్ అధికారులు, సంభందిత జిల్లా అధికారులు, పర్యాటక, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
13 మే 2025
తెలంగాణ

# శక్తి కాదు... సర్దుబాటు!

*పాకిస్తాన్‌తో పాటు అమెరికాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మౌలికంగా తీసుకుంటున్న విదేశాంగ విధాన నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భారత దేశ ఆధిపత్యం, సైనికుల త్యాగాల పట్ల గౌరవం లేకపోవడం, విదేశీ ఒత్తిళ్లకు లొంగిపోయిన తీరుపై మోదీ ప్రభుత్వం విమర్శల పాలవుతుంది. 2025లో పాకిస్తాన్‌తో ప్రకటించిన కాల్పుల విరమణ ఒప్పందం ఇందుకు ఉదాహరణగా నిలిచింది. దీనిని అమెరికా ఒత్తిడి మేరకే చేసారని పలువురు విశ్లేషకులు, సైనిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఇది దౌత్య విజయం కాదని, పైగా బలహీనతగా చూస్తున్నారు.*



2021 ఫిబ్రవరిలో భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణపై ఒప్పందం కుదిరింది. భారత ప్రభుత్వం దీనిని సరిహద్దుల్లో ఉద్రిక్తతను తగ్గించేందుకు తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయంగా ప్రకటించింది. కానీ అప్పటి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆఫ్ఘనిస్తాన్ నుండి తమ సైన్యాన్ని వెనక్కు తీసుకురావాలన్న యత్నంలో ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పాలని భావించిన సందర్భంలో ఈ ఒప్పందం జరిగిందన్న అనుమానాలకు తావిస్తోంది. ట్రంప్ అంతకుముందే కశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం చేస్తానని ప్రకటించారు. ఇది భారత విదేశాంగ విధానానికి వ్యతిరేకమైన ప్రకటన. భారత్ ఎప్పుడూ కశ్మీర్ సమస్యను ద్వైపాక్షికంగా మాత్రమే పరిష్కరించుకోవాలన్న నిబద్ధతను ప్రకటిస్తూ వచ్చింది.

"దక్షిణాసియా టెర్రరిజం పోర్టల్" ప్రకారం 2014-2020 మధ్య పాకిస్తాన్ దాదాపు 5,000 సార్లు కాల్పుల విరమణను ఉల్లంఘించింది. 2021 ఒప్పందం తర్వాత కూడా ఉగ్రవాద దాడులు, అంతర్భాగంగా గూఢచారులు భారత్‌లోకి దొంగ చాటుగా ప్రవేశించడం ఆగలేదు. భారత సైన్యం తెలిపిన సమాచారం ప్రకారం, జమ్మూ కశ్మీర్‌లో మిలిటెంట్లతో ఎన్‌కౌంటర్లు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. దీనివల్ల ఈ ఒప్పందం శాంతికి దోహదపడిందా ? అనే సందేహం మిగిలే వుంది.

పుల్వామా ఉగ్రదాడి తర్వాత బాలాకోట్‌పై వైమానిక దాడులతో మోదీ తనను "బలమైన నాయకుడు"గా తన స్థానాన్ని స్థిరపర్చుకున్నారు. కానీ ఇప్పుడు వారి మాటలు కంటే చర్యలు చాలా మందికి అస్పష్టంగా కనిపిస్తున్నాయి. పాకిస్తాన్ నుండి ఉగ్రవాదులను పూర్తిగా ఆపే ఎలాంటి హామీలు లేకుండానే, కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరించినట్లు కనిపించడం ప్రభుత్వ బలహీనతలపై అనుమానాలు కలిగిస్తోంది. అంతే కాదు, గతంలో ఎన్నో సార్లు పాకిస్తాన్ కాల్పుల విరమణను తాత్కాలికంగా ఉపసంహరించి తిరిగి ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి మళ్ళీ దాడులకు పాల్పడిన చరిత్ర నిపుణులు గుర్తు చేస్తున్నారు . ఈ ఒప్పందం కూడా కేవలం ఒక చిన్న విరామంగా మిగిలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

అంతర్జాతీయంగా "న్యూయార్క్ టైమ్స్", "ది గార్డియన్" లాంటి పత్రికలు ఈ ఒప్పందాన్ని అమెరికా ప్రయోజనాల కోణంలో విశ్లేషించాయి. ఆఫ్ఘనిస్తాన్ నుండి వెనక్కి వచ్చిన తర్వాత ఆ ప్రాంతంలో శాంతిని నెలకొల్పడమే అమెరికా ఉద్దేశమని అవి పేర్కొన్నాయి. భారతీయ విశ్లేషకులు కూడా ఇలాగే స్పందిస్తున్నారు. ప్రముఖ జర్నలిస్టు శేఖర్ గుప్తా "భారత విదేశాంగ విధానం భారత ప్రధాని మోదీ చేతుల్లో కాదు, వాషింగ్టన్ (ట్రంప్) చేతుల్లో ఉందా?" అంటూ ప్రశ్నించారు.

దేశీయంగా "కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానంలో బలహీనతలను బాహాటంగా ఎత్తి చూపించారు". అని శేఖర్ గుప్తా ఆరోపించారు. లెఫ్టినెంట్ జనరల్ హెచ్.ఎస్. పానాగ్ వంటి పదవీ విరమణ చేసిన సైనికాధికారులు ఈ ఒప్పందాన్ని వ్యూహాత్మక పొరపాటుగా అభివర్ణించారు. దౌత్యపరంగా పటిష్ఠమైన వ్యూహాలు లేకుండా ఒప్పందం చేసుకోవడం తగదని పేర్కొన్నారు.

ఇంతకీ, ఈ ఒప్పందం భారత సైనికుల శౌర్యానికి, త్యాగాలకు అవమాన కరంగా (తలవంపులుగా) మారిందా? 2014 తర్వాత జమ్మూ కశ్మీర్‌లో 300కి పైగా సైనికులు ఉగ్ర దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. ఈ త్యాగాలకు గౌరవం ఇచ్చే విధంగా ఎలాంటి శాశ్వత పరిష్కారం ప్రభుత్వం ఈ ఒప్పందం ద్వారా తీసుకురాలేదన్న విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఎన్నికల సభల్లో మోదీ భావోద్వేగంతో దేశభక్తిని ప్రసంగాల్లో ప్రస్తావించే వారు. కానీ ఆచరణలో మిలిటెన్సీని నిలువరించడంలో తటస్థ వైఖరి తీసుకోవడం వల్ల " ఆయన మాటల్లో డొల్లతనం కనిపిస్తుందని" విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.

మోదీ అనుచరులు మాత్రం నిన్నటి వరకు పాకిస్తాన్ పై వీరావేశంతో ఊగి పోయి... నేడు "యుద్ధంతో సాధ్యం కానిది, రాజనీతిలో ఒద్దు వహించటం వల్ల సాధించవచ్చునని" శాంతి ప్రవచనాలు వల్లేవేస్తున్నారు. కానీ పాకిస్తాన్ పై ఆర్థిక నిషేధాలు, అంతర్జాతీయంగా ఒత్తిడి పెంచే చర్యలు తీసుకోవడం లో మోదీ ప్రభుత్వం విఫలమైందన్న ప్రజా అభిప్రాయాన్ని విస్మరించలేం. మోదీ ఎన్నికల వేదికలపై చేసిన ధైర్య వంతమైన గంభీర ఉపన్యాసాలు... ఇప్పుడు తీసుకుంటున్న మౌన నిర్ణయాల మధ్య గల వ్యత్యాసం ప్రజలకు బాగానే అర్థమవుతుంది. ఈ సమస్య కేవలం పాకిస్తాన్‌పై వ్యూహ పరమైన వైఖరి విషయంలో వైఫల్యం చెందిన విషయంలో మాత్రమే కాదు... మోదీ క్రమంగా ట్రంప్ కు దాసోహం అంటున్న తీరు చూస్తే మోదీ దృఢ నాయకత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకం పట్ల సడలుతున్న విషయంలోనూ స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ఒప్పందం నిజంగా శాశ్వత శాంతికి దారితీస్తే... అది మోదీకి విజయ గీతం అవుతుంది. కానీ ఇదే పాకిస్తాన్‌కు మళ్ళీ శక్తి సంపాదించేందుకు అవకాశమిస్తే, ఇది చరిత్రలో ఘోరమైన పొరపాటుగా మిగిలిపోతుంది. ప్రస్తుతం ఉన్న ప్రశ్న ఒక్కటే - మోదీ నేతృత్వంలోని భారత్ వాస్తవంగా ధైర్యంగా నిలబడి ఉందా? లేక అమెరికా, పాకిస్తాన్ ఒత్తిళ్లకు తలొగ్గిందా? ఈ ప్రశ్నకు సమాధానం ఆయన భవిష్యత్ నాయకత్వాన్ని నిర్ణయించడమే కాకుండా, భారతదేశ స్థానాన్ని కూడా అంతర్జాతీయంగా ప్రభావితం చేస్తుంది.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

## రిశాట్-1బి: అంతరిక్షంలో
# భారత అకుంఠిత నేత్రం
## ఒక ఉత్కంఠభరిత ప్రస్థానం

ఒకప్పుడు దట్టమైన మేఘాలు కమ్మేసినా, చిమ్మచీకట్లు అలుముకున్నా భూమిని చూడలేని నిస్సహాయత. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు స్పష్టమైన సమాచారం కోసం ఎదురుచూపులు. కానీ ఇప్పుడు కాలం మారింది.



**నింగిలోకి ప్రస్థానం:**
ఒక చారిత్రక ఘట్టం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అలుపెరగని కృషితో రూపుదిద్దుకున్న ఒక అద్భుత సాంకేతిక చక్షువు మన జాతికి అండగా నిలవడానికి సిద్ధమవుతోంది. అదే 'రిశాట్-1బి' - రాడార్ ఇమేజింగ్ శాటిలైట్. దీనికి ఇఓఎస్-09 గా కూడా పిలుస్తారు. మే 18, 2025 ఆ రోజు కోసం ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. ఆ రోజు ఉదయం శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి భారత కాలమానం ప్రకారం ఉదయం 6.59 గంటలకు జరగనుంది. ఇస్రో నమ్మకమైన వాహక నౌక పిఎస్ఎల్‌వి-సి61, రిశాట్-1బిని గుండెల్లో పెట్టుకుని గగనసీమ వైపు దూసుకెళ్లనుంది. ఆ క్షణం ప్రతి భారతీయుడి గుండె గర్వంతో ఉప్పొంగుతుంది. శాస్త్ర సాంకేతిక రంగంలో మన దేశం సాధిస్తున్న ప్రగతికి అది నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుంది.

ఆపరేషన్ సిందూర్ తర్వాత కొన్ని రోజులకే వస్తున్న ఈ ప్రయోగం చాలా ప్రాముఖ్యతను సంతరించుకుందని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే ఇది పాకిస్తాన్, చైనా వెంట భారతదేశ సున్నితమైన సరిహద్దులను పర్యవేక్షించడంలో, దేశంలోని విస్తారమైన తీరప్రాంతాలను కాపాడటంలో రక్షణ దళాలకు కీలకమైన శక్తిని ఇస్తుంది. ఇది భవిష్యత్ పథంలో ఒక దిక్సూచి అవుతుంది. కక్ష్యలోకి చేరిన తర్వాత రిశాట్-1బి సుమారు పదేళ్లపాటు మనకు సేవలందిస్తుందని అంచనా. ఇది అందించే సమాచారం, చిత్రాలు మన దేశ భవిష్యత్ ప్రణాళికలకు దిక్సూచిగా మారతాయి. ఇస్రో ఇప్పటికే నాసాతో కలిసి 'నిసార్' అనే మరో అత్యాధునిక రాడార్ ఉపగ్రహాన్ని రూపొందిస్తోంది. రిశాట్-1బి విజయం ఆ భవిష్యత్ ప్రయత్నాలకు మరింత బలాన్ని చేకూరుస్తుంది.

**ఆద్యంతం ఒక అన్వేషణ:**
రిశాట్ ప్రస్థానం ఒక్క రోజులో మొదలైంది కాదు. దశాబ్దాల శాస్త్రవేత్తల మేధోమథనం, అలుపెరగని పరిశోధనల ఫలం ఇది. సాధారణ ఉపగ్రహ కెమెరాలకు కొన్ని పరిమితులున్నాయి. అవి సూర్యరశ్మి ఉన్నప్పుడు, ఆకాశం నిర్మలంగా ఉన్నప్పుడు మాత్రమే భూమిని స్పష్టంగా చూడగలవు. కానీ దేశ రక్షణ, విపత్తు నిర్వహణ వంటి కీలక సమయాల్లో ప్రతిక్షణం సమాచారం అవసరం. ఈ అవసరాన్ని గుర్తించిన ఇస్రో, రాడార్ సాంకేతికత వైపు అడుగులు వేసింది. రాడార్ తరంగాలు మేఘాలను, చీకటిని ఛేదించుకుని ప్రయాణించి భూమిని స్పష్టంగా చిత్రీకరించగలవు - ఇదే రిశాట్ శ్రేణికి పునాది. 2008 ముంబై దాడుల తర్వాత, దేశ భద్రతకు నిరంతర నిఘా ఎంత అవసరమో యావత్ జాతికి తెలిసొచ్చింది. తక్షణ అవసరాల రీత్యా, 2009లో 'రిశాట్-2' (ఇజ్రాయెల్ సహకారంతో) అంతరిక్షంలోకి వెళ్లింది. అది ఎక్స్-బ్యాండ్ రాడార్‌తో మన సరిహద్దులకు ఒక కవచంలా నిలిచింది. ఆ తర్వాత పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో సి-బ్యాండ్ రాడార్‌తో 'రిశాట్-1'ను 2012లో ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఇది ప్రధానంగా వ్యవసాయం, అటవీ సంపద, వరదల అంచనా వంటి పౌర సేవలకు అంకితమై, అన్నదాతలకు, ప్రకృతి పరిరక్షకులకు నేస్తమైంది. ఈ విజయాల స్ఫూర్తితో మరింత ఆధునిక పరిజ్ఞానంతో రిశాట్-2బి, రిశాట్-2బిఆర్1 వంటి ఉపగ్రహాలు మన రక్షణ, పర్యవేక్షణ సామర్థ్యాన్ని ఇనుమడింపజేశాయి.

**నవశకపు నేత్రం - రిశాట్-1బి ప్రత్యేకతలు:**
ఈ అద్భుత పరంపరలో మరో కలికితురాయిగా మునుపటి ఉపగ్రహాల అనుభవాన్ని ఆధునిక సాంకేతికతను రంగరించి 'రిశాట్-1బి' రూపుదిద్దుకుంది. ఇది కేవలం ఒక ఉపగ్రహం కాదు, అంతరిక్షంలో మన జాతికి అదనపు నేత్రం. దీనిలో అమర్చిన అత్యాధునిక సి-బ్యాండ్ సింథటిక్ అపెర్చర్ రాడార్ దీని ప్రత్యేకత. ఈ రాడార్‌కు ఒక విశిష్ట శక్తి ఉంది - అది పగలు-రాత్రి, ఎండా-వాన, మంచు-పొగమంచు తేడా లేకుండా భూమిని అత్యంత స్పష్టంగా చూడగలదు. ఒకప్పుడు సైనికుడు సరిహద్దులో చిన్న కదలికను పసిగట్టాలన్నా, విపత్తు సమయంలో సహాయక బృందం మారుమూల గ్రామానికి దారి కనుక్కోవాలన్నా ఎన్నో సవాళ్లు. కానీ రిశాట్-1బి తన ఐదు విభిన్న ఇమేజింగ్ మోడ్‌లతో ఈ సవాళ్లను అధిగమించనుంది. ఒకవైపు అత్యంత సూక్ష్మమైన వస్తువులను కూడా గుర్తించగల 'సూపర్ ఫైన్' చిత్రాలను అందిస్తూనే మరోవైపు విశాలమైన ప్రాంతాలను వేగంగా స్కాన్ చేసి పరిస్థితిని అంచనా వేయగలదు. సుమారు 1710 కిలోల బరువుతో భూమికి 529 కిలోమీటర్ల ఎత్తులో తన కక్ష్యలో పరిభ్రమిస్తూ, నిరంతరాయంగా మన భూభాగాన్ని కాపలా కాయనుంది.

**జాతికి అండ - బహుముఖ ప్రయోజనాలు:**
రిశాట్-1బి కేవలం ఒక సాంకేతిక అద్భుతమే కాదు, అది మన జాతి ప్రగతికి, భద్రతకు ఒక రక్షా కవచం. దేశ రక్షణలో అభేద్యమైన కోటగా ఉండబోతుంది. మన సరిహద్దుల వెంబడి జరిగే అనుమానాస్పద కదలికలను, శత్రువుల కుయుక్తులను ఇది క్షణాల్లో పసిగట్టగలదు. ఉగ్రవాద శిబిరాల పై డేగ కన్ను వేసి, మన భద్రతా దళాలకు అమూల్యమైన సమాచారాన్ని అందించి, వారి ప్రాణాలను కాపాడటంలో సహాయపడు తుంది. సముద్ర తీరంలో అక్రమ చొరబాట్లను, స్మగ్లింగ్‌ను అరికట్టడంలో దీని పాత్ర కీలకం. విపత్తుల సమయంలో ఆపద్బాంధవుడు అవుతుంది. వరదలు ముంచెత్తినప్పుడు, తుఫానులు విరుచుకుపడినప్పుడు, కొండచరియ లు విరిగిపడినప్పుడు, దట్టమైన మేఘాల చాటున ఏం జరుగుతుందో తెలియక సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుంది. అప్పుడు రిశాట్-1బి తన రాడార్ చూపుతో ఆ చీకట్లను చీల్చి ప్రభావిత ప్రాంతాలను స్పష్టంగా చూపిస్తుంది. ఎక్కడ ఎంత నష్టం జరిగిందో ఎక్కడ ప్రజలు చిక్కుకుపోయారో కచ్చితంగా చెప్పి, సహాయక బృందాలు వేగంగా స్పందించడానికి మార్గం సుగమం చేస్తుంది. వ్యవసాయంలో కూడా రిశాట్-1బిది కీలక పాత్ర. ఏ పంట ఎంత విస్తీర్ణంలో ఉందో, పంటల ఆరోగ్యం ఎలా ఉందో, భూమిలో తేమ శాతం ఎంత ఉందో ఇది కచ్చితంగా అంచనా వేస్తుంది. దీనివల్ల ప్రభుత్వాలు ఆహార భద్రతకు ప్రణాళికలు రచించుకోవచ్చు, రైతులకు సరైన సలహాలు అందించి, అధిక దిగుబడులు సాధించడానికి తోడ్పడవచ్చు. ఈ విధంగా అన్నదాతకు ఆప్తమిత్రుడు కాబోతుంది. ప్రకృతి పరిరక్షణలో భాగస్వామిగా అడవుల నరికివేతను, కార్చిచ్చులను పసిగట్టడంలో మన అటవీ సంపదను కాపాడుకోవడంలో ఇది సహాయపడుతుంది. పట్టణ ప్రణాళికలో, జలవనరుల నిర్వహణలో దీని సేవలు అమూల్యం.

**అంతరిక్షంలో అకుంఠిత నేత్రం:**
రిశాట్-1బి ప్రయోగం కేవలం ఒక సాంకేతిక విజయం మాత్రమే కాదు. అది స్వావలంబన దిశగా భారతదేశం వేస్తున్న మరో దృఢమైన అడుగు. మన శాస్త్రవేత్తల ప్రతిభకు, మన దేశపు ఆకాంక్షలకు అది నిదర్శనం. అంతరిక్షంలో మన అకుంఠిత నేత్రంగా మారి, ఈ దేశాన్ని సదా కాపాడుతూ, ప్రగతి పథంలో నడిపించాలని ఆశిద్దాం. ఈ ప్రస్థానం, భావి తరాలకు స్ఫూర్తి నిస్తూ భారతదేశ ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేయడం ఖాయం. జై భారత్ !



జనక మోహన
రావు దుంగ
ఫోన్: 8247045230



## ఎవరి యుద్ధం?

అంతా శ్మశాన వైరాగ్యం
అంతా విధ్వంసం
ఇప్పుడు యుద్ధం బాణంతో కాదు డ్రోనులతో
బాంబుల వర్షం
ఇది ఒక చోట పడితే మనిషి మాను చెట్టు
చేమ అంతా భూస్థాపితమే
మానవ అభివృద్ధి గాల్లో
కలిసి పోతుంది

తల దాచుకునే నీడ లేకుండా పోతుంది
తిండి గింజల పాత్రలు రోదిస్తున్నాయి
ఇంటి పైకప్పు లేక విరిగిన గోడలు
విలపిస్తున్నాయి
తల్లి పైట చెంగులో ఎన్ని వేల నదులు
ప్రవహిస్తున్నాయి
ఎంత వెదికినా దొరకని బిడ్డ ఆచూకీ తెలీక ఆ
ప్రాంతాన్ని కలచి వేస్తుంది
ఆ ప్రాంతాన్ని చూస్తే తెలుస్తుంది
ఎన్ని దుఃఖ నదులు ఆ చుట్టుపక్కల
ప్రవహించాయో!

యుద్ధం నిజంగానే ఉగ్రవాదాన్ని అంతం
చేసిందా?
యుద్ధం నిజంగానే సమస్య ని పూర్తిగా
తుడిచేసిందా?
మరో తల్లి కడుపు తీపి కాల్చదని నమ్మించ
గలదా?
పిల్లల మానసిక స్థితి సహజంగా మార్చ
గలదా?

ఈ యుద్ధం ఎవరి యుద్ధం?
ఎవరి కోసం జరిగిన యుద్ధం?

యుద్ధం ఎవరి దాహాన్ని తీర్చడానికో?
ఎవరి ఆకలిని తీర్చడానికో?
ఇప్పుడు తెలియాలి

సర్వమంగళ
కోల్కతా, 8961626848

## భారతీయ సింధూరం

దేశ రక్షకులకు అది ఆపరేషన్ సింధూరం
దేశ ప్రజలకు అది భారతీయ సింధూరం
వారు ఎవరైనా - ఎంతటి వారైనా
మా దేశం జోలికొస్తే - మా ఆడపడుచుల
జోలికొస్తే
వీరతిలక విప్లవం తప్పదు
వీరోచిత సంగ్రామం తప్పదు
మారని దుండగులారా
నీచ ఉగ్రవాదులారా
తస్మాత్ జాగ్రత్త !
ఇక్కడ ఉన్నది విశ్వశాంతి కోరే
దేశమే అయ్యుండొచ్చు కాని
సమయం సందర్భం వస్తే



ఎదురుదాడి సమాధానమూ తెలుసు
ఆ సమాధానం అగ్నిగోళం వలె మండుతుంది
ఆ సమాధానం ఎర్రసంద్రం వలె పారుతుంది
ఆ సమాధానం వదలని మృత్యువై
వెంటాడుతుంది

కోటం త్రిశూల్
8523005678

## శాంతి చింతన



ముష్కరదాడి
మతఛాందస్స క్రీడ
దుఃఖం లో దేశం
తెచ్చింది యుద్ధం
మతపిచ్చి ముసలం
నేరము శిక్ష
సాటి మనిషి
నిరాయుధ విహారి
రాక్షస దాడి
పాప చింతన
పరమత సహనం
ఉంటెనే మతం
నియంత అంతం
విశ్వజన సమ్మతం
ప్రేమే జీవితం

రేడియమ్
9291527757

# మెరిసే డ్రెస్ కోడ్‌లోనే మెసేజ్



మన భారత దేశం క్రమశిక్షణ, సంఘటిత వ్యవస్థలకు ప్రతీక. అవతలి వైపు, పాకిస్తాన్‌లో అస్తవ్యస్తత, గందరగోళం, ఆటవిక స్వభావం కనిపిస్తాయి. ఆ దేశ ప్రధానమంత్రి ఎక్కడున్నాడో ఎవరికీ తెలియదు. వారి సైన్యాధిపతి స్థితి ఏమిటో స్పష్టత లేదు. కానీ, మన దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కే త్రిపాఠిలతో కూడిన నాయకత్వం నిరంతరం సమీక్షలు జరుపుతూ, దేశ భద్రతను కాపాడుతోంది. ఈ దృశ్యాలను మన దేశ ప్రజలతో పాటు ప్రపంచం గమనిస్తోంది. పాకిస్తాన్ కూడా ఈ సందేశాన్ని చూడకుండా ఉండలేదని అనుకోలేం.



విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి మన సైన్యం చేపట్టిన కార్యకలాపాలను అధికారికంగా వివరిస్తూ, భారత్ యొక్క స్పష్టమైన, నిర్మాణాత్మక విధానాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. మన దేశ వ్యవస్థ ఇంతటి పరిపూర్ణతతో పనిచేస్తుంటే, పాకిస్తాన్ వ్యవస్థ మాత్రం అగాధంలో కూరుకుపోయింది. వారి సైన్యం అస్తవ్యస్తం, ఉగ్రవాదులతో సంబంధాలు కలిగి, ఎటువంటి ప్రమాణాలు లేని దిక్కుమాలిన స్థితిలో ఉంది. పాకిస్తాన్ పాలకులు నామమాత్రంగా ఉంటూ, ఉగ్రవాదులకు, సైన్యానికి భారీగా నిధులు కేటాయిస్తూ, సామాన్య ప్రజల జీవనోపాధిని దెబ్బతీస్తున్నారు.

ఏప్రిల్ 22, 2025న పహల్గామ్‌లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు 26 మంది పర్యాటకులను ఊచకోత చేసిన దారుణ ఘటనకు భారత్ గట్టి జవాబు ఇచ్చింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో మే 7, 2025న చేపట్టిన ఈ ఆపరేషన్‌లో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (%ౖశీఖ%)లోని 9 ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశారు. 25 నిమిషాల పాటు జరిగిన ఈ ఖచ్చితమైన దాడిలో 24 క్షిపణులతో ఉగ్రవాద స్థావరాలను, శిక్షణ కేంద్రాలను నాశనం చేశారు. ఈ దాడిలో 100 మంది ఉగ్రవాదులు, వారిలో లష్కర్-ఎ-తోయిబా, జైష్-ఎ-మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ నాయకులతో పాటు మసూద్ అజహర్ బంధువులు కూడా హతమయ్యారు. ఈ ఆపరేషన్ కేవలం సైనిక దాడి మాత్రమే కాదు, భారత రాజకీయ, సామాజిక, వ్యూహాత్మక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పే సందేశం.

మే 7న విక్రమ్ మిస్రి, ఆర్మీ లెఫ్టినెంట్ కల్నల్ సోఫియా ఖురేషి, వాయుసేన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్లు జరిపిన మీడియా సమావేశం ప్రతి భారతీయుడి గుండెలో గర్వాన్ని నింపింది. వారు తమ ఫార్మల్ యూనిఫాంలలో, అత్యాధునిక సాంకేతికతతో పౌరులకు హాని లేకుండా ఉగ్రవాద స్థావరాలను ఎలా ధ్వంసం చేశారో వివరించారు. ఈ సమావేశం భారత్ యొక్క క్రమశిక్షణ, వృత్తిపరమైన విధానాన్ని ప్రతిబింబించింది, ఇది పాకిస్తాన్ యొక్క అస్తవ్యస్త వ్యవస్థకు పూర్తి విరుద్ధం.

పాకిస్తాన్ ఈ దాడికి ప్రతీకారంగా మే 10న డ్రోన్, క్షిపణి దాడులకు ప్రయత్నించింది, కానీ భారత్ యొక్క సమీకృత వాయు రక్షణ వ్యవస్థ వాటిని సమర్థవంతంగా అడ్డుకుంది. ఈ విఫల ప్రయత్నాలు పాకిస్తాన్ సైన్యం యొక్క అసమర్థతను మరోసారి బహిర్గతం చేశాయి. అదే రోజు, మరో మీడియా సమావేశంలో భారత అధికారులు మెరిసే గంభీరమైన డ్రెస్ కోడ్లో, అంటే ఫార్మల్ యూనిఫాంలకు బదులు ఏకరూప పోరాట దుస్తులు ధరించి, పాకిస్తాన్‌కు స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ యూనిఫాంలు భారత్ యొక్క యుద్ధ సన్నద్ధతను, తదుపరి చర్యల తీవ్రతను సూచించాయి. ఆపరేషన్ సిందూర్ 2.0 యొక్క ఉద్విగ్నతను ఈ గంభీరమైన దుస్తులు ప్రపంచానికి సిగ్నల్‌గా చేర్చాయి.

సిందూర్ అనే పేరును స్వయంగా ప్రధానమంత్రి మోదీ ఎంచుకోవడం సాంస్కృతిక, సామాజిక సందేశాన్ని కలిగి ఉంది. ఇది మానవత్వం, వీరత్వాన్ని సూచిస్తూ, పాకిస్తాన్‌కు హెచ్చరికగా నిలిచింది. భారత్ యొక్క రాజకీయ ఐక్యత, అన్ని పార్టీల సమావేశాలు, కేబినెట్ బ్రీఫింగ్‌లు దేశం యొక్క పారదర్శకతను చాటాయి. ఇది పాకిస్తాన్ యొక్క అస్పష్ట, అసమర్థ విధానాలకు పూర్తి విరుద్ధం. ఈ ఆపరేషన్, దాని విజయం, భారత నాయకత్వం యొక్క క్రమశిక్షణ, పోరాట దుస్తులలో అధికారుల సందేశయ ఇవన్నీ భారతీయులలో జాతీయ గర్వాన్ని రగిలించాయి. పాకిస్తాన్ మాత్రం ఉగ్రవాదాన్ని కట్టడి చేయలేక, సైన్యం ఉగ్రవాదులతో కుమ్మక్కై, అంతర్జాతీయంగా ఒంటరిగా, అసమర్థంగా మిగిలింది.

ఇల్లెందుల దుర్గాప్రసాద్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు
హైదరాబాద్ 9440850384

# మదినీదోచే కవన చంద్రికలు

## యేచెన్ చంద్రశేఖర్ రచనలో రసానందం

సంగీతానికి స్వర్గాన్ని భువికి చేర్చే శక్తి ఉందని నానుడి, ఆంగ్ల రచయిత ఎమిల్ లుడ్విగ్ మాటల్లో, భూలోక వాసులను స్వర్గంలో విహరింపజేసే శక్తి సంగీతానికి ఉంది. ఈ నిజం సంగీత ప్రియులకు తెలుసు. అదే విధంగా, **కవిత్వం** కూడా అలాంటి అలౌకిక శక్తిని కలిగి ఉందని కవితా ప్రియులకు మాత్రమే తెలుస్తుంది. ప్రతి కవితకు ఆ శక్తి ఉండకపోవచ్చు, కానీ పాఠకుల హృదయాలను దోచుకునే కవిత్వం ఖచ్చితంగా ఆ గుణాన్ని కలిగి ఉంటుంది. భావాత్మక కవిత్వం చదివేటప్పుడు పాఠకుడు తనకు తెలియకుండానే అందులో లీనమై, **రసానందం** అనే అలౌకిక స్థితిని పొందుతాడు. సంగీతంలాగే, కవిత్వం కూడా పాఠకులను స్వర్గంలో విహరింపజేసే శక్తిని కలిగి ఉందనడం అతిశయోక్తి కాదు.

కవిత్వం పాఠకుని మనస్సులోని అస్పష్టతను తొలగించి, స్పష్టతను తీసుకొచ్చేలా ఉండాలి. అలాంటి కవిత్వం జన్మించాలంటే, కవి మనసులో **క్షీరసాగర మథనం**లా భావమథనం జరగాలి. శ్రీశ్రీ గారు చెప్పినట్లు, కవితా వస్తువు ఏదైనా, అమ్మ జోలపాట పాడితే చంటిపాప నిద్రలోకి జారినట్లు, పాఠకుడు కవిత్వాన్ని తనివితీరా ఆస్వాదించేలా కవి ప్రతిభ ఉండాలి. ఇటీవలి కాలంలో అలాంటి కవిత్వం రాసే కవులు అరుదుగా కనిపిస్తున్నారు. వేలకొద్దీ కవితా సంపుటులు వెలువడుతున్నప్పటికీ, కొన్ని మాత్రమే పాఠకుల హృదయాలను ఆకర్షిస్తున్నాయి. కవిత్వం పట్ల రసజ్ఞత కలగాలంటే, కవి సందర్భానుసారంగా కథావస్తువును కళ్లకు కట్టేలా, మనసును రంజింపజేసేలా చిత్రించాలి. అప్పుడే కవి పాఠకుల హృదయాల్లో చోటు సంపాదించగలడు.

ఇటీవల **మహతీ సాహితీ కవిసంగమం**, కరీంనగర్ ధనుర్మాస కవితోత్సవం 2024-25 సందర్భంగా, వైవిధ్య వ్యాస రచయిత యేచెన్ చంద్రశేఖర్ రచించిన "కవన చంద్రికలు" పుస్తకం ఈ కోవకు చెందిన అద్భుత రచన. ఈ సంపుటిలోని కవితలు అమ్మ జోలపాటలా మృదుమధురంగా, పాఠకులను మంత్రముగ్ధులను చేస్తాయి. చందమామను చూపిస్తూ చంటిపిల్లలకు అన్నం తినిపించే అమ్మలా, చంద్రశేఖర్ తన కవిత్వంతో పాఠకుల మనసులను ఆకర్షిస్తారు. ఈ పుస్తకం రెండు భాగాలుగా విభజించబడింది: "జీవన సౌరభాలు", "స్వాతంత్ర్య సమరయోధులు". "జీవన సౌరభాలు"లోని"సకల సౌభాగ్యాల పరమావధి కన్నతల్లి" కవితలో, "అడగకుండా బిడ్డ ఆకలిని తెలుసుకునేది తల్లి.. బిడ్డ ఆకలి తీర్చడానికి పస్తులుండేది తల్లి" అని, తల్లి ప్రేమ యొక్క అనన్య సత్యాన్ని అందమైన పదాలతో చిత్రించారు. ఈ కవిత చదివిన ప్రతి పాఠకుడి మనసులో తల్లిపై మమకారం ఉప్పొంగుతుంది. "సుఖం మరిగిన మనిషి" కవితలో, ఆధునిక జీవనశైలిలో మనిషి యాంత్రికంగా మారుతూ, సుఖాలకు అలవాటుపడి రోగాల పాలవుతున్నాడని వాపోతారు. "కాయకష్టం మరిచాడు మనిషి.. సోమరిగా మారిపోయాడు మనిషి" అనే పంక్తులు నేటి సమాజానికి అద్దం పడతాయి. సమాజంలో మార్పు రావాలి, కానీ అది మనిషి పతనానికి కాక, అభివృద్ధికి దోహదపడాలని కవి సూచిస్తారు.

"ఛిద్రమవుతున్న బతుకు చిత్రం" కవితలో, కరోనా నేపథ్యంలో బడుగు జీవుల కష్టాలను కళ్లకు కట్టినట్లు చిత్రిస్తూ, "ఛిద్రమవుతున్నాయి బడుగుల బతుకులు.. మానలేదింకా కరోనా రేపిన గాయాలు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాశాన్నంటే ధరలు, అరకొర సంపాదనతో జీవనం సాగిస్తున్న సామాన్యుల బాధను స్పష్టంగా ఆవిష్కరించారు. "స్నేహం" కవితలో, "అవసరానికి ఆదుకునే ఆపన్న హస్తమే స్నేహం.. చెమర్చిన కన్నులలో చెదిరిపోని జ్ఞాపకమే స్నేహం" అని, స్నేహం యొక్క గొప్పతనాన్ని వివరిస్తారు. స్నేహానికి కుల, మత, ఎల్లలు లేవని, అది జీవితంలో అత్యంత విలువైన సంపద అని కవి స్పష్టం చేశారు. రెండవ భాగం, "స్వాతంత్ర్య సమరయోధులు", 37 కవితలతో చరిత్ర పుటల్లో మరుగున పడిన స్వాతంత్ర్య సమరయోధుల గాథలను ఆవిష్కరిస్తుంది. ఈ తరం వారికి తెలియని అనేక మహనీయుల త్యాగాలను, వారి స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా కవి క్లుప్తంగా, శక్తివంతంగా చిత్రించారు. "కవన చంద్రికలు"లోని 49 కవితలు సరళమైన తెలుగు భాషలో, సామాన్య పాఠకులకు సైతం కవిత్వం పట్ల అనురక్తిని కలిగిస్తాయి. ప్రతి కవిత పాఠకుని భావుకతకు గురిచేస్తూ, కవిత్వం రాయాలనే ఉద్విగ్నతను రేకెత్తిస్తుంది. యేచెన్ చంద్రశేఖర్ రచనాశైలి, ప్రాసతో కూడిన పదాల పొందిక, పాఠకులను మంత్రముగ్ధులను చేస్తుంది. ఈ పుస్తకం చదివిన ప్రతి పాఠకుడు తన హృదయంలోని భావాలకు కలం ద్వారా రూపం ఇవ్వాలనే ప్రేరణ పొందుతాడు.

**కవన చంద్రికలు** సమాజాభివృద్ధికి ఉపయోగపడే కవిత్వంతో, యేచెన్ చంద్రశేఖర్ కలం నుండి మరిన్ని రచనలు జాలువారాలని పాఠకుడిగా నా ఆకాంక్ష.

వ్యాస రచయిత: కోట దామోదర్
మొబైల్ 9391480475

# హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు

- వెయ్యి రూపాయల జరిమానా
- వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి వెల్లడి

**వికారాబాద్ జిల్లా బ్యూరో, మే 11 (జనం సాక్షి) :** ఒక హత్యా కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడినట్లు జిల్లా ఎస్పీ.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు 2015 ఏప్రిల్ రెండో తేదీన వికారాబాద్ జిల్లా యాలాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా నేరంలో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు మరియు ఒక్కొక్కరికి 1000 (ఒక వెయ్యి రూపాయలు) జరిమానా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీ డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి విధించినట్లు తెలియజేశారు. తీర్పుకు సంభందించిన వివరాలను జిల్లా ఎస్పీ.నారాయణ రెడ్డి తెలిపారు.ఫిర్యాదుదారుడు హరిలాల్, 2013 బ్యాచ్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్. అతను నవంబర్ 2013 లో కోడంగల్ పోలీస్ స్టేషన్, నందు పని చేసే సమయం లో 2015 ఏప్రిల్ 2న కోడంగల్ ఎస్.ఐ ఆదేశానుసారం ఎర్రన్ పల్లి గ్రామంలో అనుమానితుడు దోమ బుగ్గప్ప ఎర్రన్ పల్లి గ్రామం, కోడంగల్ మండలం) అదే గ్రామానికి చెందిన రాములు గౌడ్ కుమారుడైన రవీందర్ గౌడ్‌ను చంపుతానని బెదిరించాడని ఫిర్యాదు రాగ విచారించడానికి హరిలాల్ ఎర్రన్ పల్లి గ్రామానికి తన మోటార్ సైకిల్ నెంబర్ పై వెళ్ళాడు. అక్కడ గ్రామ పంచాయతీ వద్ద రాములు గౌడ్, రాములు గౌడ్ తమ్ముడు లక్ష్మయ్య గౌడ్, పకీరప్ప ఉప సర్పంచ్ నర్సప్పతో పాటు మరికొంతమంది గుమిగూడి ఉండగా, హరిలాల్ బుగ్గప్ప గురించి అడిగాడు. వారు తిమ్మాయిపల్లి గేటు వద్ద గల దర్గా దగ్గర ఉన్నాడని చెప్పడంతో, హరిలాల్ వెంటనే తన మోటార్ సైకిల్‌పై దర్గాకు వెళ్ళాడు. అక్కడ బుగ్గప్ప కనిపించగానే, అతనిపై రాములు గౌడ్ ఫిర్యాదు చేశాడని చెప్పి, అతన్ని తన మోటార్ సైకిల్‌పై కూర్చోబెట్టుకుని కోడంగల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళుతుండగా, జుంటుపల్లి గేటు దాటిన తర్వాత మధ్యాహ్నం సుమారు 03:30 గంటల సమయంలో, రాములు గౌడ్, రాములు గౌడ్ తమ్ముడు, పకీరప్ప ఉప సర్పంచ్ నర్సప్పతో పాటు మరో ఇద్దరు రెండు మోటార్ సైకిళ్లపై ఒక స్కూటర్‌పై



హఠాత్తుగా వచ్చి హరిలాల్‌ను అడ్డుకున్నారు. హరిలాల్ కొద్దిగా బైక్‌ను ఆపగానే, రాములు గౌడ్ వెనుక కూర్చున్న బుగ్గప్ప చొక్కా కాలర్ పట్టుకుని కిందకు లాగాడు. వెంటనే ఇద్దరూ మోటార్ సైకిల్ నుండి కింద పడిపోయారు. రాములు గౌడ్‌తో పాటు ఉన్న మిగతా ఐదుగురు గుంపుగా చేరి బుగ్గప్పపై దాడి చేస్తుండగా, హరిలాల్ వారిని విడిపించడానికి ప్రయత్నించాడు. అప్పుడు రాములు గౌడ్ తన వెంట తెచ్చుకున్న వేట కొడవలితో బుగ్గప్ప తలపై బలంగా నరికాడు. బుగ్గప్ప రోడ్డుపై పడిపోగానే, రాములు గౌడ్ తమ్ముడు (లక్ష్మయ్య గౌడ్) తన అన్న దగ్గర నుండి వేట కొడవలిని తీసుకుని బుగ్గప్ప తల ఇతర శరీర భాగాలపై నరికాడు. మిగిలిన వారు బుగ్గప్పపై పడి చేతులతో కొడుతూ, కాళ్ళతో ఇష్టం వచ్చినట్లు తన్నారు. ఆ దెబ్బలకు బుగ్గప్ప అక్కడికక్కడే మరణించాడు.

అనంతరం వారు తమ మోటార్ సైకిళ్లపై ఎర్రన్ పల్లి గ్రామం వైపు పారిపోయారు. వెంటనే హరిలాల్ ఈ విషయాన్ని తన ఎస్సై కి ఫోన్ ద్వారా తెలియజేశాడు. నిందితులను చూస్తే గుర్తు పట్టగలనని హరిలాల్ యాలాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.వెంటనే యాలాల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 52/2015 సెక్షన్, 302, 353 రెడ్ విత్3 సెక్షన్ల క్రింద అప్పటి యాలాల్ ఎస్ఐ రవి కుమార్ కేసు నమోదు చేయగా, అప్పటి కరణ్‌కోట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. శివ శంకర్ కేసును దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. వాదోపవాదనలు విన్న డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీ డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి తీర్పు చెప్పినట్లు తెలియజేశారు. నిందితులు ఏ1) ఈడిగి రాములు గౌడ్ ఏ2) ఈడిగి లక్ష్మయ్య గౌడ్‌లకు జీవిత ఖైదు మరియు ఒక్కొక్కరికి 1000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినారు అని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నారాయణ గౌడ్, వి. రవి కుమార్, సుధాకర్ రెడ్డి లకు, దర్యాప్తు అధికారులు అప్పటి యాలాల్ ఎస్సై రవికుమార్, అప్పటి కరణ్‌కోట్ ఇన్స్పెక్టర్ కె. శివ శంకర్, ప్రస్తుత కరణ్‌కోట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నగేష్, యాలాల్ ఎస్సై గిరన్న, సిడిఓ జి. శ్రీశైలం, ఎం. శ్రీనివాస్, బ్రీఫింగ్ అధికారులు బి. వీరన్న గార్లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# సంక్షేమ సంఘాలు అభివృద్ధికి తోడ్పడాలి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్, మే 12 (జనం సాక్షి) :** కాలనీల సంక్షేమ సంఘాలు అభివృద్ధి లో తమ వంతు పాత్ర పోషించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. సోమవారం షాపూర్ నగర్ లైట్ కౌంటింగ్ అపార్ట్మెంట్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ సంఘం నాయకులు సమస్యల పరిష్కారంలో ముందు ఉండాలన్నారు. మౌలిక సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు. అనంతరం నూతన సంక్షేమ సంఘం సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు మహ్మద్ సిద్ధిక్, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ పిల్లి శంకర్, కోశాధికారి నరేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు కృష్ణ, రషీదుల్లా ఖాన్, సతీష్, రవీంద్రనాథ్, నాగ తేజ, ఎమ్మెస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో అధికారికి ప్రజల సత్కారం

**హైదరాబాద్, మే 12 (జనంసాక్షి) :** ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి సమస్య పరిష్కరించిన హైడ్రా అధికారిని.. అదే ప్రజావాణిలో ప్రజలు సత్కరించారు. మిఠాయి తినిపించి.. కమిషనర్ ఏవీ రంగనాథ్ చేతుల మీదుగా ఇన్‌స్పెక్టర్ తిరుమలేష్‌ను సన్మానించారు. వేలాది మంది నివాసితులకు మీ అధికారులు దారి



చూపారంటూ హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌తో సంతోషం పంచుకున్నారు. రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ దగ్గర మధుబన్ కాలనీకి అనుకుని ఉన్న ఇందిరాగాంధీ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో మొత్తం 800ల ప్లాట్లున్నాయి. కాటేదాన్ నుంచి శ్రీరాం కాలనీకి వెళ్లే ప్రధాన 60 అడుగుల రహదారిని కలిపే 20 అడుగుల రహదారికి అడ్డంగా నిర్మించిన గోడలను ఈ నెల 6వ తేదీన హైడ్రా తొలగించింది. దీంతో ఇందిరాగాంధీ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీతో పాటు శ్రీరాంనగర్ కాలనీ వాళ్లకు కూడా దగ్గర దారి దొరికిందని అక్కడి నివాసితులు సంతోషం వ్యక్తం చేశారు. లేదంటే 4 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వచ్చేదని..చెబుతూ ఫిర్యాదు అందిన వెంటనే సమస్య పరిష్కరించిన హైడ్రా అధికారులను నివాసితులు అభినందించారు.

# ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టు పార్టీ

**కుత్బుల్లాపూర్, మే 12 (జనం సాక్షి) :** పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ బీరప్ప నగర్, లెనిన్ నగర్ శాఖల మహాసభలు కార్యదర్శి హరినాథ్ రావు, సాయిలు అధ్యక్షతన జగద్గిరిగుట్టలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ మూడు సంవత్సరాలకు ఒకసారి మహాసభ నిర్వహించి నాయకత్వాన్ని ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ అధికారంలో లేనప్పటికీ పేద ప్రజల పక్షాన నిలబడి ఇల్లు లేని నిరుపేద ప్రజలకు లక్షల ఎకరాలను పంచిన చరిత్ర తమ పార్టీ దే అన్నారు. యువకులు మతోన్మాద రాజకీయ ఉచ్చులో పడొద్దని సూచించారు. ఈ




కార్యక్రమంలో మహిళ సమితి జిల్లా అధ్యక్షురాలు హైమావతి, నియోజకవర్గ కోశాధికారి సదానంద, దక్షిణామూర్తి, శ్రీనివాస్, లక్ష్మి, కమలమ్మ, వీరస్వామి, రామ్ రెడ్డి, జంబు, మోహన్, సంపత్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# నర్స్ వృత్తి ఎంతో పవిత్రమైనది

**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 12 (జనం సాక్షి) :** నర్స్ వృత్తి ఎంతో పవిత్రమైనదని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ కిషన్ తెలిపారు. సోమవారం అంతర్జాతీయ నర్సింగ్ ఆఫీసర్స్ దినోత్సవ సందర్భంగా నారాయణపేట గవర్నమెంట్



జనరల్ హాస్పిటల్ నందు నర్సింగ్ ఆఫీసర్ నర్సెస్ డే ని.ఘనంగా జరుపుకున్నారు.దీనికి ముఖ్య అతిథి హాస్పిటల్ సూపరిండెంట్, ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్ నర్సులను ఉద్దేశించి మాట్లాడుతూ నర్సు వృత్తి గౌరవానికి ప్రతీకైనా ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు 1820 మే 12 వ తేదీ. 1854 లో క్రిమియన్ యుద్ధం సందర్భంగా 38 నర్సుల బృందం గాయపడిన సైనికులకు విశిష్ట సేవలు తమ ప్రాణాలు లెక్క చేయక అందించారు. అందుకు ఆ బృంద నాయకురాలు నైటింగేల్ మార్గదర్శకురాలు. నిరంతరం రాత్రి అంతా సేవలు అందించేందుకు దీపం పట్టుకొని తిరిగేది దీంతో ఆమెను లేడీ విత్ ద లాంప్ అని పిలిచేవారు.ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్ 1965 నుంచి ఈ రోజున అంతర్జాతీయ నర్సుల దినోత్సవం గా జరుపుకుంటున్నారు.నైటింగేల్ చేసిన త్యాగపూరితమైన కృషి ఫలితంగా నర్సు వృత్తి కొనసాగడం మే కాదు వైద్య రంగానికి కొత్త వన్నె తెచ్చింది.అందుకు ఇటీవలే నర్సులుగా పిలవబడుతున్న వారిని నర్సింగ్ ఆఫీసర్లుగా ప్రభుత్వం గుర్తించింది.ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో రేయింబవళ్లు రోగులను ప్రమాద బాధితులను కంటికి రెప్పలా కాపాడుతూ వారి బాగోగులు చూస్తున్నది నర్సులు.నర్సులు లేకపోతే హాస్పిటల్ ఉండదు. వైద్యులతో పాటు నర్సులు అందించే సేవలు వెలకట్టలేనిది అందుకే రోగుల పాలిట ప్రత్యక్ష దైవాలు నర్సులు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీర జవాన్లకు ఘన నివాళులు




**హయత్‌నగర్, మే 12 (జనం సాక్షి) :** దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన వీర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ హయత్ నగర్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్, అఖిల పక్షం ఆధ్వర్యంలో వీరమరణం పొందిన మురళి నాయక్, దినేష్ కుమార్, సునీల్ కుమార్, సురేందర్, పవన్, సూరజ్ అనే ఆరుగురు అమర వీరులకు నివాళులర్పిస్తూ హయత్‌నగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి సోమవారం రాత్రి కొవ్వొత్తులు చేతబూని, "అమర జవాన్లకు జోహార్లు" "జవాన్ల త్యాగాలు వృధా పోవు" వంటి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి పరువులు నేతలు, అఖిలపక్ష కమిటీ సభ్యులు, శాంతి కమిటీ సభ్యులు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణలో సైనికుల పాత్రను కొనియాడుతూ, వారి నిస్వార్థ సేవకు యావత్ దేశం రుణపడి ఉంటుందని వారు పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి, సరిహద్దుల్లో రాత్రింబవళ్ళు విధులు నిర్వర్తిస్తున్న సైనికుల సేవలను వారు కొనియాడారు. పాకిస్తాన్ కాల్పుల్లో అమరులైన జవాన్ల త్యాగాలు మరువలేనివని, వారి స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని వారు అన్నారు. ఎమ్మార్వో ఆఫీస్ గ్రౌండ్ లో అమర వీరులకు రెండు నిమిషాల మౌనం పాటించి, వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, శాంతి కమిటీ సభ్యులు, మేధావులు, విద్యావంతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ జోన్‌లో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్



**హైదరాబాద్ సిటీ, మే 12 (జనంసాక్షి) :** సికింద్రాబాద్ జోన్ లో పలు ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సోమవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తార్నాక, చిలకలగూడ, పాటి గడ్డ, రసూల్‌పుర, ప్రకాశ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ప్రతిపాదిత అభివృద్ధి పనులను పరిశీలించారు. తార్నాక జంక్షన్ ఐల్యాండ్ నిర్మాణ పనులతో పాటు గ్రీనరీ ఇంప్రూవ్మెంట్ పనులను, చిలకలగూడ హెచ్ సి ఐ టి ఐ - ఆర్‌యూబి ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. సి అండ్ డి వేస్ట్ తరలించని వారికి జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు.ఏఓసి - హెచ్ సి ఐ టి ఐ ప్రతిపాదిత రోడ్డును తనిఖీ చేశారు. రసూల్‌పురా హెచ్‌సిఐటిఐ ఫ్లైఓవర్ ప్రతిపాదిత స్థలాన్ని, అలైన్‌మెంట్ పనులను, పాటిగడ్డ ఆర్ ఓ బి (రైల్వే ఓవర్ బ్రిడ్జి) హెచ్ సి ఐ టి ఐ ఫ్లైఓవర్ రోడ్డు విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను పరిశీలించారు. ప్రకాశ్‌నగర్ ఐ ఓ సి బంక్, హెచ్ పి ఎస్ సమీపంలోని వాటర్ లాగింగ్ పాయింట్లను పరిశీలించి, తక్షణమే పూడికతీత పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఆస్తిపన్నుకు సంబంధించి ఫీల్డ్ డేటా,జిఐఎస్ డేటా, స్కెచ్ ఆధారంగా పూర్తి స్థాయి నివేదికను ఒక వారం లోగా అందించాలని జోనల్, డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్‌లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్తూపం కోసం స్థల పరిశీలన చేసిన కలెక్టర్

**మెదక్ జిల్లా బ్యూరో, మే 12 (జనం సాక్షి) :** అమరవీరుల స్తూపం నిర్మాణం కొరకు జిల్లా కేంద్రంలో స్థల పరిశీలన చేయడం జరిగిందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్థూపం నిర్మాణం కొరకు.టీచర్స్ కాలనీ 145 సర్వే నెంబర్ , హవేలీ ఘన్పూర్ మండలం ఔరంగాబాద్ 77 సర్వేనెంబర్ గల ప్రభుత్వ స్థలాలను. హవేలీఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుక, మెదక్ డిప్యూటీ తాసిల్దార్ మహేందర్, ఆర్ ఐ లక్ష్మణ్ సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్. పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూతెలంగాణ కోసం జరిగిన పోరాటంలో ప్రాణాలను అర్పించిన అమరవీరుల జ్ఞాపకార్థం వారిని నిత్యం స్మరించుకునేందుకు వీలుగా మెదక్ జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. 145 సర్వేనెంబర్ టీచర్స్ కాలనీ ఏరియాలో గల ప్రభుత్వ స్థలం సంబంధించి పంచాయతీరాజ్ శాఖ



ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఎం చోరీకి ప్రయత్నం

- అలారం మోగడంతో పరార్

**శంషాబాద్, మే 12 (జనంసాక్షి) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి బస్టాండ్ సమీపంలోని సౌత్ ఇండియన్ బ్యాంక్ ఏటీఎం లో గుర్తుతెలియను దుండగుడు చోరికి ప్రయత్నించి



పారిపోయిన సంఘటన ఆర్ జి ఐ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం తెల్లవారుజామున జరిగింది. సౌత్ ఇండియన్ బ్యాంక్ ఎటీఎం లోకి ముఖం కనబడకుండా హెల్మెట్ ధరించి చొరబడ్డ గుర్తుతెలియని దుండగుడు, ఏటీఎం లోపలగల సీసీ కెమెరాల వైర్లను కట్ చేసి లోపలికి వెళ్ళి సమయంలో మిషన్ కి సంబంధించిన అలారం మోగడంతో అక్కడి నుంచి పారిపోయాడు. వెంట తెచ్చుకున్న ఆయుధాలతో ఏటీఎం మిషన్ ను ధ్వంసనికి ప్రయత్నించి ఎంతకి మిషన్ ఓపెన్ కాకపోవడంతో ఏటీఎం మిషన్ స్వల్పంగా డ్యామేజ్ అయింది, ఏటీఎం అల్లారం మోగడంతో పరిపోయిన దుండగుడు. సమాచారం అందుకున్న ఆర్జీఐ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జాతీయ రహదారుల విస్తరణతో జిల్లా అభివృద్ధి

- నేషనల్ హైవే-65 విస్తరణపై సమీక్ష సమావేశం
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**సంగారెడ్డి ప్రతినిధి, మే 12 (జనం సాక్షి) :** జాతీయ రహదారుల విస్తరణతో జిల్లా అభివృద్ధి చెందుతుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ రహదారి 65 విస్తరణ పనులపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ జాతీయ రహదారుల విస్తరణతో జిల్లా అభివృద్ధికి చెందుతుందని అన్నారు. బిహెచ్ఇఎల్ రోడ్ నుంచి పోతారెడ్డిపల్లి వరకు హైవే విస్తరణ పనుల్లో జాప్యం, భూసేకరణ సమస్యలు, విభిన్న శాఖల సమన్వయ లోపాలు వంటి అంశాలపై ఈ సమీక్షలో చర్చ నిర్వహించారు. జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధి బాటలు వేయడం జరుగుతుందని ఎంపీ రఘు నందన్ రావు అన్నారు. జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధికి బాటలు పడతాయని,జిల్లా జాతీయ రహదారుల ఏర్పాటుతో పరిశ్రమలు రావడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. జాతీయ రహదారుల విస్తరణ ద్వారా పారిశ్రామిక అభివృద్ధి, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రయాణ సమయం ఆదా, వాహనాల క్షేమం, తక్కువ సమయంలో సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని తెలిపారు.సమృద్ధిగా నీరు, విద్యుత్ సౌకర్యం, రవాణా సదుపాయం, సరైన సమాచార వ్యవస్థ ఉన్నట్లయితే ఆ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారం ద్వారా ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని,



జాతీయ రహదారుల నిర్మాణంలో అవసరమైన మట్టిని చెరువులు, సాగునీటి ప్రాజెక్టుల నుండి ఉచితంగా తీసుకోవడం ద్వారా ఆయా ప్రాంతాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.పనుల్లో జరిగిన ఆలస్యంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి, త్వరితగతిన రోడ్ విస్తరణ పనులను పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్, ఎన్ హెచ్ ఎ ఐ ఇంజినీర్లు, మెట్రో, విద్యుత్, అగ్నిమాపక, వాటర్ గ్రిడ్, పంచాయతీ రాజ్,రెవెన్యూ, మిషన్ భగీరథ, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం

- ప్రజావాణిలో 73 దరఖాస్తుల స్వీకరణ
- బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి
- కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి, మే 12 (జనం సాక్షి) :** ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ క్రాంతి వల్లూరి తెలిపారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లురెవెన్యూ మాధురి, చంద్రశేఖర్, డిఆర్ఓ పద్మజారాణి, ఇతర అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజలనుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన వినతులకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ప్రజావాణిలో మొత్తం 73 దరఖాస్తులు వచ్చాయని వినతులను సంబంధిత శాఖ అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు. తమ వినతులకు తప్పకుండ పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని అధికారులు ప్రజలకు కలిగించేలా ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్ర స్థాయిలో త్వరగా విచారణ చేసి వివిధ సమస్య ల పైన వచ్చిన వినతులకు పరిష్కారం చూపాలన్నారు.

### బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లా అధికారులు కలెక్టరేట్ కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని కచ్చితంగా అనుసరించాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే అధికారులు సమయపాలన పాటిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని అన్నారు. బయోమెట్రిక్ హాజరు కోసం ఇంకా రిజిస్టర్ చేసుకొని అధికారులు ఎవరైనా ఉంటే త్వరగా రిజిస్టర్ చేసుకోవాలన్నారు. బయోమెట్రిక్ హాజరు అనుసరించకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా అధికారులు రెవిన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ద్వారా ఫిర్యాదుల పరిష్కారం

● జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతం

**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 12 (జనం సాక్షి) :** జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న ఫిర్యాదులను ప్రజావాణి ద్వారా పరిష్కరించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం ఉదయం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది ఫిర్యాదుదారుల యొక్క ఫిర్యాదులను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి వెంటనే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తగిన సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్



స్టేషన్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తదుపరి కేసు విచారించి పరిష్కరించాలని తెలిపారు. భూ తగదాలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పరిష్కరిం చాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే తప్పకుండా రశీదు, ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వాలని పోలీసు అధికారులకు తెలిపారు. ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే అందుకు సంబంధించిన సమాచారాన్ని పిర్యాదుదారులకు తెలియజేయాలని తెలిపారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.

## కన్నుల పండువగా కళ్యాణం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 12 (జనం సాక్షి) :** షోడశబాహు లక్ష్మీనరసింహ శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో సోమవారం కనుల పండుగగా కల్యాణోత్సవం,వైభవంగా మహా రథోత్సవ వేడుకలు జరిగాయి.హరిదాసుల సంకీర్తనల మధ్య వైభవ వేదంగా జరిగాయి.అంతకుముందు జోషి రఘు ప్రేమాచారి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ వేడుకలను కమనీయంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణ మధ్య శాస్త్రబద్ధంగా కళ్యాణం కొనసాగింది.ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల తో పాటు విశేషంగా పంచామృత అభిషేకం, పుష్పార్చన అలంకరణ వసంత పూజ తదితర ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహచారి విద్వాన్ అనిల్ దేశాయి, శ్రీ రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు, శక్తిపీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానంద పురోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది

● జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతం



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 12 (జనం సాక్షి) :** పదోన్నతి ఉద్యోగికి ఉత్సాహంతో పాటు బాధ్యత పెంచుతుందని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు.దామరగిద్ద పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న1990 బ్యాచ్ కి చెందిన బి.సురేష్ ఎఎస్సైగా పదోన్నతి పొందారు. సోమళవారం ఉదయం జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ను ఎస్పీ ప్రధాన కార్యాలయంలో పూల మొక్క అందించిమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఎస్పీ ప్రమోషన్ పొందిన సురేష్ కి ఎ ఎస్సై వన్ స్టార్ లను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదోన్నతి ఎంతో ఉత్సాహానిస్తుందని, దాంతోపాటు బాధ్యతను కూడా పెంచుతుందని తెలిపారు. విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హూల్ హక్ పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను నిర్మూలించాలి

**మల్దకల్, మే 12 (జనంసాక్షి) :** మండలం పరిధిలోని విఠలాపురం గ్రామంలో సోమవారం ఉపాధి కూలీలకు మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం బాల్య వివాహాలను నివారించడం, బాల కార్మికులను నిర్మూలించడం,వివిధ హింసల నుండి పిల్లలను రక్షించడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ మాట్లాడుతూ బాలలందరు శాంతియుతంగా వాతావరణంలో పెరగాలని, చిన్న వయస్సులో పెళ్ళిలు చేయడం చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు,నష్టాలు గురించి అవగాహన కల్పించారు.బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా చేయాలని తల్లితండ్రులకు సూచించారు. బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు పిల్లల పైన ఆధారపడి ఉందని, అందుకు బాలల అభివృద్ధి దేశాభివృద్ధి అని పిల్లలు ఆరోగ్య వంతం గా విద్యాతో పాటుగా ఆటలలో రాణించాలని అన్నారు.



బాలలపై ఏవిధమైన వేధింపులు, అకృత్యాలు, హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత తల్లితండ్రులు మీద ఉందని అన్నారు.బాల్య వివాహాలు, బాల కార్మికులు బాలల పై జరిగే శారీరక, మనషిక, లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైత్యనం అవ్వాలని,ఇట్టి సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్, ఉమెన్ హబ్ చిట్టెమ్మ, చైల్డ్ లైన్ కళావతి,ఫీల్డ్ అసిస్టెంట్ దేవరాజు,ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్లను అందజేసిన తూప్రాన్ సీఐ రంగా కృష్ణ



**తూప్రాన్, మే 12 (జనం సాక్షి) :** తూప్రాన్ మండల పరిధిలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న 11 సెల్ ఫోన్ లను సిఈఐఆర్ అనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వాటిని పట్టుకొని తిరిగి అట్టి ఫోన్లు కోల్పోయిన యజమానులకు అందజేసినట్లు తూప్రాన్ సిఐ రంగా కృష్ణ తెలిపారు. ఈ ఫోన్లను రికవరీ చేయడంలో కీలకపాత్ర వహించిన క్రైమ్ టీం కృష్ణ, దుర్గేష్లను సిఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివానందం పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

● జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి బ్యూరో, మే 12 (జనంసాక్షి) :** విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.పదవ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిల్లలు చిన్న వయసు నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని అందు కోసం తమ శాయశక్తుల కృషి చేయాలని సూచించారు. అందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం చాలా అవసరమని తెలిపారు. పిల్లలు సంస్కారాని పెంపొందించుకుని జీవితంలో చక్కటి స్థానంలో స్థిరపడాలని ఆయన కోరారు. అనంతరం ఇంటర్మీడియట్, పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన సాయి శరణ్య, శ్రీ చరణ్, భార్గవి, అమూల్యశ్రీలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,మారోజు తిరుపతయ్య, యాదగిరి, గౌరవాధ్యక్షులు, బైరోజు చంద్ర శేఖర్, సూర్యనారాయణ,మాజీ కౌన్సిలర్, బ్రహ్మచారి, డా.బి.శ్యాం సుందర్,అరవింద్,ప్రకాష్, రామ్మోహన్, శ్రీనివాసాచారి, శ్రీశైలం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి దేవి ఆలయ పునఃనిర్మాణానికి ప్రత్యేక పూజలు



**బిజినేపల్లి, మే 12 (జనం సాక్షి) :** శిథిలావస్థకు చేరిన యాదవుల ఆరాధ్యదైవం చౌడేశ్వరి దేవి ఆలయ పునః నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ కూచక ళ్ల రాజేష్ రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. యాదవుల ఇష్ట దైవం చౌడేశ్వరి దేవి ఆలయం పునః నిర్మాణానికి అన్ని రకాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలయ నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంబించి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఉంటే ఏరంగంలోనైన విజయం సాధిస్తామని అన్నారు. ఎంతో ప్రాశస్తి కల్గిన అమ్మవారి ఆలయ పునఃనిర్మాణంలో తనను భాగస్వామ్యుడిని చేసిన మండల యాదవ సంఘం కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సహాయ సహాకారాలైన అందించేందుకు సిద్ధంగా ఉన్నానని యాదవులకు ఆయన భరోసా కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, యాదవ సంఘం నాయకులు ఉన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు కళ్యాణలక్ష్మి ఓ వరం



**చిన్నశంకరంపేట, మే 12 (జనం సాక్షి) :** పేదింటి ఆడబిడ్డల కోసం కళ్యాణ్ లక్ష్మి ఓ వరం లాంటిదని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో 17 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ, మెదక్ ప్రజల కోసం తన శాయ శక్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం హాయంలో మెదక్ జిల్లాలోని ఏడుపాయల దేవస్థానం కు మాజీ సీఎం ఏనాడు రాలేదని, ఎన్నికల ముందు 100 కోట్లు ఇస్తామని ప్రకటించాలి తప్ప, తమ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేంత తార వాత సీఎం రేవంత్ రెడ్డిని ఎడపాయల దేవస్థానం కు మెదక్ చర్చికి తీసుకొచ్చినట్లు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రాజిరెడ్డి భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,శివకుమార్, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ జీ వన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసంలో బ్యాంకులది కీలక పాత్ర

● ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్

**మఖ్తల్, మే 12 (జనంసాక్షి) :** రాజీవ్ యువ వికాసంలో బ్యాంకర్లది కీలక పాత్ర ఉంటుందని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. సోమవారం మక్తల్ ఎంపీడీవో కార్యాలయంలో జే. ఎం. యల్. బి. సి. సమావేశానికి హాజరయ్యారు. రాజీవ్ యువ వికాసం పథకం మార్గదర్శకాలను వివరించారు. బ్యాంకు నిబంధనల ప్రకారం అభ్యర్థుల అర్హతను ధ్రువీకరించే డాక్యుమెంటేషన్ పూర్తి చేయాలని 15వ తేది లోపు తాత్కాలిక అర్హత గల అభ్యర్థుల జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రక్రియ కోసం ప్రతి రోజు సంబంధిత ఎంపీడీవోలకు అందించాలని బ్యాంకు మేనేజర్లను కోరారు. ఈ సమావేశంలో ఎల్డిఎం విజయ్ కుమార్, ఈ. డి. ఎస్. సి.




కార్పొరేషన్ అబ్దుల్ ఖలీల్, డీఎండబ్ల్యూఓ రషీద్, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఎం పి. డి. ఓ. రమేష్ కుమార్, ఎస్. బి. ఐ. కన్వీనియర్, బ్యాంకర్లు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

● ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్, మే 12 (జనంసాక్షి) :** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో మక్తల్ పట్టణానికి చెందిన పసుల సుకన్య (20000), కొల్వూర్ మహేశ్వరి (29000), వాణిశ్రీ (22000), షేక్ జహంగీర్ (32000) రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహా నిధి పేదలకు వరం లాంటిదని అన్నారు. నిరుపేద కుటుంబాల తల్లిదండ్రులు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మక్తల్ పట్టణ అధ్యక్షులు పలుకూరి రవికుమార్, డైరెక్టర్స్ ఫయాజ్, శాలం బీన్ ఉమర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లపల్లి నారాయణ బోయ నరసింహ, బిస్కెట్ నాగరాజు, శంషాద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయండి

● అదనపు కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 12 (జనం సాక్షి) :** వరి పండించిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా న్యాయం చేయాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. సోమవారం



నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ప్రభుత్వ కనీస మద్దతు ధర వద్ద కొనుగలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు.

నాణ్యతా పరిమాణాలు పరిశీలించి రైతుల సమస్య లను అడిగి తెలుసుకొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదాశివ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి, కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయంతోనే పండించాలి

● వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్

**తూప్రాన్, మే 12 (జనం సాక్షి) :** రసానిక ఎరువుల వాడడం వల్ల భూసారం తగ్గుతుందని రైతులు సేంద్రియ వ్యవసాయం ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించి అతి తక్కువ ఖర్చుతో పంటలను పండించవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్( కీటక శాస్త్రవేత్త) తెలిపారు .రైతు ముంగిట శాస్త్రవేతలు ప్రోగ్రామ్ లో భాగంగ మండలంలోని రావెల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి గంగమలు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. రైతులకు రాబోయే వానాకాలం పంటలలో యాజమాన్యం గురించి వివరించారు సేంద్రీయ వ్యవసాయం పండించే రైతులు ముందుగా మూడు సంవత్సరాలు తమ పొలంలో జీలుగా, పిల్లి పెసర, పచ్చిరొట్ట, జనుము, బెబర్లు 5 రకాల విత్తనాలు వేసి మొలకెత్తిన తర్వాత కలియ దున్నడంతో నేల సారం పెరుగుతుందని అన్నారు. యూరియాకు బదులుగా 200 కిలోల వర్మి కంపోస్టు వేయాలని చెబుతూ మంచి దిగుబడి



వస్తుందని చెప్పారు. కాండం తొలిచూ పురుగు వచ్చినట్లయితే లింగాకర్షణ బుట్టలు పెట్టాలని వాటితో మగ పురుగు లింగాకర్షణ బుట్ట వాసనకు అందులో చేరుతాయని మిగతా పురుగులు నశించిపోతాయని అన్నారు. అలా తగ్గనిచో ఆర్గానిక్ వేప నూనె, కాను గా నూనె స్ప్రే చేయాలని చెప్పారు . పంటకు ఇంకా ఎలాంటి క్రిములు సోకకుండా జీవ సంబంధిత మందు అయిన మెట్టరిజం అనే సబ్ ఇండియా లేదా భవారియ మనోజ్ మందును స్ప్రే చేయాలని వీటివల్ల క్రిములు నశించడంతోపాటు పంట అధిక దిగుబడి వస్తుందని ఏ లాంటి వ్యాధులు రాకుండా ఉంటాయని చెప్పారు. రైతులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలని తమ సిబ్బందితోపాటు తాము అండగా ఉంటామని రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు దిష్టి సాధించాలని సేంద్రియ పంటలకు మార్కెట్లు అధిక డిమాండ్ ఉందని చెప్పారు . తక్కువ యూరియా వాడకం, రసాయన పురుగు మందులు వాడడంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, సమర్థ నీటి వినియోగం, అటవీ వ్యవసాయం, విత్తన, నేల శుద్ధి, పంట మార్పిడి, రైతులు ఎవి కొన్న రసీదులు జాగ్రత పర్చుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి గంగమల్లు వ్యవసాయ విస్తరణ విస్తరణ అధికారి సంతోష మాజీ కౌన్సిలర్ రాజు నవీన్ అంజయ్య యాదవ్ మల్లేష్ యాదవ్ రైతులు గ్రామ ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత సంవత్సరం కన్నా ఎకరాకు తప్పకుండా ఒక బస్తా యూరియా తక్కువ వాడుతాం అని ప్రతిజ్ఞ రైతులతో శాస్త్రవేత్త చేయించారు.

## ప్రజావాణికి 75 ఫిర్యాదులు



**గద్వాల నడిగడ్డ, మే 12 (జనం సాక్షి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజల నుండి 75 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం అంటే రైతులకు అన్యాయం చేయడమేనా?

### ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రాజీనామా చేయాలి
### వ్యవసాయ కమిషన్ రావాలని కోరిన రైతులు

**నూగూర్ వెంకటాపురం మే 12(జనంసాక్షి) :**



ప్రజా ప్రభుత్వం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. సోమవారం వెంకటాపురం వాజేడు మండలాల బహుళ జాతి మొక్కజొన్న రైతులు ఆయా కంపెనీలు చేసిన మోసం కారణంగా రైతులు లక్షల్లో నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి నవ నిర్మాణసేన రాష్ట్ర అధ్యక్షులు ప్రభుత్వ సూటిగా ప్రశ్నించారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఆదివాసి నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో 900 మంది మొక్కజొన్న రైతులకు ముట్టడి చేశారు. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా తప్పించుకుని తిరుగుతున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు దక్షిణమే రాజీనామా చేయాలని రైతు నినాదాలు చేశారు. ఏ బి సి లు రైతులను విభజించడం వల్ల రైతులకు నష్టం జరుగుతోందని మండిపడ్డారు. రైతులందరికీ ఒకే గ్రేడ్ లో ఉంచాలని ఆదివాసి రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి అన్నారు. కంపెనీల నుండి వచ్చిన నష్ట పరిహారం రైతులకు అందకుండా ఆర్గనైజర్లు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలో ఆర్గనైజర్లు ఉండబట్టే రైతులకు అన్యాయం జరుగుతున్నట్లు ఆయన ఆరోపించారు. అవినీతిపరులకు అండగా ఉండేది రాజకీయ పార్టీలే అని ఆయన అన్నారు. అవినీతిపరులైన ఆర్గనైజర్లను టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి బహిష్కరించాలని అన్నారు. ఈనెల రెండో తారీకు చెక్కులు పంపిణీ చేస్తామని కలెక్టర్ దివాకర్ టి.ఎస్ రైతులకు ఇచ్చారని ఆయన అన్నారు. రెండు రోజుల్లోనే అంత తారుమారు అయింది అన్నారు. ఆర్గనైజర్లు అధికార పార్టీ ఎమ్మెల్యే మంత్రుల మద్దతు ఉండబట్టే రైతులకు న్యాయం జరగడం లేదన్నారు. వ్యవసాయ కమిషన్ సైతం తప్పుత్రోవ పట్టిస్తున్నారని తెలిపారు. తప్పుడు పత్రాలు సృష్టించి రైతులకు వచ్చి నష్ట పరిహారం మొత్తం ఆర్గనైజర్లు కాచేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 70 రోజులు ఆందోళన చేస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే తెలంగాణ 900 మంది మొక్కజొన్న రైతుల జీవితాలు అని తెలిపారు. ప్రభుత్వ అందాల పోటీకి ఇచ్చే ప్రాధాన్యత అన్నదాతలకు ఇవ్వడం లేదని అన్నారు. రైతులందరూ చేస్తూ ఉంటే అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. రైతులకు మనీ లాండరింగ్ నోటీసులు ఇచ్చినప్పుడు ప్రజలకు పెట్టుబడి పెట్టలేదని కంపెనీ యాజమాన్యం ఆర్గనైజర్ల

వివరణ ఇచ్చారని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి రాజ్ కుమార్ వచ్చి ఆందోళనకారులతో మాట్లాడి నిరసన విరమింప చేశారు ఈ కార్యక్రమంలో నాయకుల మహేష్, రాంబాబు పాయం, నాగుల ప్రవీణ్, ఈశ్వర్, వాజేడు,వెంకటాపురం మండలాల రైతులు పెద్ద సంఖ్యలో ఆందోళన కార్యక్రమం లో పాల్గొన్నారు.

# 18 మసీదుల అభివృద్ధి

### ఒక్కో మసీదుకు లక్ష చొప్పున చెక్కుల పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం (జనంసాక్షి)**




మసీదుల అభివృద్ధి, మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ లోని మంత్రి నివాసంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో గల 18 మసీదుల అభివృద్ధి, మరమ్మత్తుల కోసం ఒక్కో మస్జిద్ కు లక్ష చొప్పున 18 లక్షల రూపాయల చెక్కులను మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పంపిణీ చేశారు. రంజాన్ నెలలో మసీదుల అభివృద్ధి, మరమ్మత్తుల నిమిత్తం నిధులు మంజూరు చేస్తానని మాట ఇచ్చిన ప్రకారం నిధులు ఇచ్చినట్లు, పాలేరు నియోజకవర్గంలోని మిగతా మండలాల మసీదులకు త్వరలో నిధులు అందజేయనున్నట్లు మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందజేస్తున్న నిధులను మసీదుల అభివృద్ధి, మరమ్మత్తులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి పనికి సంబంధించి బిల్లులు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, మైనార్టీ కార్యాలయ సిబ్బంది మహమ్మద్ యాకూబ్ పాషా, షేక్ సైదులు, మసీదుల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

### హేమాచల క్షేత్రంపై పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క

**మంగపేట మే12(జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్రంలో రెండవ యాదగిరిగుట్ట సుప్రసిద్ధి చెందిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క హాజరై తిరు కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా మంత్రి సీతక్కకు ఆలయ సంప్రదాయం ప్రకారం ఎండోమెంట్ శాఖ అధికారులు ఘనస్వాగతం పలికారు. మంత్రి సీతక్క వెంట జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య దంపతులు, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, వివిధ శాఖల అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పలు రకాల వసతులను కల్పించడం జరిగిందని తెలిపారు. నిత్యం భక్తులు స్వామివారి దర్శనం కోసం

వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని భక్తులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర దివాకర టిఎస్, జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) మహేందర్ జి, స్థానిక తహసిల్దార్ తోట రవీందర్, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రవణం సత్యనారాయణ, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన కాకర్లపల్లి దళితులు

### రెడ్డి చెరువు ప్రభుత్వ సీలింగ్ భూమిని దళితులకు ఇవ్వాలని వినతి

**మంథని, (జనంసాక్షి)**



: పెద్దపల్లి కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ని మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన దళితులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మంథని రెవెన్యూ శివారులోని రెడ్డి చెరువు ఆనుకొని ఉన్న 16 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని అర్హులైన నిరుపేద దళితులకు ఇవ్వాలని గతంలో కాకర్లపల్లి దళితులకు భూములు ఇచ్చి సీలింగ్ రికార్డ్లో నమోదు చేశారని ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని అనేక సంవత్సరాలుగా భూములు ఇచ్చి పట్టాలు ఇవ్వాలని తిరుగుతున్నామని అధికారులు కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమరు వెంటనే కలుగజేసుకొని అర్హులైన నిరుపేద దళితులకు భూములు ఇచ్చి పట్టాలు ఇప్పించడంలో తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కల్లేపల్లి అశోక్ శ్రావణ్ తో పాటు కాకర్లపల్లి దళితులు శంకర్, రవీందర్, సమ్మయ్య, శేఖర్, రాంచందర్, సాగర్, అశోక్, మౌనిక, లక్ష్మి, రాజమ్మ, స్వరూప, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల తాకిడితో రాజన్న ఆలయం

### స్వామివారి దర్శనానికి నాలుగు గంటల సమయం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 12 (జనంసాక్షి)**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న క్షేత్రం సోమవారం భక్తజన సంద్రంగా మారింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో వేములవాడకు తరలి వచ్చారు. విద్యా సంస్థలకు సెలవులు రావడంతో కుటుంబ సభ్యులతో తరలి వచ్చి స్వామివారి దర్శించుకున్నారు. కళ్యాణకట్ట,ఆలయ పరిసరాలు క్యూలైన్ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయాయి. కల్యాణకట్టలో భక్తులు తలనీలాలు సమర్పించుకున్న అనంతరం ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. కోడె మొక్కులను కుటుంబ సమేతంగా చెల్లించుకున్నారు. పలువురు భక్తులు తామెత్తు బంగారం(బెల్లం) స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారి దర్శనానికి క్యూలైన్లో వేచి ఉన్నారు. స్వామివారి దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. శ్రీ భీమేశ్వరస్వామి, శ్రీనగరేశ్వరస్వామి,బద్ది పోచమ్మ ఆలయాల్లో సైతం రద్దీ నెలకొంది. 40 వేలకు పైగా భక్తులు స్వామివారి దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు, ఎస్పీఎఫ్ సిబ్బంది చర్యలు చేపట్టారు.

# రేపు వేములవాడ పట్టణ బంద్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 12 (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్రంలోని వేములవాడలో అతి పెద్ద హరిహరుల క్షేత్రంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలు దెబ్బతీయవద్దని రాజన్న ఆలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం పట్టణ పిలుపుకు బందుకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 1100 సంవత్సరాల నాటి పురాతన కోటి లింగాలను, హిందూ దేవతలను తొలగించడం, ఆలయ పవిత్రత, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధముగా కాంగ్రెస్ ప్రభుత్వం, దేవాదాయ ధర్మదాయ శాఖ వ్యవహరిస్తుందన్నారు. దర్గను ఆలయ విస్తరణలో దానిని అక్కడి నుండి తొలగించడం గురించి నిర్ణయం తీసుకోవడం లేదన్నారు.ఆలయ విస్తరణలో భాగంగా హిందూ దేవతల విగ్రహాలను తొలగించరాదనీ, విస్తరణ సమయములో భక్తుల దర్శనాలకు యదావిధిగా అనుమతించాలన్నారు. వివిధ పత్రికలలో చానల్లలో వచ్చిన వార్తల క్రమంలో వచ్చే జూన్ 15 నుండి సుమారుగా 3 సంవత్సరాల భక్తులు లేకుండా పూజలు చేయడం రాజన్న మొక్కులు, విశ్వాసాలు దెబ్బతింటున్నాయన్నారు. భారత దేశములో ప్రధాన దేవాలయాలైన అయోధ్య, కాశీ, ఉజ్జయిని ఆలయాలలో విస్తరణ సమయంలో ఎక్కడ కూడా భక్తులకు ఇబ్బందులు కలుగకుండా దర్శనాలకు అనుమతించారనీ ఇదే విధంగా ఇక్కడ కూడా జరగాలన్నారు.రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలను, భక్తుల విశ్వాసాలను దెబ్బతీస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తు బుధవారం పట్టణ బంద్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ బందుకు వ్యాపార వర్గాలు ప్రజలు సహకరించగలరన్నారు.

# పేద ప్రజల సంక్షేమ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో మే 12 (జనం సాక్షి)**



కాంగ్రెస్ పార్టీ పేదల అభివృద్ధి సంక్షేమ కోసం పనిచేస్తుందని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ట్రైబల్ వెల్ఫేర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క తెలిపారు. సోమవారం కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లాలో కలవ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కాగజ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రు .5 ఐదు కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులు పీఎం ఉష నిధులతో భవన నిర్మాణం అదనపు గదులు, కంప్యూటర్లు డిజిటల్ సామాగ్రి ఇతరత్రాల కోసం ఈ నిధులు ఉపయోగిస్తారు వీటికి మంత్రి సీతక్క భూమి పూజ చేశారు. అంతకుముందు చింతల మన పెల్లి మండలం డబ్బా గ్రామంలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రైతు భరోసా, ఉచిత ఆర్టీసీ, రైతు బీమా, ఇంద్రమ్మ ఇల్లు అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు చేరవేందని పేర్కొన్నారు. కాగజ్ నగర్ పట్టణానికి చేరుకున్న మంత్రి సీతక్కకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండ విటల్, డిసిసి అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోడు భూముల్లో బోర్లకు అనుమతివ్వాలి

### తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్

**ఏటూరునాగారం, మే 12(జనంసాక్షి)**




హక్కు పత్రాలు కలిగి వుండి సాగులో ఉన్న పోడు భూములలో బోరు వేసుకునేందుకు పర్మిషన్ ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి చిరంజీవి, జెజ్జరి దామోదర్ లు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా పోడుకొట్టుకొని సాగు చేస్తూ హక్కు పత్రాలు కలిగి ఉన్నప్పటికీ, పోడు భూములకు నీటి వసతి లేక, కేవలం వర్షాధారం మీద ఆధారపడి వ్యవసాయాలు చేస్తూ సరైన దిగుబడి రాక పోడు రైతులు నష్టపోతున్నారని, పోడు సాగు రైతులు పలుదపాలుగా ఐటిడిఏ ద్వారా గిరి వికాస బోర్లు వేసి నీటి వసతి కల్పించాలని ఐటీడీఏ లో దరఖాస్తులు చేసినప్పటికీ ఫలితం లేదని, రైతులే సొంత ఖర్చులతో భూముల లో బోర్ వేసుకుందామని సిద్ధపడి నప్పటికీ ఫారెస్ట్ అధికారులు అడ్డుపడుతూ పోడు సాగుదారు లను బోర్ వేసుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తు న్నారని అన్నారు.

సాగులో ఉన్న పొడుభూములలో బోర్లు వేసుకోకుండా అడ్డుపడుతున్న ఫారెస్ట్ అధికారుల ఆగడాలను అరికట్టి బోర్లు వేసుకునేందుకు రైతులకు పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# సరస్వతీ పుష్కరాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**కాళేశ్వరం , మే 12,( జనం సాక్షి)**



: ఈ నెల 15 నుంచి 26 వరకు 12 రోజుల పాటు కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతీ పుష్కరా లలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లు తలెత్తకు ండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం కాళేశ్వరంలో పుష్కర ఘాట్ల సందర్శనతో పాటు పోలీసు భద్రత ఏర్పాట్లు, పార్కింగ్ స్థలా లను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు తెలంగాణతో పాటు, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్, ఆంధ్రప్రదేశ్, అలాగే వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తారని, పేర్కొన్నారు. 200 సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలను కమాండ్ కంట్రోల్‌కి అనుసంధానించామని ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, కాటారం, భూపాలపల్లి, వర్టికల్ డిఎస్పిలు రామ్మోహన్ రెడ్డి, సంపత్ రావు, నారాయణ నాయక్, మాహదేవ్పూర్ సిఐ లు రామచందర్ రావు, నాగార్జున రావు, నరేశ్, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

# జాతీయ జూనియర్ సెయిలింగ్‌లో తెలంగాణకు 4 స్వర్ణాలు

**ఖైరతాబాద్, మే 12 (జనం సాక్షి) :** జాతీయ జూని యర్ సెయిలింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ సెయిలర్స్ నాలుగు బంగారు పతకాలు సాహా ఆ రు పతకాలతో సత్తా చాటారని హైదరాబాద్ యా చ్ క్లబ్ అధ్యక్షుడు, కోచ్ సుహీమ్ షేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముంబైలోని మార్వేలో జరిగిన ఈ టోర్నీలో హైదరాబాద్ రసూల్‌పురాలోని ఉద్భవ్ స్కూల్ కు చెందిన లాహిరి కొమరవెల్లి అండర్-16 సబ్ జూనియర్ విభాగంలో బంగారు పతకం సాధించిందన్నారు. మొత్తం 9 రేసుల రెగె ట్టాలో 4 రేసుల్లో మొదటి స్థానం, రెండు రేసుల్లో రెండో స్థానంతో 13 పాయింట్లతో 2025 జాతీయ ఛాంపియన్‌గా నిలిచింద న్నారు. అదే స్కూల్‌కు చెందిన తనూజ కామేశ్వర్, శ్రవణ్ కత్రావత్‌లు జూనియర్ డబుల్ హ్యాండర్ విభాగంలో చివరి రోజు రెండు రేసులను గెలిచి నేషనల్ చాంపియన్స్ అయ్యారన్నారు. అండర్-15 బాలుర విభాగంలో బన్నీ బొంగూర్ బంగారు పతకం నెగ్గగా, రిజ్వాన్ మహమ్మద్ రజతం, రవి కుమార్ కాంస్యం గెలిచి నట్లు చెప్పారు. మొత్తంగా అండర్-16 సబ్ జూని యర్స్ పోడియంపైకి వచ్చిన ఆరుగురు సెయిల ర్లలో ఐదుగురు తెలంగాణ క్రీడాకారులే కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# సంగాయపల్లిని

### గ్రామ పంచాయితీగా ఏర్పాటు చేయాలి

**తలకొండపల్లి మే12(జనంసాక్షి):**



తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంగాయపల్లి గ్రామస్తులు సోమవారం హైదరాబాద్,లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ని ఎంపీ మల్లురవి ని కలిసి సంగాయపల్లి గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. గ్రామ పెద్దల వినతిలను స్వీకరించిన పిదపట నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకై తమ సమ్మతిని తెలియజేస్తూ,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి,కి గ్రామ పంచాయితీ ఏర్పాటుకై తగు చర్యలు చేపట్టాల్సిందిగా కలెక్టర్ కు సిఫార్సు చేశారు. అనంతరం గ్రామ పెద్దలు ధ్యాప రవీందర్ రెడ్డి,సుధాకర్ మాట్లాడుతూ..మా గ్రామము ఏర్పడి సుమారు 100 సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొనసాగుతుందని,గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న రాంపూర్ పోవలసి వస్తుందని అన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
13 మే 2025

# రేషన్ బియ్యాన్ని మింగేస్తున్న డీలర్..?

- లెక్కల్లో చూపించని చనిపోయిన వ్యక్తుల బియ్యం
- రెండు ఏండ్లుగా చనిపోయిన వ్యక్తులకు బియ్యం ఇస్తున్నట్లుగానే రికార్డులు
- లబ్ధిదారులు నిలదీయడంతో బయటపడ్డ నిజం



**కోదాడ, మే 12 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సన్న బియ్యం పంపిణీ చేస్తూ వారి కళ్ళలో ఆనందం చూస్తుంది.కోట్ల రూపాయలు భారం పడుతున్నప్పటికీ ఎక్కడ వెనకడుగు వేయకుండా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తుంది.ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని అనుకుంటున్నప్పటికీ కొంతమంది డీలర్లు చేస్తున్న పని వల్ల అప్రతిష్ట మూటగట్టుకోవాల్సి వస్తుంది.దొడ్డ బియ్యం పంపిణీతో అక్రమాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు పేదవాడికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుంది ప్రభుత్వం.. ...దీంతో అక్రమ బియ్యం రవాణాకు అడ్డుకట్ట పడుతుంది అని అనుకున్నప్పటికీ కొన్నిచోట్ల మాత్రం దందా ఆగటం లేదు.ఈ దందాలకు కొన్నిచోట్ల డీలర్లే సూత్రధారులుగా కనిపిస్తున్నారు. మరి కొన్నిచోట్ల డీలర్లు తమ తెలివి ఉపయోగించి అధికారులకు తెలియకుండా బియ్యాన్ని బుక్కుతున్నారు.

### ఖానాపురంలో బయటపడ్డ బియ్యం అవినీతి..

వివరాల్లోకి వెళితే అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో ప్రతినెల లబ్ధిదారులకు ప్రభుత్వం డీలర్ ద్వారా బియ్యం పంపిణీ చేస్తుంది.అంత సక్రమంగా నడిస్తే మనం ఎందుకు మాట్లాడుకుంటాం అసలు కిటుకు అక్కడే ఉంది.గత రెండు మూడు సంవత్సరాలుగా గ్రామంలో కొంతమంది అనారోగ్యంతో ఇతర కారణాలతో మృతి చెందారు.మృతిచెందిన వ్యక్తులకు సంబంధించి రేషన్ కార్డులో పేర్లు తొలగలేదు. దీంతో వారికి ప్రతినెల బియ్యం సివిల్ సప్లై నుండి వస్తున్నాయి.చనిపోయిన వ్యక్తులు లిస్టును తప్పనిసరిగా ఉన్నతాధికారులకు పంపించి వారికి వస్తున్నటువంటి బియ్యాన్ని తిరిగి సివిల్ సప్లై రిటర్న్ చేయాల్సి ఉంటుంది.కానీ ఇక్కడే రేషన్ డీలర్ తన తెలివి ఉపయోగించి వారికి వస్తున్న బియ్యం తిరిగి పంపించకుండా ఆ బియ్యం కుటుంబ సభ్యులు తీసుకుంటున్నట్లుగా రికార్డులు చూపిస్తూ ఆ బియ్యాన్ని వారికి ఇవ్వకుండా తిరిగి పంపకుండా గత రెండు మూడు సంవత్సరాలుగా బియ్యాన్ని బుక్కుతున్నాడు. సోమవారం గ్రామానికి చెందిన ఓ మహిళ తన భర్త చనిపోవడంతో తన ఇద్దరు పిల్లలకు తనకు కలిపి 18 కేజీల బియ్యం రావాల్సి ఉందని తెలిపింది.ప్రతి నెల కూలి పనికి వెళుతూ ఉండడంతో తమ పిల్లల్ని బియ్యానికి పంపించే దానినని,అలా పంపిస్తున్న క్రమంలో 24 కేజీలకు తూకం ఇస్తూ 6 కేజీలు తీసి 18 కేజీల మాత్రమే మాకు ఇస్తున్నారని తెలిపారు.ఈ విషయం పిల్లలు నాకు చెప్పడంతో సోమవారం నేరుగా నేనే రేషన్ కార్డు తీసుకుని రేషన్ దుకాణానికి వెళ్లానని,డీలర్ 24 కేజీలకు తూకం వేసి 6 కేజీలు తీసి పక్కకు పెట్టాడని ఎందుకు పక్కకు పెడుతున్నారని సదరు డీలర్ ను ప్రశ్నించాగా, మీ ఆయన చనిపోయాడు కాబట్టి ఆ బియ్యం మీకు రావని డీలర్ చెప్పాడన్నారు. మరి ఆ బియ్యం ఏం చేస్తున్నారంటే పైకి పంపిస్తాం లేకపోతే ఏదో చేస్తాం నీకు అవసరం లేదంటూ నిర్లక్ష్యపు సమాధానం చెప్పారని ఆమె వాపోయింది.ఇద్దరికీ మధ్య వాదన రావడంతో ఇది గమనించిన మరో గ్రామ మహిళ సైతం నా భర్త కూడా చనిపోయాడు కదా మరి నాకు కూడా ప్రతి నెల బియ్యం తీసి పక్కకు పెడుతున్నావు ఏంటని ప్రశ్నించడంతో ఆమెకు తిరిగి చనిపోయిన భర్తతో పాటు మొత్తం బియ్యం ఇచ్చాడని తెలిపారు.అంటే ప్రతి నెల చనిపోయిన వ్యక్తుల యొక్క బియ్యం పైకి పంపించకుండా తానే అక్రమంగా అమ్ముకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు.ఇలా ఒక్కరు కాదు ఇద్దరు కాదు గ్రామంలో గత గడిచిన రెండు సంవత్సరాల చాలామంది చనిపోయారని చనిపోయిన ప్రతి ఒక్కరి యొక్క బియ్యం డీలర్ తిరిగి పంపించకుండా అక్రమంగా వినియోగిస్తున్నారని వారు ఆరోపణలు చేస్తున్నారు.ఈ విషయం ఆ నోట ఈ నోట పడి గ్రామం మొత్తం పాకడంతో గ్రామస్తులు ముక్కును వేలేసుకున్నారు.ఇంత జరుగుతున్న మరి అధికారులకు తెలియదా అంటూ గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### మండలం మొత్తం అంతేనా...!

ఒక ఖానాపురం గ్రామంలోనే కాకుండా అనంతగిరి మండల వ్యాప్తంగా రేషన్ షాపులలో ఇదే తంతు నడుస్తుందని మండల వ్యాప్తంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడం చనిపోయిన వారిని లిస్ట్ తెప్పించుకోవడంలో పూర్తిస్థాయిలో సివిల్ సప్లై అధికారుల విఫలమయ్యారని తెలుస్తుంది.గతంలో కూడా గొండ్రియాల గ్రామంలో సైతం రేషన్ డీలర్ బియ్యన్ని అక్రమంగా డబ్బులకు అమ్ముతుండగా నేరుగా సివిల్ సప్లై అధికారులు పట్టుకొని వారిపై కేసు నమోదు చేసి డీలర్ షిప్ ను వేరొకరికి అప్పగించిన సంగతి తెలిసిందే..ఇదే తరహాలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి సదరు డీలర్ పైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### విచారణ చేపట్టాం

ఖానాపురం గ్రామంలో చనిపోయిన వ్యక్తుల బియ్యం తిరిగి పంపించకుండా సదురు డీలర్ వినియోగించుకుంటున్నారనే విషయం మా దృష్టికి వచ్చింది.విచారణ చేపట్టి నివేదికను సంబంధిత ఉన్నత అధికారులకు పంపించాం.వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటాం.

**అనంతగిరి ఎమ్మార్వో హిమబిందు**

## ప్రజల విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలి



**భువనగిరి కలెక్టరేట్, మే 12 (జనం సాక్షి) :** ప్రజల వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తు లను 56 స్వీకరించారు. అందులో ప్రధానంగా గుండాల మండలం అంబాల గ్రామానికి చెందిన కందాల శాంతమ్మ దరఖాస్తు అందిస్తూ భర్త కృష్ణా రెడ్డి మృతి చెందారని, వికలాంగురాలు అయినందున 4ఎకరాల 32 కుంటల భూమి తనకు తెలియకుండా ఇద్దరు కొడుకులు వాళ్ళ పేర్లపై మార్చుకున్నారని, ఇల్లు కూడా విక్రయించుకున్నారని, తనను చూడడం లేదని తన భూమి తనకు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ సీఈఓ శోభా రాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కొరకు స్థలాన్ని కేటాయించాలి

**సూర్యాపేట ప్రతినిధి, మే 12 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ నిర్మాణం కొరకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలకు స్థలం కేటాయించాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు కలిసి వినతి పత్రాలు అందజేయాలని ఆదేశించినట్లు తెలిపారు. గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలకు జిల్లా హెడ్ క్వార్టర్స్ నందు ఎకరం భూమిని కేటాయించి, అటువంటి కార్యాలయాలకు ఆస్తి పన్ను మినహాయింపును ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, మార్కెట్ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, చింతమల్ల రమేష్, ఎలిమినేటి అభినయ్, తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, రుద్రంగి రవి, నాగుల వాసు, అబ్దుల్ రహీం, సిరివెళ్ల శబరినాథ్, అన్నమయ్య రాము, సాయి నేత తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం స్థలం కేటాయిస్తే ఆసుపత్రి నిర్మించి సమాజ సేవ చేస్తాం

- కానుగంటి పద్మ నరసింహారెడ్డి
- కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసిన వృద్ధ దంపతులు



**భువనగిరి కలెక్టరేట్, మే 12 (జనం సాక్షి) :** ప్రభుత్వ స్థలం కేటాయిస్తే ఆసుపత్రి నిర్మించి, ప్రజలకు సేవ చేస్తాం అని, వృద్ధ దంపతులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కానుగంటి పద్మ నరసింహారెడ్డి లు కలెక్టర్ ను కోరారు. ఉన్న ఊరు కన్న తల్లి లాంటిది అని అంటారు ,ఆ రుణం తీర్చుకునేందుకు అందరికీ అవకాశం రాదు, వచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచనతో ముందుకు వచ్చినవారు బహు కొద్ది మంది ఉంటారు. అందులో కానుగంటి పద్మ నరసింహారెడ్డి దంపతులు ముందంజలో నిలిచారు. తమ వంతు సమాజానికి సేవ చేయాలనే విశాల దృక్పథంతో కలెక్టర్ కార్యాలయానికి వచ్చి కలెక్టర్ ను స్వయంగా కలిసి తమ వంతు బాధ్యతగా సమాజానికి సేవ చేయడానికి ముందుకు వచ్చామని తెలపడంతో సందర్భంగా కలెక్టర్ వృద్ధ దంపతులిద్దరిని సన్మానిస్తూ సమాజ సేవ చేసేందుకు ముందుకు రావడం గర్వకారణంగా ఉందని, తప్పనిసరిగా సహకారం అందించ గలమని ఇదే రీతిలో పలువురు దాతలు స్ఫూర్తి నందుకొని ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి



**సూర్యాపేట ప్రతినిధి, మే 12 (జనంసాక్షి) :** ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరెట్ లో జరిగిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వెబ్ పోర్టల్ నందు శాఖల వారీగా డిపార్ట్మెంట్ ప్రొఫైల్, జిల్లా స్థాయి నుండి క్షేత్ర స్థాయి వరకు సిబ్బంది వివరాలు, జాబ్ చార్ట్,వార్షిక నివేదిక,శాఖ ల వారీగా అమలు చేసిన పథకాల లబ్ధిదారులు వివరాలు అప్డేట్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డిపిఓ యాదయ్య, డిడబ్ల్యూఓ నరసింహారావు, సీపీఓ కిషన్, డీఈఓ అశోక్, డిఎంహెచ్ఓ డాక్టర్ కోటా చలం, డిఏఓ శ్రీధర్ రెడ్డి,వెల్ఫేర్ అధికారులు శంకర్, దయానంద రాణి, జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, సూపరింటెండెంట్ లు సాయిగౌడ్, శ్రీనివాస రాజు, శ్రీలత రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టెర్రరిస్టులను మట్టుబెట్టాలి

- కన్నె కంటి కన్నీరు వృధా పోదు
- మతాన్ని హింసకు వాడుకోవడం అటవీక సాంప్రదాయం
- ఉగ్రవాదానికి శాశ్వత పరిష్కారం చూపాలి
- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**హుజూర్‌నగర్, మే 12 (జనంసాక్షి) :** ప్రపంచంలో ఏ దేశంలోనైనా టెర్రరిస్టులను మట్టు పెట్టాల్సిందేనని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ లో సిపిఐ సీనియర్ నాయకుడు ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన స్వాతంత్ర్య సమరయోధురాలు, తెలంగాణ సాయుధ రైతాంగ వీరనారి పశ్య కన్నమ్మ సంతాప సభలో మాట్లాడుతూ కాశ్మీర్ లో అమాయకులను చంపి అందులో కొత్తగా పెళ్లయిన జంటలోని నేవీ ఆఫీసర్ ను చంపడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. చరిత్రలో కన్నే కంటి కన్నీరు ఎక్కడ వృధాగా పోలేదని ఇప్పుడు కూడా ఉగ్రవాదాన్ని లేకుండా చేసేందుకు ఆ కన్నీరు కారణమవుతుందన్నారు. టెర్రరిస్టులు ఇప్పటివరకు ఎప్పుడైనా ఆకస్మికంగా కాల్పులు జరపడం వెళ్లిపోవడమే చూశామని మొదటిసారి మత ప్రాతిపదికన చంపడం జరిగిందన్నారు. దేశంలో జరుగుతున్న టెర్రరిస్ట్ దాడులపై ప్రజలకు అనేక అనుమానాలు వస్తున్నాయన్నారు. దేశంలో ఎన్నికలు జరిగినప్పుడే టెర్రరిస్టులు దాడులు జరపడం అమాయకులు బలి కావడం దానిని బిజెపి పార్టీ వాడుకోవడం అనుమానాలకు తావిస్తుందన్నారు. అమెరికా ఒకవైపు పాకిస్తాన్తో ఆర్థిక సంబంధాలు కొనసాగిస్తూనే టెర్రరిస్ట్ యాక్టివిటీస్‌ని వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించడం జరుగుతుందన్నారు. టెర్రరిస్టులను అంతం వందించడం ప్రపంచ దేశాలన్నీ కలసి శాశ్వత పరిష్కారం వెతకాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర ప్రెస్ అకాడమీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ, అక్కినేని వనజ, భావం హేమంత రావు, జాతీయ మహిళా సమాఖ్య జాతీయ కార్యదర్శి రజని, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, రైతాంగ పోరాట నాయకుడు దొడ్డ నారాయణరావు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హేమంతరావు, రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన, రంగారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, గంగాభవాని, యల్లావుల రాములు, గుండు వెంకటేశ్వర్లు ప్రేమ్ పావని, అమీనా, సదాలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


## భావిభారత పౌరులు దృఢంగా ఉండాలి

- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ




**సూర్యాపేట ప్రతినిధి, మే 12 (జనంసాక్షి) :** వేసవి సెలవుల సందర్భంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం సూర్యాపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి ఉచిత శిక్షణా శిబిరాన్ని జిల్లా పోలీస్, జిల్లా బాల భవన్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ నరసింహ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో మేధస్సు, జ్ఞాపకశక్తి, ప్రయోగాత్మక విధానం పెంపొందించే విధంగా ప్రయోగాత్మక ఇంటలిజెన్స్, యోగ, క్రాఫ్ట్, మ్యూజిక్, కర్ర సాము, సాంప్రదాయ నృత్యం, సంగీత పరికరాలు, ఇండోర్ ఆటలు మొదలగు అంశాల గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పిల్లలు భావిభారత పౌరులని, దృఢంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం నందు ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డీఎస్పీ పార్థసారథి, జిల్లా బాల భవన్ సూపరింటెండెంట్ రాధాకృష్ణా రెడ్డి, బాల భవన్ సభ్యులు రిటైర్డ్ అధ్యాపకులు హమిద్ ఖాన్, యోగా గురువు, జిల్లా బాల భవన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యం



**భువనగిరి కలెక్టరేట్, మే 12 (జనం సాక్షి) :** సంపూర్ణ అక్షరాస్యత సాధించే లక్ష్యంగా, సంబంధిత అధికారులు పనిచేయాలని, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా వయోజన విద్య ,సంబంధిత శాఖల సమన్వయ సమావేశంలో సమీక్షించారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు లక్ష్యంగా పెట్టుకోవాలి అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖలో, మహిళల అక్షరాస్యత పెరగాలన్నారు. అందుకు ప్రణాళిక పరంగా కృషి చేయాలన్నారు. ముందుగా ట్యూటర్లను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని, తద్వారా జిల్లా , మండల , గ్రామ స్థాయిలలోనూ కమిటీలు ఏర్పాటు చేసి ట్యూటర్ ల చే శిక్షణ ఇప్పించాలని అంచె లంచలుగా నిరక్షరాస్యత ను రూపుమాపాలని సూచించారు. జిల్లాలో సుమారు 99 వేల మంది నిరక్షరాస్యులు ఉన్నట్టు నివేదిక ఉన్నందున, 21 వేల మంది అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలన్నారు. ఉల్లాస్ యాప్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని ,ఎన్ ఐ సి పి కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, వయోజన విద్య ఉపసంచాలకులు మమత, విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, ఉల్లాస్ జిల్లా సభ్యులు కృష్ణారెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు బాలాజీ, డిపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 12 (జనంసాక్షి) :** వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం ఆర్ అండ్ ఆర్ కాలనీ నుండి వివిధ పార్టీలకు చెందిన వారు అర్బన్ మండలాధ్యక్షుడు పిల్లి కనకయ్య ఆధ్వర్యంలో 50 మంది సోమవారము కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ వివిధ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరు నేటి నుండి కుటుంబ సభ్యులన్నారు.ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో ముందుకు పోతుందన్నారు. కార్యక్రమంలో రుద్రవరం గ్రామశాఖ అధ్యక్షులు తాడేం శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తి కనుకయ్య,మాజీ సర్పంచ్ ఊరడి రాంరెడ్డి , మాజీ ఎంపీటీసీలు గాలిపెల్లి సువర్ణ స్వామి,వంకాయల భూమయ్య,బొమ్మ తిరుపతి,బొమ్మ ఎల్లయ్య, ఎంబరి దేవరాజు,లింగంపెల్లి సింగరయ్య, వంకాయల మహేశ్వర్,డాక్టర్ రమేష్, నూతనంగా చేరిన వారు పాల్గొన్నారు.

## భారీగా నల్ల బెల్లం, పటిక పట్టివేత

- వాహనం సీజ్, ఇద్దరిపై కేసు నమోదు, ఒకరు అరెస్ట్



**దేవరకొండ, మే 12 (జనం సాక్షి) :** నేరేడగుమ్మ మండల పరిధిలోని పోలేపల్లి నుండి నేరేడు గుమ్మ రోడ్డు వరకు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సూచనల మేరకు దేవరకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ హెచ్ ఓ ఎస్.శ్రీనివాస్ తమ బృందంతో కలిసి ఆదివారం రూట్ వాచ్ నిర్వహించారు. ఈ క్రమంలో అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం, పటిక ను పట్టుకున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ శ్రీనివాస్ తెలిపారు. అక్రమంగా నల్ల బెల్లం తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు రూటు వాచ్ నిర్వహించి అక్రమంగా తరలిస్తున్నటువంటి 1500 కిలోల నల్ల బెల్లం,120 కిలోల పటిక, ఐదు లీటర్ల ఐడియల్, ఒక చరవాణి స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. టీ ఎస్ 07 యూజి 6353 మహీంద్రా బొలెరో వాహనం అదుపులో తీసుకొని ఇద్దరిపై కేసు బుక్ చేసి ఒకరికి అరెస్టు చేశామని తెలిపారు. ఈ కేసుల్లో ఏ వన్ ముద్దాయిగా కేతావత్ రుద్య, తండ్రి రాములు నేరేడుగొమ్ము మండలం, జోడుబాయి తండాగా, ఎ2 ముద్దాయిగా కేతహ్వత్ శ్రీను తండ్రి బిక్యా నేరేడుగొమ్ము మండలం జోడుబాయి తాండగా గుర్తించామని వెల్లడించారు.

# గోశాలలోని గోవులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జీవాలకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 12 (జనంసాక్షి) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని గోవుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆలయ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ,తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత, సౌకర్యాలను పరిశీలించి, వాటిపై ఆరా తీశారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడతూ ఎండాకాలంలో గోవుల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలన్నారు.నిత్యం వాటికి అందించే దాణా,మేత, తాగునీరు విషయాలను జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. వాటికి టీకాలు, ఇతర అంశాలపై దృష్టి పెట్టాలన్నారు.

### గోవుల వయసు ఆధారంగా...

గోవుల వయసు ఆధారంగా వాటిని వివిధ షెడ్ లలో పెట్టాలని, గోశాలలోని షెడ్లలో ఫాగర్స్ (నీటి తుంపర్ల) యంత్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని గోవులకు సరిపడా పచ్చిగడ్డిని మరింత అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి గోవుకు జియో ట్యాగింగ్ తో కూడిన పరికరాన్ని పెట్టాలని తద్వారా కోడెల పంపిణీ అనంతరం వాటి యొక్క లొకేషన్ ట్రాకింగ్ చేయవచ్చన్నారు.వీటిని త్వరితగతిన సేకరించాలని అధికారులు సూచించారు. అనంతరం గోవులకు గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సిన్లు వేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి, జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి, ఆలయ ఏఈవో శ్రీనివాస్, గోశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయ నిర్మాణానికై స్థలం కేటాయించాలి



**భద్రాచలం, మే 12 (జనంసాక్షి) :** జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య నాయకత్వంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీలోని ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో జిల్లాకు ఒక శాశ్వతమైన పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం కీలక చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు అందరి కలయికలో కొత్తగూడెం పట్టణంలోని మంచి రవాణా సౌకర్యాలు కలిగిన ప్రాంతంలో కనీసం రెండు ఎకరాల స్థలాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణానికి కేటాయించాలని జిల్లా కలెక్టర్ కి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ వినతిపత్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రధాన నాయకులు అధ్యక్షులు పొదెం వీరయ్య నేతృత్వంలో జిల్లా అదనపు కలెక్టర్ కి వారి కార్యాలయంలో అందజేశారు. భవిష్యత్తులో పార్టీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి, ప్రజలకి మరింత దగ్గరగా ఉండేందుకు, ఈ కార్యాలయం నిర్మాణం అవసరమని జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# సూచీలు.. రయ్.. రయ్..

- దూసుకెళ్లిన మదుపర్ల సంపద
- రూ.16 లక్షల కోట్లు పైకి



ముంబయి: భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఖరారైన నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు దూసుకెళ్లాయి. అమెరికా- చైనా వాణిజ్య చర్చలు, రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ చర్చల్లో పురోగతి వంటి అంతర్జాతీయ అంశాలు ఇందుకు తోడయ్యాయి.దీంతో మన సూచీలు ఆకాశమే హద్దుగా పైకెగిశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 3 వేలకు పైగా పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 25 వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది. 2024 డిసెంబర్ 16 తర్వాత బెంచ్ మార్క్ సూచీలు ఈ స్థాయిని అందుకోవడం ఇదే తొలిసారి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.16 లక్షల కోట్ల మేర పెరిగి రూ.432 లక్షల కోట్లకు చేరింది.భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు చల్లారిన వేళ సెన్సెక్స్ ఆరంభంలోనే 80,803.80 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,454.47) భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే దూకుడు కొనసాగించింది. ఇంట్రాడేలో 3 వేల పాయింట్లకు పైగా లాభంతో 82,495.97 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2975.43 పాయింట్ల లాభంతో 82,429.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 916.70 పాయింట్ల లాభంతో 24,924.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువగా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంక్ మినహా మిగిలిన షేర్లు లాభాలు చవిచూశాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, ఎటర్నల్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 65 డాలర్లు, బంగారం ఔన్సు 3222 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.అన్ని రంగాల షేర్లు లాభాల్లోనే ముగిశాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ ఏకంగా 6.70 శాతం మేర లాభపడింది. గడిచిన ఐదేళ్లలో ఒక్కరోజులో ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్సులు కూడా 4 శాతం మేర రాణించాయి.భారత్-పాకిస్థాన్ మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కాస్త తగ్గడం మదుపర్ల సెంటిమెంట్‌ను బలపర్చింది.ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య వివాదాన్ని తగ్గించే లక్ష్యంతో అమెరికా-చైనా మధ్య జరిగిన చర్చలు సానుకూలంగా ముగిశాయి. ఇరు దేశాలు తమ తమ టారిఫ్‌లను 115 శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. 90 రోజుల పాటు ఇవి అమల్లో ఉంటాయి.భౌగోళిక అనిశ్చితులు సద్దుమణిగిన నేపథ్యంలో రియల్టీ, మెటల్, ఆటో షేర్లు రాణించాయి. మన మార్కెట్లు భారీగా పెరగడంలో ఇవి దోహదపడ్డాయి.భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల వేళ కూడా విదేశీ సంస్థాగత మదుపర్ల కొనుగోళ్లు మన ఈక్విటీ మార్కెట్‌లో కొనసాగాయి. ఇవి పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమయ్యాయి.

## 2025-26లో భారత్ వృద్ధి 6.5%: సీఐఐ

దిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో జీడీపీ వృద్ధి 6.5 శాతంగా నమోదవుతుందని భారతీయ పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) అంచనా వేసింది. భౌగోళిక-రాజకీయ సమస్యలు స్వల్పకాలంలో ప్రభావం చూపినా, వాటిని అధిగమించే సత్తా దేశ ఆర్థిక వ్యవస్థకు ఉందని సీఐఐ అధ్యక్షుడు, ఐటీసీ ఎండీ సంజీవ్ పురి పేర్కొన్నారు.వాణిజ్య అవరోధాలు పెరుగుతున్న నేపథ్యంలో జాతీయ ప్రయోజనాలు కాపాడుకోవడానికి కీలక వాణిజ్య భాగస్వాములతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలను మన దేశం కుదుర్చుకోవాలని తెలిపారు. ఇంధనం, రవాణా, లోహాలు, రసాయనాలు, ఆతిథ్యం వంటి రంగాల్లో ప్రైవేటు పెట్టుబడులు పుంజుకుంటున్నాయని వెల్లడించారు. అయితే ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చితుల వల్ల, పెట్టుబడుల్లో కొంతమేర జాగ్రత్త ధోరణి పెరిగే అవకాశం కనిపిస్తోందన్నారు. 'ఇటీవల వడ్డీ రేట్లు తగ్గాయి. ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తోంది. వ్యక్తిగత ఆదాయపు పన్ను తగ్గింపు ఏప్రిల్ నుంచి అమల్లోకి వచ్చింది. గత ఏడాది రెండో అర్ధ భాగంలో ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులు పెరిగాయి. ఇవన్నీ మన దేశ ఆర్థిక వ్యవస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో 6.5% వృద్ధి సాధించేందుకు దోహదపడే అంశాలే' అని సంజీవ్ పురి వివరించారు.ప్రభుత్వ చర్యలు భేష్: మన దేశంలో 26 మంది పర్యాటకులను చంపిన పాకిస్థాన్ ఉగ్రవాదులను శిక్షించడానికి భారత ప్రభుత్వం సరైన చర్యలే తీసుకుందని సంజీవ్ తెలిపారు. దేశ ఆర్థిక పురోగతి నిలకడగా ఉండేలా చూసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వెనక పరిశ్రమ దృఢంగా నిలుస్తుందని ఆయన వెల్లడించారు. దేశాన్ని, మన ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు, ఉగ్రవాదులకు గట్టి హెచ్చరికలు పంపేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటికప్పుడు తగిన వ్యూహాలు పన్నుతున్నారని వివరించారు. మన ప్రభుత్వ చర్యలన్నింటికీ పరిశ్రమ మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు.



## ప్రీమియం స్కూటర్లపై టీవీఎస్ కన్ను..

- త్వరలో ఎన్‌టార్క్ 150



దేశీయ స్కూటర్ల మార్కెట్ అంతకంతకూ విస్తరిస్తోంది. ప్రస్తుతానికి 110, 125 సీసీ సెగ్మెంట్‌దే హవా. ఇందులో హోండా యాక్టివా, టీవీఎస్ జుపిటర్, సుజుకీ యాక్సెస్ వంటివి సత్తా చాటుతున్నాయి.తనదైన స్పోర్టీ లుక్‌తో టీవీఎస్‌కు చెందిన ఎన్‌టార్క్ కూడా కుర్రకారును ఆకట్టుకుంటోంది. మరోవైపు ప్రీమియం, పెర్ఫార్మెన్స్ స్కూటర్లకు ఆదరణ పెరుగుతోంది. దీనిపై టీవీఎస్ దృష్టి పెట్టింది. ఎన్‌టార్క్ రూపంలో 150 సీసీ సెగ్మెంట్‌లోకి ప్రవేశించాలని చూస్తోంది.ప్రస్తుతం ప్రీమియం స్కూటర్ల సెగ్మెంట్‌లో యమహా ఏరోక్స్ 155, హీరో మోటోకార్ప్ జూమ్ 160, ఆప్రిలియా 160 సీసీ మోడళ్లు అందుబాటులో ఉన్నాయి. యమహా మొత్తం సేల్స్‌లో ఏరోక్స్ 155 వాటా 4-5 శాతం మాత్రమే. హీరో మోటోకార్ప్ మొత్తం అమ్మకాల్లో జూమ్ వాటా కూడా అంతంత మాత్రమే. కానీ, కుర్రకారు అంచనాలు పెరుగుతున్నాయి. తదనుగుణంగా ప్రీమియం స్కూటర్లకు డిమాండ్ పెరగబోతోందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో టీవీఎస్ కూడా ఎన్‌టార్క్‌ను 150 సీసీలో తీసుకొచ్చేందుకు సన్నద్ధం అవుతోంది. ప్రస్తుతం 125 సీసీ సెగ్మెంట్‌లో ఉన్న ఎన్‌టార్క్ డిజైన్‌నే 150 సీసీ సెగ్మెంట్‌లోనూ కొనసాగించే అవకాశం ఉందని తెలుస్తోంది. 14 అంగుళాల వీల్స్, సింగిల్ ఛానల్ ఏబీఎస్‌తో తీసుకొస్తారని సమాచారం. ప్రస్తుతం ఉన్న 125 సీసీ ఎన్‌టార్క్‌లో సింగిల్ సిలిండర్, ఎయిర్‌కూల్డ్, ఫ్యూయల్ ఇంజెక్టెడ్ ఇంజిన్ అమర్చారు. 150 సీసీ ఎన్‌టార్క్‌లో లిక్విడ్ కూల్డ్ ఇంజిన్ ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. ఈ ఏడాది దీపావళికి ఎన్‌టార్క్ 150ని తీసుకొచ్చే అవకాశం ఉంది. దీని ధర రూ.1.50 లక్షల్లోపే ఉండొచ్చన్నది అంచనా.



## ట్రయంఫ్.. కొత్త బైక్ లాంచ్

- ధర రూ.2.94 లక్షలు

ట్రయంఫ్ మోటార్ సైకిల్స్.. తన మేడ్ ఇన్ ఇండియా 400 సీసీ స్క్రాంబ్లర్ హై స్పెక్ వేరియంట్ లాంచ్ చేసింది. దీని ధర రూ. 2.94 లక్షలు (ఎక్స్ షోరూమ్). ఈ బైక్ స్క్రాంబ్లర్ 400 ఎక్స్ కంటే ఎక్కువ అప్డేట్స్ పొందుతుంది. కాబట్టి దీని ధర రూ. రేసింగ్ ఎల్లో, స్టార్మ్ గ్రే, వెనిల్లా వైట్ అనే మూడు కొత్త కలర్ ఆప్షన్లలో లభించే ట్రయంఫ్ స్క్రాంబ్లర్ 400 398 సీసీ సింగిల్-సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్ పొందుతుంది. ఇది 8,000 ఆర్ పీఎం వద్ద 39.45 పవర్.. 6,500 ఆర్‌పీఎం వద్ద 37.5 పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. కాబట్టి దీని పనితీరు సాధా రణ స్క్రాంబ్లర్ 400 ఎక్స్ మాదిరిగా ఉం టుంది. స్క్రాంబ్లర్ 400 స్విచ్చబుల్ ట్రాక్షన్ కంట్రోల్, ఆఫ్ రోడ్ ఏబీఎస్, రైడ్-బై-వైర్ థ్రోటిల్, టార్క్ అసిస్ట్ క్లచ్, ఛార్జింగ్ సాకెట్, సిగ్నేచర్‌లతో కూడిన ఆల్ ఎల్ఈడీ లైటింగ్ సిస్టమ్ ఉన్నాయి. డ్యూయల్ ఫార్మాట్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ ద్వారా రైడర్లు అవసరమైన అన్ని సమాచారాన్ని సులభంగా చూడవచ్చు.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.00 | ₹ 5.02 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| 22 క్యారెట్లు | 24 క్యారెట్లు |
|---|---|
| ₹ 88,800 | ₹ 96,880 |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,09,000

## జాతీయ అత్యయిక స్థితిలో చమురు-గ్యాస్‌పై హక్కులు ప్రభుత్వానివే



దిల్లీ: దేశీయ క్షేత్రాల్లో ఉత్పత్తి చేస్తున్న చమురు-గ్యాస్‌పై, అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వానికే అధికారం ఉండేలా ముసాయిదా మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. చమురు క్షేత్రాల చట్టానికి చేస్తున్న సవరణ ప్రకారం.. జాతీయ అత్యయిక స్థితిలో దేశంలో ఉత్పత్తి అయ్యే చమురు-గ్యాస్‌పై ప్రభుత్వమే ముందస్తు హక్కుల ను కలిగి ఉంటుంది. ఒక ఉత్పత్తి, ఆస్తి లేదా వనరును ఇతరులకు అందించే ముందు, కొనుగోలు చేయడానికి లేదా క్లెయిమ్ చేయడానికి ఒక పార్టీకి అది ప్రభుత్వం గానీ ఇప్పటికే ఉన్న వాటాదారునికి గానీ ఉండే చట్టబద్ధమైన హక్కే ప్రీ-ఎమ్షన్ రైట్స్ లేదా ప్రీఎమ్టివ్ రైట్స్. భూగర్భం లేదా సముద్ర గర్భం నుంచి వెలికితీసి.. పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాలుగా శుద్ధి చేసిన ముడి చమురుపై అటువంటి హక్కులను చేర్చడంబీ విద్యుత్ ఉత్పత్తి, ఎరు వుల ఉత్పత్తి, వాహనాలకు సీఎన్‌జీ, పైపుల ద్వారా వంట గ్యాస్ కోసం వినియో గించే సహజ వాయువును కూడా ఇందులో చేర్చడం జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడంగా చూడొచ్చు. అత్యవసర సమయాల్లో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారికి సాయపడటానికే ఈ హక్కులను ప్రభుత్వం కలిగి ఉం టుంది. చమురు-గ్యాస్ ఉత్పత్తిదారునికి ముందస్తు కొనుగోలు సమయంలో ఉన్న సరసమైన మార్కెట్ ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని ముసాయిదా మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.


## బ్రిటన్ వీసా ఇక కష్టమే..

నిబంధనలు కఠినతరం..






వీసా, వలస చట్టాల్లో మార్పులు తీసుకురావాలని బ్రిటన్ ప్రభుత్వం యోచిస్తోంది. యూకేలో వలస కార్మికుల సంఖ్యను తగ్గించుకునే దిశగా ఈ మార్పులు ఉండొచ్చని తెలుస్తోంది.ఈ ప్రతిపాదనలు అమల్లోకి వస్తే.. యూకేలో పనిచేయాలని, అక్కడ శాశ్వత నివాస హోదా పొందాలని కలలు కనే వలసదారులు, ముఖ్యంగా భారతీయులపై ఈ ప్రభావం పడనుంది. ఈ మార్పులకు సంబంధించి ప్రధాని కీర్ స్టార్మర్ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఒక శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టనుందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.2024లో యూకే ప్రభుత్వం విదేశీయులకు 2,10,098 వర్క్ వీసాలను ఇచ్చింది. వాటి జారీకి సంబంధించి 2023తో పోల్చుకుంటే 37 శాతం తగ్గుదల ఉంది. ఈ వర్క్ వీసాలను పొందిన వారిలో భారతీయులే ముందువరుసలో ఉన్నారు. 2024లో జూన్‌తో ముగిసే 12 నెలల కాలానికి భారతీయులు 1,16,000 వీసాలు పొంది, పని నిమిత్తం యూకే వెళ్లారు. 2023లో సంఖ్య 1,27,000గా ఉంది. భారతీయులకు ఎక్కువగా వైద్యం, ఐటీ, ఇంజినీరింగ్, విద్య, ఆతిథ్యం, కేటరింగ్, ట్రేడ్ సెక్టార్‌లలో పనిచేసేందుకు వీసాలు లభిస్తున్నాయి.ప్రజల నుంచి వినిపిస్తోన్న ఆందోళన, వలసలకు వ్యతిరేకంగా గళాన్ని వినిపిస్తోన్న రిఫార్మ్ యూకేకు పెరుగుతోన్న ప్రజాదరణ వంటి అంశాలు.. వీసా, వలస చట్టాల్లో మార్పులపై స్టార్మర్ ప్రభుత్వం ప్రధానంగా దృష్టిసారించేందుకు కారణమవుతున్నాయి. కొత్త నిబంధనలు అమల్లోకి వస్తే.. ఇమిగ్రేషన్ వ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణ బలోపేతం అవుతుందని ప్రధాని వెల్లడించారు. తమ దేశానికి అర్థవంతమైన సహకారం అందించేవారికి మాత్రమే దేశంలో ఉండేందుకు అనుమతి ఉంటుందని వ్యాఖ్యానించారు.ఈ ప్రతిపాదిత మార్పుల ప్రకారం.. స్కిల్డ్ వర్కర్ వీసా దరఖాస్తుదారులు కనీసం యూనివర్సిటీ డిగ్రీ కలిగిఉండాలి. యూకేకు వచ్చే వ్యక్తులు సరైన అర్హత కలిగిఉన్నారని నిర్ధరించుకోవడం దీని లక్ష్యం. అలాగే ఆంగ్ల భాషాపరమైన నియమాలను కూడా పటిష్ఠం చేయనున్నారు. వీసా హోల్డర్‌పై ఆధారపడిన వారు ప్రాథమికస్థాయి ఆంగ్ల భాషా నైపుణ్యాలు కలిగిఉండాలి. పర్మినెంట్ రెసిడెన్సీ రూల్స్ కూడా మారనున్నాయి. అక్కడ స్థిరనివాస హోదా పొందాలనుకునే విదేశీ కార్మికులు.. 10 సంవత్సరాలు ఆ దేశంలోనే నివసించాల్సి ఉంటుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం అది ఐదు సంవత్సరాలే కావడం గమనార్హం.



## చల్లారిన ఉద్రిక్తతలు.. 32 విమానాశ్రయాలు రీఓపెన్

**దిల్లీ:** భారత్-పాక్ నడుమ ఉద్రిక్తతల నేపథ్యంలో ఉత్తర, పశ్చిమ భారత్‌లోని 32 విమానాశ్రయాలను మే 15 వరకు మూసివేస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తొలగిపోవడంతో విమానాశ్రయాలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకటించింది. తొలుత ఈనెల 15 వరకు వాటిని మూసివేయాలని భావించినప్పటికీ పరిస్థితులు మెరుగుపడటంతో వాటిని తెరిచినట్లు అధికారులు వెల్లడించారు.పౌర విమానయాన కార్యకలాపాలు వెంటనే అందుబాటులోకి వస్తాయని.. ఈవిషయాన్ని దృష్టిలోఉంచుకొని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విమానాల సేవలు, వివరాలకు సంబంధించిన ఇతర విషయాలు తెలుసుకోవడానికి ప్రయాణికులు ఎయిర్‌లైన్స్ వెబ్‌సైట్‌లను పర్యవేక్షించాలని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా సూచించింది.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని వివిధ ఉగ్రస్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేయడంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో సరిహద్దులకు దగ్గరగా ఉన్న దాడులు జరిగేందుకు అవకాశమున్న చండీగఢ్, శ్రీనగర్, అమృత్‌సర్, లూథియానా, భుంటార్, కిషన్‌గఢ్, పటియాలా, శిమ్లా, ధర్మశాల, భఠిండా, జైసల్మేర్, జోధ్‌పుర్, లేహ్, బికనేర్, పఠాన్‌కోట్, జమ్మూ, జామ్‌నగర్, రాజ్‌కోట్, భుజ్ తదితర విమానాశ్రయాలను మూసివేస్తున్నట్లు పౌరవిమానయాన శాఖ ప్రకటించింది. ఇటీవల ఇరుదేశాలు కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోవడంతో సరిహద్దు ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనడంతో ఈ సేవలను తిరిగి పునరుద్ధరించింది.


## మా ఫైటర్ జెట్ స్వల్పంగా దెబ్బతింది

**భారత్ తమ యుద్ధవిమానాన్ని కూల్చివేసిన ఘటనపై పాక్ స్పందన**
**గగనతలంలో శత్రువును భారీ దెబ్బకొట్టాం.. వీడియో షేర్ చేసిన ఆర్మీ**

ఇస్లామాబాద్(జనంసాక్షి):ఆపరేషన్ సిందూర్ ÷-లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించామని, ఆ దేశ అత్యాధునిక యుద్ధ విమానాలను నేలకూల్చామని భారత సైన్యం వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పాకిస్థాన్ ఆర్మీ స్పందించింది. తమ ఫైటర్ జెట్ ఒకటి ధ్వంసమైన మాట వాస్తవమేనని అంగీకరించింది. అయితే, అది స్వల్పమేనని పేర్కొనడం గమనార్హం. పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరీ.. తమ దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైందని వెల్లడించారు. అయితే, ఆ నష్టం ఏ స్థాయిలో ఉందనే విషయంపై పూర్తి వివరాలను ఆయన బయటపెట్టలేదు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ సాధించిన విజయాలను మన సైన్యం ఆదివారం వెల్లడించింది. పాక్ విమానాలను నేల కూల్చామని ఎయిర్ మార్షల్ ఎ.కె.భారతి తెలిపారు. అయితే, ఆ సంఖ్య ఎంత అన్నది ఆయన చెప్పలేదు. మన సరిహద్దు లోపలికి పాక్ యుద్ధవిమానాలను రాకుండా నిరోధించాం. కాబట్టి వాటి శకలాలు మా దగ్గర లేవు. కాకపోతే కచ్చితంగా కొన్ని విమానాలను కూల్చామని తెలిపారు.

# పాక్ మాటలు నమ్మొద్దు

- ఆ దేశం నుంచి వినిపించే శాంతి, కాల్పుల విరమణ, సోదరభావం ప్రవచనాలు కేవలం మోసం
- అవి ఒక యుద్ధ వ్యూహం మాత్రమే:బలోచ్ లిబరేషన్ ఆర్మీ



'ఆపరేషన్ సిందూర్ తర్వాత సైనిక ఘర్షణను ఆపేందుకు భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌లో వేర్పాటువాద బలోచ్ లిబరేషన్ ఆర్మీ స్పందించింది. పాక్ ఊసరవెల్లి మాటలు నమ్మవద్దని వ్యాఖ్యలు చేసింది. "పాకిస్థాన్ నుంచి వినిపించే శాంతి, కాల్పుల విరమణ, సోదరభావం ప్రవచనాలు కేవలం మోసం. అవి ఒక యుద్ధ వ్యూహం.. తాత్కాలిక ఉపాయం మాత్రమే" అని బలోచ్ పేర్కొంది. ఈనేపథ్యంలో ఆ దేశంతో అప్రమత్తంగా ఉండాలని పరోక్షంగా భారత్‌కు సూచించింది ఫారిన్ ప్రాక్సీ(విదేశీ మద్దతు ఉన్న) అంటూ వస్తోన్న విమర్శలను తోసిపుచ్చింది. "మేము కీలుబొమ్మలం కాదు. అలాగే మౌనంగా చూస్తూ ఉండిపోము. ఈ ప్రాంతానికి సంబంధించి ప్రస్తుత, భవిష్యత్తు సైనిక, రాజకీయ, వ్యూహాత్మక నిర్మాణంలో మాకు సరైన స్థానం ఉంది. మా పాత్ర గురించి మాకు పూర్తిగా తెలుసు" అని వెల్లడించింది. తనను తాను డైనమిక్, నిర్ణయాత్మక పార్టీగా అభివర్ణించుకుంది.పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్సులో చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు తదితర వనరులు పుష్కలంగా ఉన్నాయి. వీటి ఆదాయం పాక్ ఖజానా నింపుతోంది. అయితే, దేశ వ్యవసాయ యోగ్య భూమిలో ఆ రాష్ట్ర వాటా కేవలం 5 శాతం మాత్రమే. అక్కడ కఠినమైన ఎడారి వాతావరణం ఉంటుంది. పేదరికం కూడా ఎక్కువే. జనాభా తక్కువగా ఉండటంతో అభివృద్ధికి దూరమైంది. ఫలితంగా రాజకీయ అనిశ్చితి నెలకొని.. వేర్పాటువాదులు శక్తిమంతమయ్యారు. ప్రత్యేక దేశంగా ఏర్పడాలని ఇక్కడి ప్రజలు కొన్ని దశాబ్దాలుగా పోరాడుతున్నారు.భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతోన్న తరుణంలో బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని కాలత్ జిల్లా మంగోచర్ పట్టణాన్ని తాము స్వాధీనం చేసుకున్నట్లు శనివారం బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) ప్రకటించిన సంగతి తెలిసిందే. 51 లక్ష్యాలపై దాడులు చేసినట్లు వెల్లడించింది. అయితే దానిపై అధికారికంగా ఏ ప్రకటనా రాలేదు. శుక్రవారం కూడా పాక్ ఆర్మీ సిబ్బందిపై తిరుగుబాటుదారులు దాడి చేయగా.. 22 మంది సైనికులు మరణించినట్లు వార్తలు వచ్చాయి. అయితే దీనిపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు. సుమారు 425 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను మార్చి నెలలో బలోచ్ వేర్పాటువాదులు బోలన్ ప్రాంతంలో హైజాక్ చేసిన సంగతి తెలిసిందే.

## 'కాల్పుల విరమణ'కు ముందే అఖిలపక్షభేటీ నిర్వహించిఉంటే బాగుండేది

**సిద్ధరామయ్య**

మైసూరు: కాల్పుల విరమణపై పాక్‌తో అవగాహనకు రావడానికి ముందే కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష భేటీ, పార్లమెంటును ప్రత్యేకంగా సమావేశపర్చి ఉండాల్సిందని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య అభిప్రాయపడ్డారు.ఉగ్రవాదులపై చేపట్టిన సైనిక కార్యకలాపాల క్రెడిట్ అంతా కేవలం సాయుధ దళాలకే చెందుతుందన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. "కాల్పుల విరమణ ప్రకటించారు. ఈ విషయంలో ఇరు దేశాలు ఒక అంగీకారానికి వచ్చాయి. రెండు దేశాలకు చెందిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ సమావేశం కొనసాగుతోంది. ఏం నిర్ణయిస్తారో చూద్దాం" అని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.మా పోరాటం ఉగ్రవాదులపైనే.. పాక్ ఇది చాలా తీవ్రమైన అంశం గనక కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణపై ఓ అంగీకారానికి రావడానికి ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు, పార్లమెంటును ప్రత్యేక సమావేశపర్చి ఉండాల్సిందని తాను అభిప్రాయపడుతున్నట్లు తెలిపారు. కర్ణాటకలోని పాక్ పౌరులంతా దేశం విడిచి వెళ్లారా? అనే ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. "ఇంకా ముగ్గురు పిల్లలు మాత్రమే ఉన్నారు. వీరంతా ఆరేళ్ల లోపు వయసు ఉన్నవారు. వారి తల్లి భారతీయురాలు కాగా.. తండ్రి పాకిస్థానీ. సరిహద్దుకు ఆ పిల్లలు వెళ్లినా.. తీసుకెళ్లేందుకు ఎవరూ రాలేదు. దీంతో ప్రస్తుతం వారు తల్లితోనే ఉంటున్నారు" అని వివరించారు.మరోవైపు, భారత్-పాకిస్థాన్‌ల మధ్య ప్రస్తుతం కాల్పుల విరమణ కొనసాగుతోంది

## ఆపరేషన్ సిందూర్ 100% సక్సెస్..

**మోదీ వ్యూహాలు శత్రుదేశం ఊహకు కూడా అందవు: భాజపా**



దిల్లీ: పహల్గాం ఉగ్ర ఘటన అనంతరం ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్‌కు భారత్ గట్టి జవాబిచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో సరిహద్దుల్లో వాతావరణం కాస్త ప్రశాంతంగా మారింది. ఈనేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వ పటిమను భాజపా కొనియాడింది. ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సంబిత్ పాత్ర దిల్లీలో మీడియాతో మాట్లాడారు.ఆపరేషన్ సిందూర్ వంద శాతం విజయవంతమైందని సంబిత్ పాత్రా పేర్కొన్నారు. "మన సైన్యం వంద శాతం విజయం సాధించింది. అది కూడా నియంత్రిత, కచ్చితమైన చర్యల ద్వారా. పాకిస్థాన్‌లోని కీలక ప్రాంతాలను సైన్యం టార్గెట్‌గా చేసుకుంది" అని ఆయన వివరించారు.పహల్గాం ఉగ్ర దాడి తర్వాత ప్రతీకారం తీర్చుకుంటామని ప్రధాని నరేంద్ర మోదీ భారత ప్రజలకు హామీ ఇచ్చారని సంబిత్ పాత్ర పేర్కొన్నారు. నరేంద్ర మోదీ వ్యూహాలు శత్రుదేశం ఊహలకు కూడా అందవని కొనియాడారు. ఆపరేషన్ సిందూర్ పేరిట భారత సైన్యం తమ సత్తా చాటిందని పేర్కొన్నారు. ఇది అద్భుత విజయమని.. పాకిస్థాన్ భూభాగంలోని సుదూర ప్రాంతాలకు దూసుకెళ్లి.. శత్రు దేశ ఉగ్రవాద శిబిరాలను నిర్మూలించారని.. ఇది నయా భారత్ అని పేర్కొన్నారు. ఒక అణ్వాయుధ దేశం లోతుల్లోకి వెళ్లి దాడి చేయడం ఇదే మొదటిసారని వెల్లడించారు.ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రధాని మోదీ ఐదు లక్ష్యాలను నిర్దేశించుకున్నారని సంబిత్ పాత్ర పేర్కొన్నారు. మొదటిది శత్రు భూభాగంలోని సుదూర ప్రాంతాలకు వెళ్లి దాడి చేయడం.. రెండోది ఉగ్రవాద శిబిరాలను నాశనం చేయడం.. మూడోది వాటిని పూర్తిగా నిర్మూలించడం.. నాల్గోది ఈ ప్రక్రియలో పౌరులెవరూ గాయపడకుండా చూసుకోవడం.. ఐదోది సైనిక మౌలిక సదుపాయాలపై దాడి చేయకుండా ఉండటమని వివరించారు. ఈసందర్భంగా భారత సైన్యం అజేయమైన శక్తిపాటవాలను ప్రదర్శించిందని.. ఉగ్రవాద శిబిరాలను నాశనం చేసిందని కొనియాడారు.

# పుష్కరాల్లో సామాన్యులకు సౌకర్యాలు అక్కర్లేదా..?

## ఒక్క వివిపీలకు మాత్రమే సకల సౌకర్యాలు కల్పిస్తే ఎట్లా?

కాళేశ్వరం, మే 12,( జనం సాక్షి)



పన్నెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే సరస్వతీ పుష్కరాల్లో పుణ్యస్నానాలకు వచ్చే సామాన్యులకు కనీసం సౌకర్యాలు కల్పించకపోవడం సిగ్గు చేటు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ నెల 15 నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో ప్రారంభం కానున్న సరస్వతీ పుష్కరాల నేపద్యం లో ప్రభుత్వం చేపట్టిన పుష్కర పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో సరస్వతీ పుష్కరాలు ప్రారంభం కానుండగా ఎక్కడ కూడా పనులు పూర్తి కాలేదన్నారు. స్థానిక మంత్రి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇద్దరూ కలిసి సరస్వతీ పుష్కరాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గోదావరినది ఒడ్డున సరస్వతీ అమ్మవారి మండపాన్ని చూస్తే పుష్కర పనులు ఎలా చేస్తున్నారో అర్థం అవుతుందన్నారు. 2013లో సరస్వతీ పుష్కరాలను ఘనంగా జరుపుకున్నామని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి జరుపుకునే సరస్వతీ పుష్కరాలపై మంథని ఎమ్మెల్యే పట్టింపులేమి దోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. పుష్కరాల నిర్వహణపై పలుమార్లు రివ్యూ మీటింగ్‌లు నిర్వహించినా పనులు పూర్తికాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పుష్కరాలకు లక్షలాది గా తరలివచ్చే సామాన్య భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. స్నానాలు చేసేందుకు వసతులు లేవని, టాయిలెట్లు, అపరకర్మ మండపం పూర్తి చేయలేదన్నారు. కేవలం వీఐపీలకు సంబంధించిన పనులను మాత్రమే పూర్తి చేశారని, ఈ పుష్కరాలకు సామాన్యులకు అనుమతి స్తరా లేదా అనే అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. సాక్ష్యాత్తు సరస్వతీ అమ్మవారు ఆవిర్భవించిన చోటునే పుష్కరాలు ప్రారంభం అవుతాయని చెప్తున్నారని, అయితే వీఐపీలకు మాత్రమే సకల సౌకర్యాలు కల్పించారని ఆయన ఎద్దేవా చేశారు. వీఐపీలకు అంగరంగ వైభవంగా గుడారాలు ఏర్పాటు చేశారని, ముఖ్యమంత్రి కోసం హెలీప్యాడ్‌ను పూర్తి చేశారని, వసతులు కల్పించారని ఆయన వివరించారు. పుష్కర పనులు ఎలాంటి నైపుణ్యం లేనివాళ్లకు అప్పగించారని,

అధికారులు క్వాలిటీ చేయడానికి భయపడుతున్నారని ఆయన అన్నారు. ఎన్నికలు వస్తే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకోవచ్చనే ఆలోచనతో మంథని ఎమ్మెల్యే ఉన్నాడని, సరస్వతీ పుష్కరాల్లో జరుగుతున్న పనులపై క్వాలిటీ పరీక్షలు నిర్వహించాలని, సమగ్ర విచారణ జరిపించడంతో పాటు పనులకు సంబంధించిన నిధులు, పనులు, టెం డర్ల జారీ ప్రక్రియపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పుష్కరాల్లో సామాన్యులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, లేని పక్షంలో తాము బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవలు అమూల్యం




కాళేశ్వరం, మే 12 (జనంసాక్షి)

ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవలు అమూల్యమైనవనినర్సింగ్ సిస్టర్లు ఆమెను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ విద్యావతి అన్నారు. సోమవారం మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రముఖ సంఘ సేవకురాలు, నర్సింగ్ సేవలకు ఆధ్యురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్యాండిల్ లైట్ లతో మననం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ వినయ్ కుమారీ మాట్లాడుతూ యుద్ధ సమయంలో సైతం ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్రాణానికి లెక్క చేయకుండా రోగులకు సేవలు అందించి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి కేకు, సీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ బాలమణి, నర్సింగ్ ఆఫీసర్లు, ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్, శానిటేషన్ సూపర్వైజర్ కడార్ల రాజబాబు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూములు సాగు చేస్తే కఠిన చర్యలు



నీల్వాయి రేంజర్ అప్పలకొండ

బెల్లంపల్లి, మే 12, (జనంసాక్షి) :

అటవీ భూములను అక్రమంగా ఆక్రమించి సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలం నీల్వాయి రేంజ్ అధికారి అప్పలకొండ హెచ్చరించారు. సోమవారం ఆయన నీల్వాయి అటవీ రేంజ్ పరిధిలోని చామనపల్లి, బద్దెం పల్లి, కొత్తూరు, మైలారం, పండిగి సోమారం గ్రామాలలో ప్రజలకు అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ హక్కు పత్రాలు ఉన్న రైతులు మినహా వేరే ఎవరూ కూడా అటవీ భూముల్లో పోడు సాగు చేయవద్దని అన్నారు. వచ్చే నెలలో రైతులు వ్యవసాయ పనులు ప్రారంభిస్తున్న నేపథ్యంలో ముందస్తుగా అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఒకవేళ తమ ఆదేశాలు దిక్కరించి పంటలు సాగు చేసినా, ఆక్రమించడానికి ప్రయత్నించినా, సాగు చేయడానికి వాడే వాహనాలను సీజ్ చేస్తామని, అక్రమంగా సాగు చేస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు సాగు చేసి ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతో ముందస్తు ప్రజలకు సమాచారం అందిస్తున్నట్లు ఆయన వివరించారు. అడవుల ఆవశ్యకతను ప్రజలకు వివరించి అడవులను కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి నందిని, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు స్వరూప, సతీష్, స్వామి, బీట్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, హేమంత్, మధుకర్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# జాతరలా నల్లమట్టి దందా..!

### కోట్లు ఆర్జిస్తున్న మధ్యవర్తి వ్యాపారులు

### సంబంధిత అధికారుల మౌన రాగం

ఆర్మూర్, మే 12 ( జనం సాక్షి)



: నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో మధ్యవర్తి వ్యాపారులు నల్ల మట్టి దందాను చేస్తూ కోట్లు సొమ్ము చేసుకుంటున్నారు. జాతరను తలపించేలా నల్ల మట్టి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండలంలో కొండూరు,బాద్గుణ,డొంకేశ్వర్, నికాల్పూర్, గాదేపల్లి, అన్నారం, సిర్పూర్ గ్రామాల ప్రాంతా ల నుండి వ్యాపారులు జెసిబి యంత్రాలతో మట్టిని తవ్వి అక్రమంగా సుదూర ప్రాంతాలకు తరలిస్తున్నారు.ఒక్కో ట్రిప్పుకు కనీసం 7 వేల పై మాటే వసూల్ చేస్తూ,దూరాన్ని బట్టి రేటు నిర్ణయించి నల్ల మట్టిని రైతులకు అమ్ముతు న్నారు. ప్రాజెక్టు అధికారులు సైతం రైతుల ప్రయోజనాల కోసమని చెప్తూ అధికారులు మౌనరాగం వహిస్తున్నారు.నల్ల మట్టిని అధిక మొత్తంలో టరాసులో నింపడంతో మట్టి పెళ్ళలు ప్రధాన రోడ్లపై పడడం,మైనర్లు భారీ వాహనాలు నడపడం వలన ప్రాణభయంతో ప్రయాణికులు జంకుతు న్నారు.గత కొన్ని నెలలుగా మట్టి మాఫియా దర్జాగా నడుస్తున్న అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు.నల్ల మట్టి వ్యాపారంతో మధ్యవర్తులు కోట్లు సంపాదిస్తున్నారనేది అనధికారికంగా తెలుస్తుంది. ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా,అనధికారిక గ్రామాల ఒప్పందాలతోనే పెద్ద ఎత్తున నల్ల మట్టి దందా జరుగుతుంది.మట్టి తరలింపు విషయం అన్ని శాఖల అధికారులకు తెలిసిన మౌనం వహిస్తున్నారనేది జగమెరిగిన సత్యంగా మారింది. ఇకనైనా సంబంధిత అధికారులు జాతరను తలపిస్తున్న నల్ల మట్టి దందాపై చర్యలు తీసుకోవాల్సిందిగా జనాలు కోరుతున్నారు.

## సిఎం చేతుల మీదుగా పుష్కరాల ప్రారంభం



కాళేశ్వరం, మే 12,( జనం సాక్షి)

: సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహించే త్రివేణి సంగమం అయిన కాళేశ్వరంలో అంగరంగ వైభవంగా పుష్కరాలు నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 15న అట్టహాసంగా ప్రారంభం కానున్న సరస్వతి నది పుష్కరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రాష్ట్రముఖ్యమంత్రి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరించడంతో పాటు గోదావరి హరతి, త్రిలింగ క్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నట్లు తెలిపారు. 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని జిల్లా అధికార యంత్రాంగం అంతా కూడా కాళేశ్వరంలో ఏర్పాట్లలో నిమగ్నం కావాలని సూచించారు.

## పోడు రైతులకు పట్టాలు మంజూరు చేయాలి



మహబూబాబాద్ ప్రతినిధి, మే 12 (జనం సాక్షి)

గూడూరు మండలంలోని గుండెంగ గ్రామంలో అటవి భూములపై జాతీయ ఎస్టీ కమిషన్ స్పందించింది. న్యూఢిల్లీలో వచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం అటవీ పోడు భూములను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పరిశీలించి మాట్లాడుతూ.. అటవీ పట్టా భూమి ఉన్న ప్రతి రైతుల బావులు తవ్వకాలకు అటవీ శాఖ అధికారులు అనుమతి ఇవ్వాలని అన్నారు. మట్టితల్లిని నమ్ముకొని జీవిస్తున్న పేద గిరిజన రైతుల భూములు వరంగల్ మహబూబాబాద్ జిల్లాలోని సరిహద్దుల్లో ఉండడంతో కొంతమంది రైతులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు మంజూరు కాలేదని, అటవీ శాఖ అధికారులు పేద గిరిజన రైతులను ఇబ్బందులకు గురించేస్తున్నారని పిర్యాదులు వచ్చాయని అన్నారు. పిర్యాదు మేరకు గుండెంగా గ్రామానికి వచ్చినట్టు తెలిపారు. నిరుపేద గిరిజన రైతులకు ఇబ్బంది పెట్టకుండా వారి పక్షాన ఉండి రైతుల వద్దనుండి అప్లికేషన్స్ తీసుకొని వారికి పట్టాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గూడూరు తహసీల్దార్ చంద్ర శేఖర్ రావు, ఫారెస్ట్ శాఖ అధికారులు, మాజీ ఎంపీపీ చెల్పూరి వెంకన్న, మాజీ జడ్పీటీసీ ధర్మ రెడ్డి, రాంబాబు నాయక్, సోము నాయక్, అరవింద్, హనుమా తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం అన్నదాత ఆగం

### సర్కారు నిర్లక్ష్యంతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

### తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : రైతులు

గంభీరావుపేట మే 12 (జనం సాక్షి):



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం తో పాటు వివిధ గ్రామాలలో అన్నదాతపై ప్రకృతి పగబట్టింది. గతంలో కొంత వానకు పడిపోగా, సాయంత్రం కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. ఆరబెట్టిన ధాన్యాన్ని వర్షానికి తడవకుండా కాపాడుకోవడానికి అన్నదాతలు ఉరుకులు పరుగులు పెట్టారు. మండల కేంద్రంతో పాటు మిగతా గ్రామాల రైతుల ధాన్యం తడిసిపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ధాన్యం కుప్పలు తడిసిపోవడంతో, రైతులు తమ పంటను కాపాడుకోవడానికి ప్లాస్టిక్ కవర్లు తార్పల్లి కవర్లు వంటి వాటిని ఉపయోగించి దానిని కప్పి వర్షం నుంచి కాపాడుతున్నారు. అకాల వర్షం వల్ల కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోవడంతో దాన్యం నాణ్యత తగ్గి నష్టం వాటిల్లుతుంది. కొనుగోలు కేంద్రాలలో నిల్వచేసిన దాన్ని కూడా వర్షానికి తడిసి ముద్దయిపోయింది. అకాల వర్షం వల్ల రైతులు ఆరుగాలం కష్టం వృధాగా పోతుంది. దీంతో వారు ఆందోళన చెందుతున్నారు. రైతులు తమ వరి ధాన్యాన్ని కాపాడుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. తూకాలకు సిద్ధం చేసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు తల్లాడిపోయారు. ఎప్పుడు వర్షం పడుతుందో ఎప్పుడు ధాన్యం తడుస్తుందో అన్న ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. తేమశాతం చూడకుండానే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పగటిపూట ఎండ కొడుతూ రాత్రిపూట వర్షం పడుతుందని ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి రైతులు నష్టం వాటిల్లకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని మండల రైతులు కోరుకుంటున్నారు. అందరికంటే ముందు వరి కోసి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పోశానని, అప్పటినుంచి ప్రతి రోజు ధాన్యం నానకుండా జాగ్రత్తలు తీసుకోవడంలో చాలా ఇబ్బందులు పడుతున్నానని అన్నారు. కంటికి ఆపరేషన్ చేసుకుని ధాన్యం వద్ద ముప్పతిప్పలు పడుతున్నానని ఆవేదన చెందారు. సంబంధిత అధికారులు స్పందించి తేమ శాతం లేకుండానే వరి ధాన్యాన్ని తొందరగా కొనుగోలు చేసి డబ్బులు వచ్చే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.

## అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థిని అభినందించిన కలెక్టర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 12 (జనం సాక్షి) :

కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో సోమవారం కల్వరాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 2024- 25 విద్యా సంవత్సరంలో జి. భావిక 581/600 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిలిచినందుకు కలెక్టర్ సోమవారం ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈవో కామారెడ్డి రాజు, ఏసీఇ కామారెడ్డి బలరాం కల్వరాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## హాట్సాఫ్ హెల్పింగ్ హ్యాండ్స్



బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్న చిన్నారికి రూ. 1,33,400 ఆర్థిక సహాయం

మంథని, (జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన గుర్రం వైష్ణవి అనే చిన్నారి బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతుంది. వారిది పేద కుటుంబం కావడంతో వైష్ణవి తల్లి రమ్య సుధా.. వైద్యం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారాగోని సతీష్ ను కోరారు. ఈ నేపథ్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు రూ, 1, 34, 400 ల డబ్బులు జమ చేశారు. ఎస్. ఐ కొట్టె ప్రసాద్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా బాధితురాలు తల్లికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. ఐ కొట్టె ప్రసాద్ మాట్లాడుతూ.. హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి వైద్య సహాయం కోసం ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఇప్పటికే చాలా కుటుంబాలకు అండగా నిలిచినట్లు ఇక పై ముందుకూడా మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారగోని సతీష్ గౌడ్ , జబ్బార్ ఖాన్,ఇనగంటి రోహిత్ రావు, మెడగోని విజయ్ గౌడ్, గుర్రం లక్ష్మిమల్లు, మల్యాల విజయ్ గౌడ్, నారగోని సరిత, గీసగోని శ్రీనివాస్ ,సయ్యద్ జాకీర్, అఫ్సర్, చెన్నూరి అభిలాష్,పొన్నం రమేష్, కోలేటి మహేష్, నల్లెల్లి ఈశ్వర్, దయ్యాల రమేష్, సంద వంశీ, అఫ్రోజ్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువే దేశ భవిష్యత్తు

### బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

బోధన్, మే 12 ( జనంసాక్షి )



: పదవ తరగతి పరీక్షా ఫలితాలలో బోధన్ నియోజకవర్గ పరిధిలో సాలూర, హున్స గ్రామాలలో జిల్లా పరిషత్ హై స్కూల్ లలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను సోమవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అభినందించారు. సాలూర మండల పరిధిలోని సాలూర, హున్స గ్రామంలో పదవ తరగతి పరీక్షల ఫలితాలలో 600కి 560 మార్కులు సాధించిన ఈ. పల్లవి విద్యార్థినితో పాటు విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డితో అభినందించడంతో పాటు ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో ఇంకా మంచి ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారు కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి

### రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల మే 12( జనంసాక్షి)



: ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిని ఎమ్మెల్యే సందర్శించి ,ఆసుపత్రిలోని పలు వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్పత్రిలో వైద్య పరికరాలు అందుబాటులో లేవని, అవసరమైన డాక్టర్లను నియమించి ఆసుపత్రి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సూపర్డెంట్ శ్రీకాంత్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. నిరుపేదల వైద్య అవసరాలను తీర్చడానికి ప్రస్తుత ఆసుపత్రిలో నైపుణ్యం కలిగిన వైద్యులు పనిచేసే మిషనరీ వ్యవస్థను పటిష్టం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు హాస్పిటల్లో ఖాళీగా ఉన్న 12 డాక్టర్ల పోస్టులను భర్తీ చేస్తానన్నారు. ఆర్ అండ్ బి రోడ్డు నుండి హాస్పిటల్ వరకు సిసి రోడ్డు, సెంటర్ లైట్లు ఏర్పాటు చేసి పరకాల, వరంగల్ కు దీటుగా చిట్యాల హాస్పిటల్ ను సూపర్ స్పెషాలిటీగా తీర్చిదిద్దడానికి పాటుపడతానన్నారు. ఆసుపత్రిలో నిర్వహించిన అంతర్జాతీ య నర్సు దినోత్సవ వేడుకల్లో పాల్గొని డాక్టర్లకు నర్సులకు ఎమ్మెల్యే పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీ కృష్ణ, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గడ్డం కొమురయ్య, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కామిడీ రత్నాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దబ్బేట అనిల్ కుమార్ , కట్కూరి నరేందర్, గంగాధర్ రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# విరాట్ శకం ముగిసింది

## టెస్టు క్రికెట్‌కు విరాట్ కోహ్లి రిటైర్మెంట్ ప్రకటన



టీమ్ ఇండియా మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి టెస్టు క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించి అభిమానులను షాక్‌కు గురిచేశాడు. ఇంగ్లండ్ పర్యటనకు ముందు ఈ నిర్ణయం తీసుకున్న కోహ్లి, ఇన్స్టాగ్రామ్‌లో భావోద్వేగ పోస్ట్‌తో తన 14 ఏళ్ల టెస్టు ప్రస్థానానికి తెరదించాడు. రోహిత్ శర్మ టెస్టుల నుంచి వైదొలగడం తర్వాత, కోహ్లి కూడా సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడం క్రికెట్ ప్రపంచంలో సంచలనంగా మారింది. 123 టెస్టుల్లో 9,230 పరుగులతో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు సాధించిన కోహ్లి, 10,000 పరుగుల మైలురాయికి కొద్ది దూరంలో రిటైర్ అయ్యాడు. అతడి చివరి టెస్ట్ 2025 జనవరి 3న ఆస్ట్రేలియాతో జరిగింది. "తెల్ల జెర్సీ నా హృదయంలో శాశ్వతం. ఈ ఫార్మాట్ నన్ను పరీక్షించింది, శిక్షణ ఇచ్చింది, జీవిత పాఠాలు నేర్పింది. సంతృప్తి, కృతజ్ఞతతో వీడ్కోలు చెబుతున్నా," అని కోహ్లి తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు.

- సీనియర్ జట్టు ఎంపికలో కీలక పేర్లు
- గిల్-పంత్ నేతృత్వంలో కొత్త శకం!
- టెస్టు క్రికెట్‌కు 14 ఏళ్ల టెస్టు ప్రస్థానం
- తెల్ల జెర్సీ నా హృదయంలో శాశ్వతం. ఈ ఫార్మాట్ నన్ను పరీక్షించింది: కోహ్లి

**హైదరాబాద్, (జనంసాక్షి) :**
ఇంగ్లండ్ పర్యటనకు ముందు క్రికెట్ అభిమానులకు షాకింగ్ వార్త.. టీమ్ ఇండియా మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి టెస్టు క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ మేరకు ఇన్స్టాగ్రామ్‌లో భావోద్వేగ పోస్ట్‌తో తన నిర్ణయాన్ని వెల్లడించాడు. కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టుల నుంచి వైదొలగడం తర్వాత, కోహ్లి కూడా ఇదే బాట పట్టాడు. "14 ఏళ్ల క్రితం తొలిసారి టెస్టు జెర్సీ ధరించాను. ఈ ఫార్మాట్ నన్ను ఎంతో పరీక్షించింది, శిక్షణ ఇచ్చింది, జీవిత పాఠాలు నేర్పింది. తెల్ల జెర్సీలో ఆడటం నాకు అత్యంత ప్రత్యేకం. సుదీర్ఘమైన రోజులు, చిన్న చిన్న క్షణాలు నా హృదయంలో శాశ్వతంగా నిలిచిపోతాయి. ఈ ఫార్మాట్‌ను వీడటం సులభం కాదు, కానీ నా నిర్ణయం సరైనదని భావిస్తున్నా. సంతృప్తి, కృతజ్ఞతతో టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు చెబుతున్నా," అని కోహ్లి తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు. గతేడాది టీ20 ప్రపంచకప్ విజయం తర్వాత రోహిత్, కోహ్లి ఇద్దరూ టీ20 క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. ఇటీవల రోహిత్ టెస్టుల నుంచి వైదొలగడంతో, ఇంగ్లండ్ సిరీస్‌లో కోహ్లి కీలకం కానున్నాడని అంతా భావించారు. అయితే, కోహ్లి తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని బీసీసీఐకి తెలియజేశాడు. బోర్డు ఒప్పించే ప్రయత్నం చేసినప్పటికీ, అతడు తన నిర్ణయంపై ఉట్టిపడ్డాడు. 2011లో టెస్టు క్రికెట్‌లో అరంగేట్రం చేసిన కోహ్లి, 123 టెస్టుల్లో 9,230 పరుగులు సాధించాడు. ఇందులో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతడి అత్యధిక వ్యక్తిగత స్కోరు 254. 2025 జనవరి 3న ఆస్ట్రేలియాతో చివరి టెస్టు ఆడిన కోహ్లి, 10,000 పరుగుల మైలురాయికి కొద్ది దూరంలో రిటైర్ అయ్యాడు.

**ఇండియా-ఎ జట్టు ఎంపిక**
అభిమన్యు ఈశ్వరన్ ఇండియా-ఎ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. తనుష్ కోటియన్, బాబా ఇంద్రజిత్, ఆకాశ్ దీప్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి లాంటి ఆటగాళ్లు ఇండియా-ఎ జట్టులో చోటు దక్కించుకునే అవకాశం ఉంది.

### టెస్ట్ కెప్టెన్సీ రేసు నుంచి బుమ్రా ఔట్

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో, టీమ్ ఇండియా తదుపరి టెస్ట్ కెప్టెన్ ఎవరనే చర్చ జోరందుకుంది. జూన్‌లో ఇంగ్లండ్‌తో జరగనున్న ఐదు టెస్టుల సిరీస్ కోసం కెప్టెన్సీ రేసులో జస్ప్రీత్ బుమ్రా ముందున్నాడని అంతా భావించారు. గతంలో మూడు టెస్టుల్లో జట్టుకు సారథ్యం వహించిన బుమ్రా, పెర్త్ టెస్టులో భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు. అయితే, వర్క్‌లోడ్ కారణంగా బుమ్రా కెప్టెన్సీ రేసు నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల వెన్నెముక గాయం నుంచి కోలుకున్న బుమ్రా, ఇంగ్లండ్ సిరీస్‌లో పూర్తి మ్యాచ్‌లు ఆడే అవకా శం లేదు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సమయంలో గాయపడిన అతడు, ఛాంపియన్స్ ట్రోఫీ, ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఈ నేపథ్యంలో, సెలక్షన్ కమిటీ శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా, రిషభ్ పంత్‌ను వైస్ కెప్టెన్‌గా నియ మించే అవకాశం ఉంది. రోహిత్ రిటైర్మెంట్ తర్వాత గిల్, పంత్ నేతృత్వంలో టీమ్ ఇండియా కొత్త శకాన్ని ప్రారంభించనుంది.

### ఇంగ్లండ్ టూర్: సెలక్టర్లకు కఠిన సవాల్

జూన్‌లో ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ కోసం టీమ్ ఇండియా ఎంపిక సెలక్టర్లకు పెద్ద సవాల్‌గా మారింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి లాంటి సీనియర్ బ్యాటర్లు టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో, జట్టు ఎంపిక కత్తిమీద సాములా మారింది. ఈ వారంలో ఇండియా-ఎ జట్టును ఎంపిక చేయనున్న సెలక్షన్ కమిటీ, సీనియర్ జట్టు ఎంపికకు కూడా సమయం తక్కువగా ఉంది. అభిమన్యు ఈశ్వరన్ ఇండియా-ఎ కెప్టెన్‌గా వ్యవహరించ నుంది. తనుష్ కోటియన్, బాబా ఇంద్రజిత్, ఆకాశ్ దీప్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి లాంటి ఆటగాళ్లు ఇండియా-ఎ జట్టులో చోటు దక్కించుకునే అవకాశం ఉంది. వీరి ప్రదర్శన ఆధారంగా కొందరు సీనియర్ జట్టులోకి ఎంపికయ్యే ఛాన్స్ ఉంది.
రంజీ ట్రోఫీలో అదరగొట్టిన శార్దూల్ ఠాకూర్ సీనియర్ జట్టులోకి తిరిగి రావచ్చు. ఇంగ్లండ్ పిచ్‌లు ఫాస్ట్ బౌలర్లకు అనుకూలం కావడంతో, శార్దూల్‌కు అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. రిషభ్ పంత్, ధ్రువ్ జురేల్ వికెట్ కీపర్లుగా ఎంపిక కావచ్చు. శ్రేయస్ అయ్యర్, సాయి సుదర్శన్, ముఖేష్ కుమార్, యశ్ దయాళ్ లాంటి ఆటగాళ్ల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. అయితే, గాయం నుంచి కోలుకున్న సర్ఫరాజ్ ఖాన్, మహ్మద్ షమీ ఎంపిక కష్టంగా కనిపిస్తోంది. రో-కో ద్వయం నిష్క్రమణతో టీమ్ ఇండియా ప్రదర్శన ఎలా ఉంటుందనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

### ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ షెడ్యూల్:

**మొదటి టెస్ట్:** జూన్ 20-24, హెడ్డింగ్లీ
**రెండో టెస్ట్:** జులై 2-6, ఎడ్జ్‌బస్టన్
**మూడో టెస్ట్:** జులై 10-14, లార్డ్స్
**నాలుగో టెస్ట్:** జులై 23-27, ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్
**ఐదో టెస్ట్:** జులై 31-ఆగస్టు 4, ఓవల్

### కోహ్లి రిటైర్మెంట్‌పై స్పందనలు


విరాట్ కోహ్లి టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలకడంపై బీసీసీఐ, ఐసీసీ సహా పలువురు స్పందించారు.

- **బీసీసీఐ:** "థ్యాంక్యూ విరాట్.. టెస్టు క్రికెట్‌లో ఒక శకం ముగిసింది. కానీ, నీ వారసత్వం శాశ్వతం."
- **ఐసీసీ:** "విరాట్ కిరీటం చెక్కుచెదరలేదు. సాటిలేని వారసత్వాన్ని మిగిల్చాడు."
- **గౌతమ్ గంభీర్:** "సింహంలాంటి మనిషీ, నిన్ను మిస్ అవుతున్నా!"
- **వీరేంద్ర సెహ్వాగ్:** "నీవు ప్రత్యేకం. టెస్టు క్రికెట్‌కు గొప్ప రాయబారివి."
- **నితీష్ రెడ్డి:** "నీవు నిజమైన టార్చ్ బేరర్. నీతో మైదానంలో గడిపిన క్షణాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి."
- **జై షా (ఐసీసీ అధ్యక్షుడు):** "టీ20 ఆదరణ మధ్య స్వచ్ఛమైన టెస్టు క్రికెట్‌ను హృదయంతో ఆడావు. నీ నిబద్ధత, క్రమశిక్షణ అద్భుతం."

### 14 ఏళ్ల టెస్టు ప్రస్థానం

2011లో టెస్టు క్రికెట్‌లో అరంగేట్రం చేసిన కోహ్లి, 123 టెస్టుల్లో 9,230 పరుగులు సాధించాడు. 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలతో అతడు 10,000 పరుగుల మైలురాయికి కొద్ది దూరంలో రిటైర్ అయ్యాడు. 2025 జనవరి 3న ఆస్ట్రేలియాతో చివరి టెస్టు ఆడాడు.

# ముగిసిన పతకాల పరంపర



తైపీ ఓపెన్ 2025 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత షట్లర్లు ఆయుష్ శెట్టి, ఉన్నతి హూడా సెమీ-ఫైనల్స్‌లో ఓడిపోయారు, దీంతో భారత్ పతకాల పరంపర ముగిసింది. ఆయుష్ శెట్టి పురుషుల సింగిల్స్ సెమీ-ఫైనల్‌లో ప్రపంచ నంబర్ 9, టాప్ సీడ్ చౌ టియెన్ చెన్‌తో గట్టి పోరాటం చేసి ఓడిపోగా, ఉన్నతి హూడా మహిళల సింగిల్స్ సెమీ-ఫైనల్‌లో టాప్ సీడ్, ప్రపంచ నంబర్ 8 టొమోకా మియాజాకీ (జపాన్) చేతిలో 19-21, 11-21 స్కోరుతో 43 నిమిషాల్లో పరాజయం పాలైంది.
ఆయుష్ శెట్టి క్వార్టర్ ఫైనల్స్‌లో మాజీ ప్రపంచ నంబర్ 1 కిడాంబి శ్రీకాంత్‌ను 21-16, 15-21, 21-17 స్కోరుతో ఓడించి సంచలనం సృష్టించాడు. అలాగే, 7వ సీడ్ బ్రియాన్ యాంగ్‌ను 16-21, 21-19, 21-14తో ఓడించి సెమీ-ఫైనల్స్‌కు చేరాడు. ఉన్నతి హూడా క్వార్టర్ ఫైనల్స్‌లో స్థానిక షట్లర్ హంగ్ యీ-టింగ్‌ను 21-8, 19-21, 21-19 స్కోరుతో 52 నిమిషాల పోరాటంలో ఓడించి సెమీ-ఫైనల్స్‌కు అర్హత సాధించింది. ఈ యువ షట్లర్లు టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచినప్పటికీ, సెమీ-ఫైనల్స్‌లో ఓడిపోవడంతో భారత్ ఖాతాలో పతకాలు చేరలేదు. అయినప్పటికీ, వీరి ప్రదర్శన భవిష్యత్తులో భారత బ్యాడ్మింటన్‌కు గొప్ప ఆశలను రేకెత్తించింది

## కాలుష్య నియంత్రణ మండలి బహిరంగ విచారణ వాయిదా వేయాలి

**కర్నూల్ (జనంసాక్షి) :** ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో టీజీవీ ఎస్‌ఆర్‌ఏపీసీఎల్ పరిశ్రమ విస్తరణ కోసం కాలుష్య నియంత్రణ మండలి మే 14న నిర్వహించ తలపెట్టిన ప్రజాభిప్రాయసేకరణను రద్దు చేయాలని, యాజమాన్యం పర్యావరణ ప్రభావ అంచనా నివేదికను సవరించిన తరువాతనే ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ, సోమవారం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పలు సంఘాల ప్రతినిధులు హాజరై ప్రసంగించారు.
పరిశ్రమ యాజమాన్యం సమర్పించిన "పర్యావరణ ప్రభావ అంచనా నివేదిక "లో అనేక లోపాలు ఉన్నాయి. ప్రజలకు దానిపై అవగాహనకు రావడానికి అవసరమైన ముఖ్య సమాచారం అందులో లేదు. సంస్థ తయారుచేసే పాలిటెట్రాఫ్లోరోఇథలిన్ (పీటీఎఫ్ఈ) రసాయనం క్రమంలో పెర్ఫ్లో రోక్ట నాయిక్ (పీఎఫ్ఏఎస్), కార్బన్ టెట్రా క్లోరైడ్ (సీసీఎల్4) రసాయనాలు వెలువడతాయి. వీటి కారణంగా జరిగే ప్రమాదాల గురించి ఈ నివేదికలో సమాచారం లేదు. ఆ రసాయనాన్ని నిల్వచేయడం, వాడడం వల్ల జరిగే ప్రమాదాల గురించి నివేదికలో ఎటువంటి సమాచారం లేదు. ఇది గాలికి ఎక్స్ పోజ్ అయితే పేలిపోయే ప్రమాదం ఉంది. దీని సంక్లిష్టత, సాంకేతికతకు అవసరమైన సామర్థ్యం సంస్థ యాజమాన్యానికి ఉన్నదా? అన్నది కూడ అనుమానమే. దీనికి కావలసిన టెక్నాలజీ, డిజైన్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఎవరు? వారి గత ప్రాజెక్టులను గురించి జిల్లా కలెక్టర్ గారే ఆ సంస్థను అడగాలి. వీటి డిజైన్ సరిగా లేని కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురంలో జరిగిన ప్రమాదంలో 17 మంది కార్మికులు మరణించడం జరిగింది. దీని తయారీలో సెర్వెక్టెంట్ వాడని కారణంగా కాన్సర్లు వస్తాయని తెలుస్తోంది. ఈ పరిశ్రమ విస్తరణ కారణంగా కర్నూలు నగరానికి ఆనుకొని ప్రవహిస్తున్న కృష్ణ, తుంగభద్ర నీటి వనరులమీద ప్రభావం ఉండే ప్రమాదం గురించి ఇందులో ఎటువంటి సమాచారం లేదు. ఐఐటీ మద్రాస్ సెర్వెక్టెంట్ రసాయనం మీద పరిశోధన తరువాత కూడ దీనికి అనుమతిని ఇస్తే, కృష్ణ నది నీరు మనం తాగడానికి పనికి రాకుండా పోయే ప్రమాదం ఉంది. అదేవిధంగా ఈ పరిశ్రమ తెలంగాణ సరిహద్దులో ఉన్న కారణంగా, దీని ప్రభావం అక్కడి ప్రజలపైన ఉండే అవకాశం ఉంది. కావున పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అక్కడి ప్రజల అభిప్రాయాలను కూడ సేకరించాలి. ఆవిధంగాచేయకపోతే, మన దేశం అంతర్జాతీయంగా అంగీకరించిన ఒప్పందాలకు విరుద్ధం అవుతుంది. ఈ పరిశ్రమ విస్తరణ కారణంగా జీవ వైవిధ్యం మీద ప్రభావంతో పాటు, పర్యావరణం దెబ్బతినే అవకాశం ఉంది. ప్రజల ఆరోగ్యాలకు, భవిష్యత్ తరాల వారికి దీర్ఘ కాల వ్యాధులు సంక్రమించి, వారికి ఆరోగ్య భద్రత లేకుండ పోయే ప్రమాదం ఉంది. కావున టీజీవీ ఎస్‌ఆర్‌ఏపీసీఎల్ పరిశ్రమ విస్తరణ కోసం పర్యావరణ ప్రభావ నివేదికను సవరించిన తరువాతనే ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని, కాలుష్య నియంత్రణ మండలి ఈనెల 14 తేదిన తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ప్రజా సంఘాల ఐక్య వేదిక పీ.ఎస్ రాధా కృష్ణ, హెచ్ ఆర్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యూ.జి శ్రీనివాసులు, ప్రజాస్వామిక హక్కుల సంఘాల ఐక్య వేదిక కర్నూలు ఎం.రామ కృష్ణారెడ్డి, రాయలసీమ విద్యావంతుల వేదిక కె.విజయ భాస్కర్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

# మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- 4లేబర్ కోడ్‌ల అమలుకు వ్యతిరేకంగా పోరాడుదాం
- మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం
- సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్



**తాండూరు మే 12(జనంసాక్షి) :**
కేంద్ర ప్రభుత్వం యొక్క కార్మిక వ్యతిరేక విధానాలు, ముఖ్యంగా నాలుగు లేబర్ కోడ్‌ల అమలును వ్యతిరేకిస్తూ, మే 20, 2025న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తాండూర్‌లో మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, కేంద్ర బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్ ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని, దీనివల్ల కనీస వేతనం, సంఘం ఏర్పాటు చేసే హక్కు, సమ్మె హక్కు కాలరాయబడ్డాయని ఆయన విమర్శించారు. అదనంగా, 8 గంటల పని సమయాన్ని 12 గంటలకు పెంచడం, ప్రభుత్వ రంగ సంస్థల ధ్వంసం, కార్మిక ఐక్యతపై దాడులు, కులం-మతం ఆధారిత భావజాలంతో కార్మిక ఉద్యమాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను ఆయన ఖండించారు. తాండూర్ మున్సిపల్‌లో కార్మికులు, ముఖ్యంగా మహిళలపై వేధింపులు, అవినీతి, అక్రమ నియామకాలు, కనీస వేతనం (₹26,000) అమలు కాని పరిస్థితులను నిరసిస్తూ, వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని, కార్మిక ఐక్యతను చాటాలని సీఐటీయు నాయకులు కోరారు. కార్యక్రమంలో సీఐటీయు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, ప్రధాన కార్యదర్శి డి వెంకటేష్, కార్మికులు ప్రకాష్, నర్సిములు, రాజు, దస్తప్ప, నిర్మల, లాలప్ప, మైసప్ప పాల్గొన్నారు.



## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునాతన పరికరాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలి

- రెండు నూతన అంబులెన్స్‌లు మంజూరు చేయాలి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు, మే 12 (జనంసాక్షి):**
తాండూరు జిల్లా ఆస్పత్రి సమస్యలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తీసుకెళ్లారు. సోమవారం వికారాబాద్ జిల్లాలో మంత్రి పర్యటన సందర్భంగా జరిగిన సమావేశంలో, ఎమ్మెల్యే తాండూరు నియోజక వర్గ సమస్యలను వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేయాలని, నవల్గా లేదా ఇతర గ్రామంలో కొత్త పిహెచ్‌సి ఏర్పాటు చేయాలని కోరారు. తాండూరు జిల్లా ఆస్పత్రికి అధిక సంఖ్యలో రోగులు వస్తుండటం వల్ల రెండు నూతన అంబులెన్స్‌లు మంజూరు చేయాలని, ఐసియు స్థాపన, నాలుగు అదనపు డయాలసిస్ బెడ్స్, ఆధునాతన పరికరాల ఏర్పాటుకు కృషి చేయాలని మంత్రిని కోరారు. అలాగే, పెద్దేముల్ మండల ప్రభుత్వ ఆస్పత్రిలో 24 గంటల వైద్య సేవలు అందించేలా చూడాలని సూచించారు. మంత్రి దామోదర రాజనర్సింహ స్పందిస్తూ, ఐసియు, అదనపు డయాలసిస్ బెడ్స్ తక్షణం అందుబాటులోకి వచ్చేలా హెల్త్ సెక్రటరీ అజయ్ కుమార్‌ను ఆదేశించారు. అన్ని సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# సత్వర వైద్యం కోసం ట్రామ కేంద్రాలు





- ఒక్కొక్క కేంద్రానికి5.5 కోట్లు కేటాయింపు
- నిబంధనలకు లోబడి ప్రైవేట్ ఆస్పత్రులు పనిచేయాలి
- వికారాబాద్ ఆసుపత్రికి సిటీ స్కాన్ మంజూరు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**వికారాబాద్ జిల్లా బ్యూరో మే 11 (జనం సాక్షి) :**
వైద్యాధికారులు బాధ్యతాయుతంగా, సేవా దృక్పథంతో పని చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో 30 కోట్ల నిధుల వ్యయంతో నిర్మించిన 300 పడకల సౌకర్యం తో కూడిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శాసన సభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభం చేశారు. అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రుల, వైద్య కళాశాల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, బ్లడ్ బ్యాంక్, వైద్యుల విధుల నిర్వహణ తదితర అంశాలపై వైద్య అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడు తూ ... జనాభా ప్రాతిపదికన, ప్రజలకు దూరాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను పునఃపరిశీలించి రోడ్డు భద్రత సమావేశాలను నిర్వహించి బ్లాక్ స్పార్ట్ లను గుర్తించాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. ప్రమాదాలు సంభవించిన క్రమంలో సత్వర వైద్య సేవలు అందించేందుకు ట్రామా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఒక్కో దానికి 5.5 కోట్ల నిధులను కేటాయించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. డీఎం హెచ్ఓ, సూపరింటెండెంట్ లు జావాబుదారితనంతో ఉండాలని మంత్రి తెలిపారు. ఆసుపత్రుల్లో సంబంధిత అధికారులు అందుబాటులో లేకుంటే ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వేతర ఆసుపత్రులను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి మంత్రి ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులు వైద్య పరమైన నిబంధనలకు అనుగుణంగా నడపాలని మంత్రి తెలిపారు.నూతనంగా మంజూరైన వైద్య కళాశాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధ్యాపకులు, విద్యార్థులు ఇబ్బంది పడకుండా ప్రాధాన్యత క్రమంలో వసతి గృహాలు, సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణాలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వైద్య కళాశాల, వసతి గృహాలకు సంబంధించి అత్యవసర మరమ్మత్తుల పనులను వెంటనే చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఎంఇ డాక్టర్ నరేంద్ర కుమార్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ అజయ్ కుమార్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి లు ఉన్నారు.




# "ఆదమరిస్తే అంతేసంగతి"

- పాదచారులకు ప్రాణసంకటంగా మారిన మ్యాన్‌హెూల్స్
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం ఎక్కడికీ దారి తీస్తోంది?

**అల్వాల్, మే 12((జనంసాక్షి):** అల్వాల్ ఫాదర్ బాలయ్య నగర్ రోడ్డులో ఫుట్‌పాత్‌పై మూతలు పడిపోయిన మ్యాన్ హెూల్స్ ఇప్పుడు స్థానికులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఈ రోడ్ నేరుగా అల్వాల్ మెయిన్ రోడ్‌కు కలుస్తుండటంతో నిత్యం వాహనాలు, బైకులు, పాదచారులు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్న పరిస్థితుల్లో ఫుట్‌పాత్‌పై ఉన్న నిర్లక్ష్యంతో మ్యాన్ హెూల్స్ తెరిచి వదిలేయడం వల్ల ఎప్పటికప్పుడు ప్రమాదం తలెత్తే అవకాశం ఉంది.
వీటిని గుర్తించేందుకు గరిష్ఠంగా కొన్ని ఎండిన చెట్టు కొమ్మలు పెట్టడం వాస్తవంగా అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ఇది కేవలం ఒక నిర్లక్ష్యం కాదు, మానవ జీవితాలను ప్రమాదంలోకి నెట్టే అధికారుల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుంది. సంబంధిత శాఖలు ఇప్పటికీ స్పందించకపోవడం పౌరుల్లో ఆగ్రహాన్ని రేపుతోంది. వాహనదారులు మూతలు లేని మ్యాన్ హెూల్స్ మధ్యగా ప్రయాణిస్తూ ప్రమాదం తప్పించుకుంటుండగా, పాదచారులు రోడ్డు మీదకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫుట్‌పాత్ వాడాల్సిన వారు రోడ్డుపైకి దిగితే మరింత ప్రమాదం పొంచి ఉంది. కనీసం హెచ్చరిక బోర్డులు లేకపోవడం, చెత్త పేరుకుని ఉన్న మ్యాన్ హెూల్స్ నుంచి దుర్వాసన రావడం తదితర అంశాలు ప్రజారోగ్యానికే ముప్పుగా మారుతున్నాయి. ప్రజలు మున్సిపల్ అధికారుల తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు. వెంటనే ఈ మ్యాన్ హెూల్స్ ను సురక్షితంగా మూసి, ఫుట్‌పాత్‌ను తిరిగి పునరుద్ధరించాలని, లేనిపక్షంలో బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# లక్ష్యాన్ని చేధించిన కమర్షియల్ టాక్స్

- ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ల గుర్తింపును విస్తృతంగా వినియోగించాలి
- ట్రైబల్ సొసైటీ ల్లో నిజమైన లబ్ధిదారులను గుర్తించండి
- రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్, మే 12 (జనంసాక్షి) : గత సంవత్సరంతో పోలిస్తే కమర్షియల్ టాక్స్ శాఖలో మొత్తంగా 6 శాతం ప్రగతి కనిపించింది ఇది ఒక మంచి పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరగగా కమిటీ సభ్యులు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. మార్చి మాసంలో సీఎస్టీ, వ్యాట్ ఓవరాల్ గ్రోత్ 600 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకోగా సుమారు 500 కోట్ల ఆదాయం రాష్ట్ర ఖజానాకు సమకూరింది .. భవిష్యత్తులోనూ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులకు సూచించారు. ఎక్సైజ్ శాఖ ద్వారా ఆదాయం పెంచుకునే క్రమంలో ఎక్కడైనా లీకేజీలు ఉంటే వాటిని గుర్తించి సరి చేయాలని ఆదేశించారు. అపార్ట్మెంట్లు, ఫ్లాట్స్ విక్రయాల్లో మంచి ప్రగతి కనిపిస్తున్నప్పటికీ వ్యవసాయ భూములు, ఓపెన్ ఫ్లాట్స్ విక్రయాల్లో ఆశించినంత వేగం కనిపించడం లేదు విశ్లేషించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రుల బృందం అధికారులను ఆదేశించింది. రవాణా శాఖలో కొత్తగా తీసుకొచ్చిన ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) వివిధ శాఖల్లోనూ విస్తృతంగా వినియోగించుకుని, పెద్ద మొత్తంలో తనిఖీలు చేపట్టాలని మంత్రుల బృందం ఆదేశించింది. గిరిజన ప్రాంతాల్లో ఉన్న సొసైటీల ద్వారా ఇసుక అమ్మకాలు జరపాలని, నిజమైన వారిని గుర్తించి ట్రైబల్ సొసైటీ లో సభ్యులుగా చేర్చాలని, గిరిజన సంక్షేమ శాఖ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి పకడ్బందీగా అమలు చేసి అసలైన గిరిజనులకు ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాలని మంత్రుల బృందం ఆదేశించింది. జిల్లా కేంద్రాల్లో ఉన్న విలువైన భూములను గుర్తించి వాటిని సంరక్షించే బాధ్యతలు వెంటనే చేపట్టాలని రెవెన్యూ అధికారులను మంత్రుల బృందం ఆదేశించింది. నిర్మాణం అనుమతుల విషయంలో హెచ్ఎండీఏ వేగం పెంచాలని మంత్రుల బృందం సూచించింది. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీ, మైన్స్ అండ్ జియాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్, కమర్షియల్ టాక్స్ కమిషనర్ హరిత, ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సురేంద్రమోహన్, రిజిస్ట్రేషన్ కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భూములు కుదువపెడుతున్న రేవంత్‌రెడ్డి

- రేవంత్ సొంత ఖజనాకు వెళ్లిన 20 వేల కోట్లు
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణ భూములను సీఎం రేవంత్ రెడ్డి స్టాక్ ఎక్స్ఛేంజీలో కుదబెట్టి, రాష్ట్రాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని లక్ష 75 వేల ఎకరాల టీజీఐఐసీ భూములను స్టాక్ ఎక్స్ఛేంజీలో తాకట్టు పెట్టడానికి కుట్రలు చేస్తున్నారని.. ఆ ఆధారాలన్నీ బయట పెడుతున్నానని తేల్చిచెప్పారు. సోమవారం తెలంగాణ భవన్ లో ఆమె విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వరంగ సంస్థ అయిన టీజీఐఐసీని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుంచి పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రహస్య జీవో విడుదల చేసిందన్నారు. టీజీఐఐసీ హోదాను మార్చడం ద్వారా రూ.వేల కోట్ల అదనపు రుణాలు సేకరించాలన్నదే రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఎజెండాగా ఉందన్నారు. తెలంగాణ ప్రజల సంపద అయిన టీజీఐఐసీ భూములను స్టాక్ ఎక్స్ఛేంజీలో తాకట్టు పెట్టి భారీ ఎత్తున అప్పులు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారాలు తెరిచిందన్నారు. టీజీఐఐసీ హోదాను మార్చిన విషయం ప్రజలను చెప్పకుండా ఎందుకు దాచి పెట్టారని.. రహస్యంగా, దొంగచాటు జీవో జారీ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల సంపద అయిన భూములను స్టాక్ ఎక్స్ఛేంజీలో తాకట్టు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. రేపు స్టాక్ ఎక్స్ఛేంజీలో నష్టం జరిగితే తెలంగాణ భూముల భవితవ్యం ఏమిటని ఆందోళన వ్యక్తం చేశారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మున్నేటిపై రిటైనింగ్ వాల్ నిర్మాణం

## వరదల నివారణే లక్ష్యం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- సుమారు 676 కోట్లతో వేగంగా నిర్మాణ పనులు
- మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన పొంగులేటి




ఖమ్మం, మే 12 (జనంసాక్షి) : మున్నేరు నదీ పరీవాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఉదయం మంత్రి, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా మున్నేరు నదీ పరివాహకంలోని వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని, దీనిని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంకల్పించిందని అన్నారు. పేదలు, సామాన్య ప్రజలు మున్నేరు నదికి ఇరువైపులా జీవిస్తున్నారని, వరదల కారణంగా వారి కష్టం వృధా అవుతుందని, గత ప్రభుత్వ పెద్దలు కేవలం జీఓ జారీ చేసి చేతులు దులుపుకుంటే, ప్రజా ప్రభుత్వం సీఎం ఆదేశాల ప్రకారం స్థానికంగా వచ్చే వరదను కూడా అంచనా వేస్తూ నదికి ఇరువైపులా 17 కిలో మీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఉన్న చిన్న, చిన్న అడ్డంకులను కలెక్టర్ ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం పగలు, రాత్రి కష్టపడి పరిష్కరిస్తున్నారని తెలిపారు. మున్నేరు నదీ పరివాహక కుటుంబాలకు భవిష్యత్తు లో ఎటువంటి ఇబ్బంది కలుగవద్దని ప్రభుత్వ ఉద్దేశమని, శాశ్వత పరిష్కారం కోసం సుమారు 676 కోట్లతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. 4155 మీటర్ల ఎర్త్ వర్క్, 3495 నీటర్ల సిమెంట్ కాంక్రీట్ పనులు ఇప్పటివరకు పూర్తయ్యాయన్నారు. మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణంలో భూములు కోల్పోయే వారిని ఇబ్బంది పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదని, నిర్వాసితులైన నిరుపేదలకు ఎక్కడ ఇబ్బంది, నష్టం రాకుండా రివర్ ఫ్రంట్‌లోనే పోలేపల్లి వద్ద అద్భుతమైన కాలనీ ఏర్పాటు చేసి ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. రిటైనింగ్ వాల్ కు బయటి వైపు ఇరువైపులా డ్రైయిన్, బీటీ రోడ్డు ఏర్పాటుకు ప్రణాళిక తయారు చేసినట్లు తెలిపారు. దశాబ్దాల కాలంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు రక్షణ కల్పించే విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. అనంతరం మంత్రి జలగం నగర్, నాయుడుపేట వద్ద తీగలవంతెన పనుల పురోగతిని పరిశీలించారు. పనులు నాణ్యతతో, అగ్రిమెంట్ తేదీలోగా పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 9 వేల కోట్లతో యువతకు స్వయం ఉపాధి యూనిట్ ల ఏర్పాటు



ఖమ్మం / తిరుమలాయపాలెం (జనంసాక్షి) : నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉండి, ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన సహాయం అందజేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసారు. తిరుమలాయపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని 64 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్ష 116 రూపాయల చొప్పున చెక్కులను, 57 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మొత్తం 18 లక్షల 65 రూపాయల విలువ గల చెక్కులను మంత్రి అందజేశారు. అనంతరం గోపాయిగూడెంలో ఎస్.డి.ఎఫ్. నిధులు 13.50 లక్షలతో నిర్మించనున్న మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గది నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.



## సమస్యల పరిష్కారానికి త్రీమెన్ ఆఫీసర్స్ కమిటీతో భేటీ

హైదరాబాద్ (జనంసాక్షి) : ఉద్యోగులందరికీ నగదు రహిత వైద్యం అందించాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, నూతన పెన్షన్ విధానం(సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ (ఓపీఎస్) పునరిద్ధంచాలని తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. తెలంగాణ ఉద్యోగ సంఘాల చైర్మన్ లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ ప్రతినిధులు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రీ మెన్ ఆఫీసర్స్ కమిటీ ముందు హాజరయ్యారు. పౌరుగు సేవల ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, 317 జీవో ద్వారా మరికొన్ని రకాల బదిలీలకు అవకాశం కల్పించాలని, ప్రభుత్వ ఖజానాపై తక్షణ భారం పడని 24 అంశాలను తొలుత పరిష్కరించి, ఆ తర్వాత మిగిలిన 14 పైగా ఆర్థిక భారం పడే అంశాలను దశల వారీగా పరిష్కరించాలని ప్రాతినిధ్యం చేశారు. వీటితోపాటు జేఏసీ భాగస్వామ్య సంఘాల ఉద్యోగుల ప్రత్యేక సమస్యల పట్ల ఆయా ప్రతినిధులు నివేదించారు. సానుకూలంగా స్పందించిన కమిటీ ప్రభుత్వంతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజావసరాలు పట్టని కాలనీ సంక్షేమ సంఘాలు

- పార్కులను ప్లాట్లుగా మార్చేసి అమ్మకాలు
- హైడ్రా ప్రజావాణికి 61 ఫిర్యాదులు




హైదరాబాద్, మే 12 (జనంసాక్షి) : పార్కులు, రహదారులు, ప్రజావసరాలకోసం ఉద్దేశించిన స్థలాలను కాపాడాల్సిన కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులే వాటిని చెరబడుతున్నారు. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను వ్యాపారులకు దారాదత్తం చేయడం లేదా ప్లాట్లుగా పత్రాలు సృష్టించి అమ్మేయడం చేస్తున్నారు. బస్తీ, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులుగా చెలామణి అవుతూ ఇందుకు తెగబడుతున్నారని పలువురు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్రజావసరాలకు ఉద్దేశించినవిగా లే ఔట్‌లలో స్పష్టంగా పేర్కొన్నా.. వాటిని ఏదో ఒక రూపంలో అమ్మేస్తున్నారంటూ పలువురు వాపోతున్నారు. కాలనీ నివాసితులకు వాటిపై హక్కు లేకుండా చేస్తున్నారని ఫిర్యాదు చేస్తున్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో సర్వే నంబరు 181, 183 పరిధిలోని సాయిలక్ష్మి లేఔట్‌లోని 1800ల గజాల పార్కు స్థలం కబ్జా అయ్యిందంటూ ప్రజావాణిలో ఫిర్యాదు అందింది. ఇదే కార్పొరేషన్ పరిదిలోని సర్వే నంబరు 153, 154, 155లో కూడా దాదాపు 5 ఎకరాల వరకూ ఉన్న పార్కుస్థలాలు, రహదారులు కనిపించడంలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే 2.3 ఎకరాల వీఎన్ ఆర్ పార్కు స్థలాన్ని కూడా ఆక్రమించుకున్నారని ఫిర్యాదుచేశారు. చెరువులు, ప్రభుత్వ స్థలాలే కాదు.. ఆఖరకు కాలనీ లే ఔట్లలోని స్థలాలను కూడా వదలడం లేదంటూ ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఫిర్యాదులను స్వీకరించడమే కాకుండా.. గూగుల్ మ్యాప్స్‌ద్వారా అక్కడి పరిస్థితులను పరిశీలించి సంబంధిత అధికారులకు హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు పలు సూచనలు చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 61 ఫిర్యాదులందాయి.

- ఏకంగా లే ఔట్‌నే మాయం చేశారంటూ కూకట్‌పల్లిలోని హైదర్‌నగర్‌లోని డైమండ్ హిల్స్ కాలనీ ప్లాట్ల యజమానులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. 9 ఎకరాల విస్తీర్ణంలో 70 రెసిడెన్షియల్ ప్లాట్లతో ఉన్న లే ఔట్‌ను మొత్తం చెరిపేసి.. తన ఆధీనంలోకి తీసుకున్నారని ఆరోపించారు. 2024లో హైకోర్టులో తమకు అనుకూలంగా తీర్పునిచ్చినా... వారిని ఖాళీ చేయించలేకపోతున్నామని వాపోయారు. లే ఔట్‌లోని రహదారులు, పార్కులు లేకుండా పోయాయని ఫిర్యాదు చేశారు.
- మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా తూముకుంట మున్సిపాలిటీలోని దేవరయాంజల్ గ్రామంలో జాతీయ రహదారితో పాటు.. ఓఆర్ ఆర్ ను కలుపుతూ కండ్లకోయ, దేవరయాంజల్ మధ్య ఉన్న40 అడుగుల రహదారికి అడ్డంగా ప్రహరీ నిర్మించి రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నారంటూ అక్కడి స్థానికులు ఫిర్యాదు చేశారు.
- హయత్‌నగర్ అనుమగల్‌లోని తిరుమల హౌసింగ్ కాలనీలోని 2955 గజాల జీహెచ్ ఎంసీ పార్కును కొంతమంది వ్యక్తులు కబ్జా చేశారు. ఈ పార్కు అభివృద్ధికి రూ. 1.20 కోట్లతో అభివృద్ధి చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను కూడా అడ్డుకున్నారు. హైకోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. హైకోర్టు కూడా కబ్జా దారులకు వ్యతిరేకంగా తీర్పును ఇచ్చినా వదలడంలేదని పలువురు నివాసితులు ఫిర్యాదు చేశారు.
- మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి మండలం నిజాంపేట కార్పోరేషన్ పరిధిలోని తుర్కచెరువులోని ఎఫ్‌టీఎల్ ల్యాండ్‌తో పాటు.. అక్కడ ఉన్న ప్రభుత్వస్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని వెంటనే ఆపాలని హైడ్రాకు పిర్యాదు అందింది.

# నిరంతరాయంగా ఉపగ్రహ పర్యవేక్షణ

- 10 భారతీయ ఉపగ్రహాలకు 24 గంటలు పని
- ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ వెల్లడి



న్యూఢిల్లీ, మే12 (జనంసాక్షి) : పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో దేశ సరిహద్దుల తీరప్రాంతాన్ని పర్యవేక్షించడానికి, రక్షించడానికి 10 భారతీయ ఉపగ్రహాలు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తున్నాయని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. కీలకమైన నిఘా డేటాను అందించడం ద్వారా పౌరులను రక్షించడంలో ఈ ఉపగ్రహాలు వ్యూహాత్మక పాత్ర పోషిస్తాయని అన్నారు. మణిపూర్‌లోని ఇంఫాల్‌లో జరిగిన సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ- 5వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ ప్రసంగిస్తూ ... భారతదేశపు 7,000 కిలో మీటర్ల సముద్ర తీరం, ఉత్తర భూభాగాలపై నిరంతరం నిఘా ఉంచాల్సిన అవసరం గురించి వివరించారు. మన దేశ భద్రతను నిర్ధారించుకోవాలంటే, మన ఉపగ్రహాల ద్వారా సేవలందించాలన్నారు. మన సముద్ర తీర ప్రాంతాలను మనం పర్యవేక్షించాలన్నారు. మనం మొత్తం ఉత్తర భాగాన్ని నిరంతరం పర్యవేక్షించాలని నారాయణన్ అన్నారు. శాటిలైట్లు, డ్రోన్ టెక్నాలజీ లేకుండా భారతదేశం పూర్తి భద్రతా కవరేజీని సాధించలేమని నారాయణన్ స్పష్టం చేశారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా 'పొరుగువారు' ముప్పును కలిగిస్తున్నందున, రక్షణ సంసిద్ధతకు అంతరిక్ష ఆధారిత నిఘా చాలా కీలకంగా మారింది. జాతీయ భద్రతపై ఇస్రో తీసుకుంటున్న చర్యలను, పోషిస్తున్న కీలక పాత్రను ఆయన వివరించారు. భద్రతాపరమైన అంశాలతో పాటు ఇస్రో ఉపగ్రహాలు వ్యవసాయం, టెలీ ఎడ్యుకేషన్, టెలీ మెడిసిన్, వాతావరణ అంచనాలు, పర్యావరణ పర్యవేక్షణ, ఆహార భద్రత వంటి అనేక పౌర సేవల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా విపత్తుల సమయంలో నష్టాన్ని గణనీయంగా తగ్గించడంలో ఉపగ్రహాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. గతంలో విపత్తుల వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతే నేడు ఆ పరిస్థితి లేదని గుర్తుచేశారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన ఘన విజయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. చంద్రయాన్-1 ద్వారా చంద్రుడిపై నీటి జాడలను కనుగొన్న తొలి దేశంగా భారత్ నిలిచిందని నారాయణన్ గర్వంగా ప్రకటించారు. ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను భారత్ విజయవంతంగా ప్రయోగించిందని తెలిపారు.

# ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త ఆత్మహత్య

- కావేరిలో డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ బాడీ



బెంగళూరు, మే 12 (జనంసాక్షి) : ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) మాజీ డైరెక్టర్ జనరల్, ప్రముఖ ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ (69) శ్రీరంగపట్నంలోని కావేరి నదిలో శవమై కనిపించారు. ఆయన కనిపించడం లేదని ఆయన బంధువులు రెండు రోజుల క్రితం విద్యారణ్యపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చేపల ఉత్పత్తికి సంబంధించిన నీలి విప్లవంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫ్రెష్‌వాటర్ ఆక్వాకల్చర్ డైరెక్టర్ మరియు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ చైర్మన్ వంటి పదవులను ఆయన నిర్వహించారు. 2022లో దేశం ఆయనను పద్మశ్రీతో సత్కరించింది. డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ మైసూరులోని విశ్వేశ్వర నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని అక్కమహాదేవి రోడ్డులో నివసిస్తున్నారు. ఆయన స్కూటర్ నది ఒడ్డున దొరికింది. ప్రాథమిక దర్యాప్తులో అతను మూడు రోజుల క్రితం శ్రీరంగపట్నంలోని సాయిబాబా ఆశ్రమం సమీపంలోని నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. డాక్టర్ ఎస్ అయ్యప్పన్ మూడు రోజుల క్రితం తన ఇంటి నుండి బయటకు వెళ్లారు. అతను తిరిగి రాకపోవడంతో, అతని కుటుంబ సభ్యులు పోలీసులకు కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. తరువాత పోలీసులు గాలింపులు చేపట్టగా కావేరి నదిలో ఆయన మృతదేహం కనిపించింది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం మైసూర్‌లోని కెఆర్ ఆసుపత్రికి తరలించారు. మరణానికి కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు.

# రామాలయ భూముల్లో మదర్సా నిర్మాణం

- జిన్నారంలో అక్రమ అరెస్టులపై పూర్తిస్థాయి విచారణ
- బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు



సంగారెడ్డి, మే 12 (జనంసాక్షి) : కిషన్‌గంజ్ పేరుతో జిన్నారం మదర్సాలో ఉంటున్నది ఎవరని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. జిన్నారంలోని కోదండ రామాలయం భూముల్లో అక్రమంగా మదర్సా నిర్మించారని ఆరోపించారు. జిన్నారంలో అక్రమ అరెస్టులపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన బీజేపీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిన్నారం మదర్సాపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ సరైన సమాధానం ఇవ్వకపోతే డీవోపీటీకి ఫిర్యాదు చేస్తానని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. రేవంత్ ప్రభుత్వం దేశ ద్రోహులకు మద్దతు ఇస్తుందా అని ప్రశ్నించారు. ఒక ఎంపీగా అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ సరైన సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు. జిన్నారం మత ఘర్షణలో అరెస్ట్ అయిన బీజేపీ కార్యకర్తలను సోమవారం సంగారెడ్డి సెంట్రల్ జైల్లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు కలిశారు. ఈ సందర్భంగా రఘునందన్ మీడియాతో మాట్లాడారు. జిన్నారంలో అరెస్ట్ చేసిన వారి పట్ల రేవంత్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. జిన్నారం వ్యవహారంపై జిల్లా ఎస్పీ, కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. జిన్నారంలో ఏం జరుగుతుందో వెంటనే విచారణ జరిపించాలని ఉన్నతాధికారులను నాలుగుసార్లు ఎంపీగా తాను అడిగినా సరైన సమాధానం ఎందుకు ఇవ్వలేదని రఘునందన్ రావు ప్రశ్నించారు. దేశద్రోహులను వెంటనే దేశం నుంచి పంపించాలని కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసిన ఇప్పటికి అధికార యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. హిందువులను జైల్లో పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిన్నారం, పటాన్‌చెరు మదర్సాల్లో చదువు చెప్పడానికి ఎక్కడి నుంచి తీసుకువచ్చారని ప్రశ్నించారు. జిన్నారం వ్యవహారంపై పూర్తిస్థాయి వివరణ ఇవ్వకపోతే హిందువులు విడుదలైన తర్వాత పోలీస్ స్టేషన్ నందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఏ కేసుల్లో వారిని అరెస్ట్ చేశారని నిలదీశారు. ఆ మదర్సా ఉనికి గురించి రేవంత్ ప్రభుత్వం వెంటనే స్పందించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు కోరారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370